ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72344

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd. A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 24-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

సంపుటి 4 : సంచిక 52 * సికిందరాబాద్ 24-11-1963 ఆదివారం * 8 పేజీలు: 7 నయాపైసలు

అద్దెకివ్వబడును

సుల్తాన్ బజారులో మెడికల్ కాలేజీ ఎదుట త్వరలో ఆరంభం కానున్న నవరత్న లాడ్జి దిగువ భాగం షావులతోను, పెద్ద వైపున హాల్సుతోను అద్దెకివ్వబడును. వలయువారు:

వాణీ ప్రింటింగ్ ప్రెస్
సుల్తాన్ బజార్, హైదరాబాద్
చిరునామాతో సంప్రదించండి.

ప్రెసిడెంట్ కెన్నెడీ దారుణ హత్యపట్ల యావత్ప్రపంచ సంతాపం

అంతర్జాతీయ రంగంలో కొత్త పరిణామాలకు దారితీయ వచ్చునని శ్రీ నెహ్రూ ప్రకటన

ప్రపంచంలోని శాంతికాముకులందరికీ తీవ్ర ఆఘాతమని రష్యా ప్రధాని వ్యాఖ్య

వాషింగ్టన్, నవంబర్ 23 (ఎ.పి. రాయిటర్)

ప్రెసిడెంట్ కెన్నెడి దుర్మరణానికి అమెరికాయే కాక యావత్ప్రపంచం నేడు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. వివిధ రాజ్యాల అధినేతలు, అగ్రనాయకుల సంతాప సందేశాలు ఇక్కడికి అనుక్షణం అసంఖ్యాకంగా వస్తున్నవి.

నిర్దోషినని నిందితుని వాదన

వాషింగ్టన్, నవంబర్ 23 (రాయిటర్, ఎ పి)

హంతకుని తుపాకి గుండ్లకు గురియై అనుచులు జారిన ప్రెసిడెంట్ కెన్నెడి భౌతిక కాయాన్ని వైట్ హౌస్‌కు నేడు కొనివచ్చారు. ఇక్కడికి 1200 మైళ్ళ దూరాన డల్లాస్‌లో హత్యా నేరంపై అరెస్టు అయిన నిందితుడు లీహార్వే ఆస్వాల్డ్ తాను నిర్దోషినని ఇంకా వాదిస్తూనే ఉన్నాడు.

ప్రెసిడెంట్ కెన్నెడిని పోలీసు ఉద్యోగి ఒకరిని హత్య చేసినట్టు ఆరోపించిన ఆస్వాల్డ్ తండ్రి అమెరికన్ కౌకాదళ మాజీ ఉద్యోగి అయిన లీహార్వే ఆస్వాల్డ్ పై నిన్న రాత్రి కేసు దాఖలు చేసారు.

ప్రెసిడెంట్ కెన్నెడి దుర్మరణానికి అమెరికన్ జాతీయావత్ప్రపంచం దుఃఖ పిల్లుతుండగా అయన భౌతిక కాయాన్ని నేడు తెల్లవారుఝామున వైట్ హౌస్‌కు తేర్చారు. తూర్పుదిశగా ఆ మందిరంలోని గదిలో ఆయన మృత దేహాన్ని ఉంచారు. ఇరువైపులా వెలిగించిన కొవ్వొత్తులు ఉంచారు.

కెన్నెడి కుటుంబీకులు వారి వెనుక వెంటనే నూతన ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్, మాజీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ మంత్రులు, మిత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర గవర్నరు వివిధ దేశాల రాయబారులు ఆ మందిరంలోకివచ్చి అంతిమ దర్శనం చేసుకొన్నారు.

నిర్దోషినని నిందితుని వాదన

తనపై మోపిన రెండు హత్యలలో

(మిగతా 7వ పేజీలో)

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, బ్రిటిష్ రాణి ఎలిజబెత్, రష్యా ప్రధాని క్రుశ్చేవ్ మొదలుగల వివిధ దేశాల ప్రభుత్వ అధినేతలు తమ సంతాపం తెలుపుతూ సందేశాలు పంపారు

దాదాపు అన్నిదేశాలలో పత్రికలు కెన్నెడి దారుణ హత్యా వార్తకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రచురించాయి.

వివిధదేశాల రాజధాని నగరాలలో ప్రభుత్వ కార్యాలయాలపై అయా జాతీయపతాకాలు సంతాప సూచకంగా నగం ఎత్తుకు దింపివేశారు.

అమెరికాలో ఇతనవేరి వయోవృద్ధులైన రాజకీయ నాయకుల నుండి వీధులలోని సామాన్య ప్రజానీకం వరకు కంటతడిపెట్టనివారు లేరు.

పోవియట్ పత్రికలన్నీ నేడు కెన్నెడి హత్యా ఉదంతాన్ని పూర్తి వివరాలతోనూ ప్రచురించాయి కెన్నెడి గణగుణాలను ప్రవేచకాలతో అమెరికా రాజ్యాధినేతగా అయన చేసిన సేవను రష్యన్ పత్రికలు ప్రశంసించాయి

పెకింగ్ రేడియో న్యూస్ బులిటిన్‌లో మాత్రం కడవటి అంశంగా కెన్నెడి హత్యావార్తను బహుక్లుప్తంగా ప్రకటించారు. నవచైనా వార్తాసంస్థ క్లుప్తంగా ఈ వార్తను జారీ చేసింది కాని చైనీస్ పత్రికలింకా ప్రకటించలేదు.

మాస్కోలో క్రుశ్చేవ్, గ్రోమికో నేడు ఉదయమే అమెరికా రాయబారి కార్యాలయానికివెళ్ళి సంతాప సందేశాలను లిఖించే పుస్తకంలో సంతకాలు చేసారు

అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడి విధానాలకు బద్ధ వ్యతిరేకి అయిన అలబామా గవర్నర్ జార్జివాలేస్ సైతం గాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ప్రకటన చేసారు

నీగ్రో హక్కుల ఉద్యమనాయకులు కెన్నెడికి తోడ్పాటు అర్పిస్తూ తమ లక్ష్య సాధనకు తీవ్ర అవరోధం వాటిల్లినదని పేర్కొన్నారు.

హాలీవుడ్‌లోని ప్రముఖ నటీనటులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

జనరల్ అసెంబ్లీ సంతాపం

కెన్నెడి దుర్మరణానికి సంతాప సూచకంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సభ్యులెల్లరూ నిన్న రెండు నిముషాలసేపు మౌనంగా లేచి నిల్చున్నారు.

కెనడా

కెన్నెడి హత్యావార్తను కెనడా ప్రతినిధుల సభలో ప్రధాని పియర్సన్ తెలుపుతున్నప్పుడు సభ్యులెల్లరూ నిశ్శబ్దంగా ఉన్నారు.

పోప్‌పాల్ ప్రార్థన

కెన్నెడి ఆత్మశాంతికై ఆరవ పాల్ పాల్ నేటి ఉదయం ప్రార్థనలు జరిపారు.

హ్యూమ్ సంతాపం

కెన్నెడిహత్యవార్త నవినిద్రగ్రామతిలెంచా

(మిగతా 7వ పేజీలో)

హత్యా నేరంపై మరొకరి అరెస్టు

డల్లాస్, నవంబర్ 23 (ఎ. యఫ్. పి)

నిన్న ఇక్కడ జరిగిన ప్రెసిడెంట్ కెన్నెడి దారుణహత్యా నేరంపై నేడు మరొక వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేసారు.

ఆస్వాల్డ్ అనే యువకుడిని నిన్న అరెస్టు చేసి కేసుపెట్టారు. నేడు అరెస్టయిన వ్యక్తి ఆస్వాల్డ్ మిత్రుడని పోలీసులు పేర్కొన్నారు

ఆస్వాల్డ్ చేతులపై తుపాకీ మందు ఛాయలు

ఆస్వాల్డ్ చేతులపై మైనపు ప్రయోగాన్ని జరిపి చూడగా కొలది కాలంక్రితమే అతడు తుపాకితో కాల్పులు జరిపినట్టుగా సూచించే తుపాకీ మందు ధూళిఛాయలు కనిపించినట్టు పోలీసులు చెల్లడించారు.

టెక్సాస్ రాష్ట్ర పోలీసులు. ఎఫ్. బి ఐ అధికారులు ఆస్వాల్డ్ నింకా ప్రశ్నిస్తూనే ఉన్నారు.

విదేశాలప్రమేయం లేదని ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 23 (ఎ.పి.)

ప్రెసిడెంట్ కెన్నెడి దారుణహత్యతో రష్యా లేక మరే విదేశానికి సంబంధం ఉన్నట్టు సాక్ష్యాధారాలేమీ లేవనిఅమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

సలహాదారులతో కొత్త ప్రెసిడెంట్ జాన్సన్ చర్చలు

వాషింగ్టన్, నవంబర్ 23 (ఎ పి (రాయిటర్)

ప్రెసిడెంట్ కెన్నెడిమృతికి అమెరికా యావత్తు ఎంతో దురనిల్లుతున్న దయినా రాజ్యనిర్వహణ కార్యకలాపాలను ఒక్కక్షణం పాటైనా నిలిపేందుకు వీలులేదు గనక నేడు వేకువఝామున అధ్యక్షపదవీ స్వీకారం చేసిన క్రొత్త ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ అగ్రనాయకులతో సమాలోచనలు ప్రారంభించారు పార్లమెంటులో ఉభయ పక్షాల నాయకులు ఆయనతో పూర్తిగా సహకరించగలమని వాగ్దానం చేసారు

ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ నేటిరాత్రి విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తో చర్చలు జరుపుతారు.

లిండన్ జాన్సన్ జీవిత సంగ్రహం

86వ ప్రెసిడెంట్ గా నేడు పదవీస్వీకారంచేసిన లిండన్ బి జాన్సన్ 1960లో అమెరికా అధ్యక్ష పదవికి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం కెన్నెడితో పోటీపడి ఓడిపోయారు. అయినా కెన్నెడి ఆహ్వానించడం మేరకు ఉపాధ్యక్ష పదవికి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి జాన్సన్ అంగీకరించడం అమెరికన్ రాజకీయ వర్గాలను ఆశ్చర్య చకితం చేసింది

ఇంత కాలం ఉపాధ్యక్షుడు ఆయన చేయవలసిందిగా చేసింది కాని ఏమీ లేదు అయినా అధ్యక్ష పదవికి కావలసిన దక్షతను ఆయన పూర్తిగా కరతలామలకం చేసుకొన్నారు. అందుచేత మారిన బాధ్యతలను ఆయన సునాయాసంగానే నిర్వహించగలరు.

జాన్సన్ జన్మించినప్పుడుపొత్తిళ్ళలో ఉన్న పసికందును చూచి "ఏదో ఒక నాటికి లేదు అమెరికా సెనేటర్ (పార్లమెంటు ఎగువ సభ సభ్యుడు) అవుతాడు" అని తాతగారు ఆశీర్వదించారట. అయితే ఆ బాలుడి నేడు పెరిగి పెద్దవాడై అమెరికా రాజ్యాధిపతి అయినాడు. 1960 అమెరికా ఎన్నికలలో కెన్నెడి విజయానికి తీవ్రంగా కృషిచేసిన వారిలో జాన్సన్ ముఖ్యులు.

యావత్ప్రపంచానికీ తీరని నష్టం

కెన్నెడి మృతికి గాఢసంతాపాన్ని తెలుపుతూ ప్రధాని నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 23 (పి.టి ఐ)

"ప్రెసిడెంట్ కెన్నెడిమృతి ప్రపంచానికి విషాదకరమైన సంఘటన ప్రపంచ మంతటా, ముఖ్యంగా అమెరికాలో వ్యక్తమౌతున్న విచారంలోభారతీయులు గాఢసంతాపంలో పాలుపంచుకొంటున్నారు" అని అన్నారు ప్రధాని నెహ్రూ.

నిన్న చాలాసేపటిదాకా. అనేక ప్రమాదాలు సంభవించాయి నిన్న మధ్యాహ్నం పూంచ్ సమీపంగా ఘోర విమాన ప్రమాదం సంభవించినట్టువార్త రావచ్చింది. ప్రెసిడెంట్ కెన్నెడిని హత్యచేసారనే దుర్వార్త రాత్రి చాలా పొద్దుపోయిన తర్వాత తెలిసింది అని శ్రీ నెహ్రూ ప్రత్యేక సందేశంలో పేర్కొన్నారు. ఈ సందేశాన్ని ఆకాశవాణి నేటిరాత్రి ప్రసారం చేసింది.

ప్రెసిడెంట్ కెన్నెడి మృతివల్ల అనేక విధాలుగా నూతనపరిణామాలుఏర్పడక తప్పనని చెబుతూ, అయితే ఆయనఅనుసరించిన విధానాలు కొనసాగగలవని కానుకనిస్తున్నట్టు శ్రీ నెహ్రూ చెప్పారు

దిగ్భ్రమ కలిగించిన విమాన ప్రమాదం

దీర్ఘానుభవంకలిగిన ఉన్నత సైనికాధికారులు కొందరి దుర్మరణానికి దారితీసిన ఘోర ప్రమాదం సంభవించినట్టు అందిన వార్త మనందరిని దిగ్భ్రమపరచింది అని అన్నారు శ్రీ నెహ్రూ.

ప్రధాని తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

నిన్న (నవంబర్ 22వ తేదీ) చాలా చెడ్డరోజు. అనేక ఘోర ప్రమాదాలు సంభవించాయి. మన సాయుధదళాలలో దీర్ఘానుభవం కలిగిన ఉన్నత అధికారులలో కొందరు పూంచ్ సమీపంగా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనట్లు నిన్న మధ్యాహ్నం ఘోరమైన వార్త తెలిసింది ఈ వార్త మనలను దిగ్భ్రమ పరచింది.

ప్రెసిడెంట్ కెన్నెడిని హత్యచేసారన్న దుర్వార్త రాత్రి పొద్దుపోయిన తర్వాత తెలిసింది. ఇదిచాలానిస్మయకరమైన వార్త అందరినీ దిగ్భ్రమపరచింది. పుట్టినవారు గిట్టకతప్పదు. మనకు కూడా ఒకనాటికి మృత్యువు తప్పని మాటనిజమే. అయితే ప్రెసిడెంట్ కెన్నెడి విషయంలో ఇట్టి దారుణ సంఘటన జరుగుతుందని ఎవ్వరూ ఊహించలేదు అయినా నవచైతన్యం తొణికిసలాడేది. పిన్నవయస్సులో ఉన్న వ్యక్తి కూడా, అట్టిమహాపురుషుని హత్యాస్మరణం వారు వ్యక్తిగతంగా దుఃఖకారణమేకాక అంతర్జాతీయ రంగంలో తీవ్రపరిణామాలకు కూడా దారితీయవచ్చు అని అన్నారు (శ్రీ నెహ్రూ).

కెన్నెడి ప్రెసిడెంట్ పదవి నిర్వహించిన రెండున్నర సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే అభ్యుదయ కరమైన స్వతంత్ర వైఖరిని ప్రదర్శించారనీ, కొన్ని చిక్కులను ఎదుర్కొన వలసి వచ్చి నప్పటికీ శాంతి పరిరక్షణకు, ఉద్రిక్తత నివారణకునిరంతరం కృషిసాగించారని శ్రీ నెహ్రూ జోహార్లు అర్పించారు

శ్రీ కెన్నెడి మహోన్నత పదవిని విశిష్టతతో నిర్వహించిన మహోన్నత వ్యక్తి అని నిస్సందేహంగా చెప్పవచ్చును ఆయన అనుసరించిన విధానాలవల్ల ప్రపంచంలో ఉద్రిక్తత తడలి, ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తి చెప్పి, యుద్ధప్రమాదం తొలగిపోగలదని మనందరం ఆశలు పెట్టుకున్నాము.

కెన్నెడి విధానాలనే కొనసాగించగలరని ఆశాభావం

అమెరికా అధ్యక్షుడు కెన్నెడి మరణానికి ప్రపంచమంతటా నేడు నిషాదచ్ఛాయలు కమ్ముకున్నాయి. కెన్నెడి మరణంవల్ల భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ బోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, డిగాల్ ప్రభృతులు తమప్రగాఢ సంతాపం తెలుపుతూ నేడు పంపిన సందేశాలు పంపారు.

ప్రెసిడెంట్ కెన్నెడి మరణవార్త విని వ్యక్తిగత కారణాలవల్ల, అంతర్జాతీయ కారణాలవల్ల కూడా తమకు గాఢ సంతాపం, దిగ్భ్రాంతికలిగినదని

(మిగతా 8వ పేజీలో)

సైనికాధికారుల భౌతికకాయాలకు ఢిల్లీలో అంత్యక్రియలు

విమాన ప్రమాదం కారణాల దర్యాప్తునకు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 23 (పి టి ఐ)

పూంచ్ సమీపంగా నిన్న సంభవించిన విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన ఐదుగురు ఉన్నత సైనికాధికారులలో నలుగురి భౌతికకాయాలకు నేడు ఇక్కడ సైనిక మర్యాదలతో అంత్యక్రియలు జరిగాయి.

యమునానదీ తీరంలో నిగంబోధి ఘాట్ వద్ద లెఫ్టినెంట్ జనరల్ దౌలత్ సింగ్, మేజర్ జనరల్ యస్. కె. దివాన్, బ్రిగేడియర్ ఎస్. ఆర్. ఒబెరాయ్ భౌతిక కాయాలకు దహన సంస్కారం జరిగింది. ఎయిర్ వైస్ మార్షల్ ఇ డబ్ల్యు. పింటో భౌతిక దేహాన్ని పృథ్వీరాజ్ రోడ్డులోని కాథలిక్ శ్మశాన వాటికలో ఖననం చేశారు

ఈ అంత్యక్రియలకు హాజరైనవారిలో ప్రధానినెహ్రూ రక్షణమంత్రి శ్రీ వై. బి చవాన్, పార్లమెంటు సభ్యులు, త్రివిధబలాల ప్రధాన సైనికాధికారులు ఉన్నారు. దుర్మరణం పాలైన సైనికాధికారులకు తోడ్పాటు అర్పించే నిమిత్తం అనేకవేలమంది ఢిల్లీపౌరులు నిగంబోధి ఘాట్, కాథలిక్ శ్మశాన వాటికల వద్దకు చేరారు.

జనరల్ దౌలత్‌సింగ్, జనరల్ కావాతి, బ్రిగేడియర్ ఒబెరాయ్ భౌతిక కాయాలను తుపాకులు అమర్చిన శకటాలలో ఎర్రకోట వెనుకవున్న యిమునా నది వంతెన వరకు తీసుకువచ్చారు. అక్కడ నుండి భౌతికకాయాలను శ్మశానవాటిక వరకు ఉన్నతసైనికాధికారులు మోసుకువెళ్ళారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్, త్రివిధ బలాల ప్రధాన సైనికాధికారులువంతెన వద్దకు వచ్చి ఊరేగింపులో చేరారు.

శ్రీ నెహ్రూ చింతాక్రాంతవదనంతో శ్మశానవాటిక వద్ద ఒక రావిచెట్టు క్రింద నిల్చుని, అంత్యక్రియలను సుమారు అర్ధగంటసేపు చూసారు.

జనరల్ దౌలత్‌సింగ్ జ్యేష్ఠ కుమారుడు జతిందర్ సింగ్, తండ్రిచితికి నిప్పు పెడుతుండగా, శ్రీమతి దౌలత్‌సింగ్ స్పృహతప్పి పడిపోయారు వెంటనే ఆమెను స్ట్రెచర్ మీద తీసుకువెళ్ళి, ప్రథమ చికిత్స చేసారు.

రాజధానీ నగరంలో విషాదచ్ఛాయలు

రాజధాని నగరంలో నేడు విషాదచ్ఛాయలు అలముకొన్నాయి సైనికాధికారుల దుర్మరణ వార్తను నేటి ఉదయం పత్రికలలో చదివిన అవంతరం అనేక మంది పౌరులు, మరణించిన సైనికాధికారులకు తోడ్పాటు అర్పించే నిమిత్తం వారి నివాసాలకు రావడం మొదలు పెట్టారు.

ప్రధాని నెహ్రూ అక్బర్ రోడ్డులోని ఎయిర్ వైస్ మార్షల్ పింటో గృహానికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శ వ్యక్తపరచారు పింటో భౌతిక కాయాన్ని కొనివెడుతున్న శకటం వెడుతున్నప్పుడు గౌరవ సూచకంగా వైమానికులు తమ ఆయుధాలను తలక్రిందులుచేసి పట్టుకున్నారు. రక్షణ మంత్రి శ్రీ చవాన్, త్రివిధబలాల ప్రధాన సైనికాధికారులు, పింటో మిత్రులు, అభిమానులు పలువురు శ్మశాన వాటికవద్ద అంత్య క్రియలకు హాజరైనారు.

బిక్రమ్‌సింగ్ అంత్యక్రియలు

లెఫ్టినెంట్ జనరల్ బిక్రమ్‌సింగ్ భౌతికదేహానికి నేడు జమ్మూలో పూర్తి సైనిక మర్యాదలతో అంత్యక్రియలు జరిగాయి.

పురుషులు, స్త్రీలు పిల్లలు దాదాపు లక్షమంది ఈ అంత్యక్రియలకు హాజరై సాహసోపేతుడైన బిక్రమ్ సింగ్‌కు

(మిగతా 7వ పేజీలో)

అగ్ని ప్రమాదంలో 60 మంది మృతి

ఓహియోలో దుర్ఘటన

నోర్‌వాక్, ఓహియో, నవంబరు 23 (ఎ.పి)

ఇక్కడి ఫిట్స్‌విల్లిలోని నర్సింగ్ హోమ్‌లో వృద్ధుల నర్సింగ్ హోమ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 60 మందికి పైగా మరణించారని స్థానిక షెరీఫ్ కార్యాలయం ప్రకటించింది.

హాంకాంగ్‌లో విమాన ప్రమాదం

హాంకాంగ్, నవంబరు 23 (ఎ పి.)

ఈ రోజు మధ్యాహ్నం హాంకాంగ్ విమానాశ్రయంలో బోయింగ్ 707 ప్రయాణికుల విమానానికి చిన్న ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదానికి గురి అయినా వారి వివరాలేమీ తెలియరాలేదు అయితే విమానానికి సంభవించిన నష్టం స్వల్పమేనని తెలుస్తున్నది.

వచ్చే నెల 2 వ తేదీన ఫ్రాన్స్ మాజీ ప్రధాని నగరానికి రాక

హైదరాబాదు, నవంబర్ 23

ఫ్రాన్స్‌దేశపు మాజీ ప్రధానమంత్రి శ్రీ ఎమ్. మెండెస్ (ఫ్రాన్స్) డిసెంబరు 2వ తేదీన ఢిల్లీ నుండి విమానంలో ఇక్కడకువచ్చి ఆమరువాడు బొంబాయి వెడుతారు.

ఆల్డస్ హక్స్‌లే మృతి

లాస్ ఏంజెల్స్, నవంబర్ 23ఎ యఫ్ పి

మప్రసిద్ధ బ్రిటిష్ రచయిత ఆల్డస్ హక్స్‌లే నేడు ఇక్కడ మరణించారు.

అరబ్ ఐక్యతకు ఇరాన్ నూతన ప్రభుత్వ కృషి

బాగ్దాద్ నవంబర్ 22

అరబ్ దేశాల ఐక్యతాసాధన ఇక్కడ నూతనప్రభుత్వ లక్ష్యాలలో ఒకటి అని ప్రెసిడెంట్ ఆరిఫ్ నిన్న రాత్రి ఒక పత్రికా ప్రకటనచేస్తూ అన్నారు.

నిర్బంధ సేవ క్లాజును తొలగించడానికి ప్రభుత్వ నిర్ణయం

పంచాయతీల బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23

పంచాయతీల బిల్లులో హిందువరచి ఉన్న నిర్బంధ సేవా నిబంధనను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

ఈ నిబంధనను అనుసరించి నిర్బంధ సేవకై గ్రామంలోని పురుషులందరినీ ఆదేశించే అధికారం గ్రామ సర్పంచుకు సంక్రమించి ఉండేది.

బిల్లులో ఈ అంశం మామూలుగా దొరలి వచ్చింది. పథ్యుల అభ్యర్థనపై దానిని తొలగించడానికి సాకట్టి అభ్యంతరం లేదు అని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

నేటితో పూర్తియైన చర్చకు సమాధానం చెబుతూ మంత్రి పై ప్రకటన చేశారు

ఆతరువాత సభ బిల్లు పై క్లాజువారీ చర్చప్రారంభించింది.

ప్రజాస్వామిక ప్రాతిపదికపై సేవంలాయతీలు ఏర్పడుతున్నాయికాబట్టి ఎన్నికైన సర్పంచులపై విశ్వాసం ఉంచాలనీ మంత్రి శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు. అంతగా అవసరమనిపించినట్లయి తేకొంతకాలం గడిచిన తరువాత అనుభవాల దృష్ట్యా బిల్లును సవరించుకోవచ్చునని కూడా మంత్రి అన్నారు.

ధనికవర్గాలు, పలుకుబడి కలవారు పంచాయతీలద్వారా గ్రామాలను తమ గుప్పిటలో పెట్టుకొంటారని దాదాపు ప్రతి పక్షాల సభ్యులందరూ వెలిబుచ్చిన ఆందోళనను గురించి చెబుతూ గ్రామాలలోని అన్నివర్గాలవారి ఆర్థిక పరిస్థితి చక్కబడేవరకు పంచాయతీలు ఏర్పాటు చేసి వాటికి అంతోదిక అధికారాలు అప్పగించే కార్యక్రమాన్ని వాయిదా వేయడానికి విముఖత లేదని డాక్టర్ చెన్నారెడ్డి

(మిగతా 7వ పేజీలో)

కెన్నెడి మరణంపట్ల అసెంబ్లీ సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23

అమెరికాఅధ్యక్షుడు కెన్నెడి హత్యావార్త తెలగానే జంటనగరాలలో విషాదచ్ఛాయలు అలముకున్నాయి.

ప్రభుత్వ భవనాలన్నిటిపైన జాతీయ పతాకాలను ఈ వార్తవినగానే సగం వరకూ గ్రిందకు దించారు నేడు జరపదలచిన వినోద కార్యక్రమాలన్నిటినీ రద్దు చేసారు

కెన్నెడి హత్యపట్ల సంతాప ప్రకటిస్తూ అసెంబ్లీ నేడు తీర్మానించింది సంతాప తీర్మానాన్ని ఆమోదించిన తరువాత నేటి ఉదయం సమావేశాన్ని అరగంట పాటు వాయిదా వేసారు

అసెంబ్లీ సమావేశం నేటి ఉదయం ప్రారంభం కాగానే కెన్నెడి హత్యావార్తను స్పీకరు శ్రీ బి వి. సుబ్బారెడ్డి సభకు తెలిపారు.

కెన్నెడి మరణంపట్ల సంతాప ప్రకటిస్తూ సభ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రపంచ శాంతి సంస్థాపనకు నిరంతర కృషి చేసారని కెన్నెడికి ముఖ్యమంత్రి జోహార్లు సమర్పించారు పిన్న వయసులోనే అమెరికా అధ్యక్ష పదవిని ఆయన అలంకరించారని ముఖ్యమంత్రిఅన్నారు. రష్యా వట్ల వహించిన విధానాన్ని ఆయన అనుసరించారని ఆ విధాన సాఫల్యానికే అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందాలను కుదుర్చుకొన్నారని అటువంటి పరిస్థితులలో ప్రపంచ రాజకీయాలనుండి ఆయనను నిష్క్రమించడం అత్యంత విచారకరమైనదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నీగ్రో సమస్య పరిష్కారానికి కెన్నెడి గైకొన్న సాహసవంతమైన చర్యను ప్రస్తావిస్తూ, బహుశా ఇదే ఆయన హత్యకు కారణమై ఉండవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

ఇప్పటికంటే ఉన్నతమైన జాగరికితో సామాజిక వ్యవస్థను స్థాపించాలనిప్రపంచ ప్రజలు యావన్మంది యోచిస్తున్నారని పేర్కొంటూ రాజకీయలక్ష్యాలుసాధించడానికి హత్యకు పాల్పడడం గర్హనీయమని ముఖ్యమంత్రిఅన్నారు. నాగరికత, ప్రజాస్వామిక వ్యవస్థ ఉన్నత ప్రమాణాలలో వర్ధిల్లుతున్న అమెరికాలోనే తమ లక్ష్యాలు సాధించుకొనే నిమిత్తం ఇటువంటి హేయమైనచర్యలు గైకొనడానికి కూడా వెనుకాడని వ్యక్తులున్నారని ఆయన అన్నారు.

పూంచ్ సమీపంలో హెలికాప్టరు

(మిగతా 8వ పేజీలో)

హైదరాబాద్‌లో ఆఖరి వారం

ఆదివారం డిశంబరు 1 వరకు మాత్రమే

సికిందరాబాద్‌కు సర్కస్ మార్చబడదని మా పోషకులు గమనించ ప్రార్థన

నేడు 4 ప్రదర్శనలు: 10-30, 3-00, 6-30, 9-30

సర్కస్ కార్యక్రమం అంతా ఇప్పుడు పూర్తిగా మార బడింది

కమలా సర్కస్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో

హైదరాబాద్

రోజు 2 ప్రదర్శనలు

6-30, 9-30 గంటలకు

శుక్ర, శనివారాలలో 3 ప్రదర్శనలు 3-00, 6-30, 9-30

ఆదివారం 4 ప్రదర్శనలు : 10-30, 3-00, 6-30, 9-30

ఎడ్వాన్స్ బుకింగ్ గ్యాలరీ తప్పించి మిగిలిన తరగతులకు వగలు 9 నుంచి 12 గంటలమధ్య గలదు.

5-12-63వ తేదీన పూనాలో ప్రారంభం

పంచాంగం

ఆదివారం

24-11-1963

శ్రీశోభకృత్ సంవత్సర కార్తీక శుద్ధ పౌర్ణమి రాత్రి 1-10 వరకు, ధనిష్ఠ నక్షత్రం 1-4 వరకు వర్జ్యం సాయంత్రం 6-16 మొదలు 7 52 వరకు.

వ్యాపారస్తులకు:- మార్కెట్టుబాగుండు. రైతులకు:- తిరిగివ్యవసాయపు పనులు అనుకూలముకాదు

మంచిచెడ్డలు:- ఇది కరిదినం. అందు ముఖ్యమైన పనులు, అధికారులకు చుట్టపరికిరాదు అనవసర పరువు యిదాలు, నష్టములు కలుగుచూచన్నవి గాయములు తగులవచ్చు యింత్రం స్వల్పంగా వినోదాలకు మం-

అదృష్ట సంఖ్యలు:-6-9-8.

ఆంధ్రభూమి

ఆదివారం, నవంబరు 24-'63

బలియైపోయిన ఆదర్శవాది

కెన్నెడీని హత్యచేసిన తుపాకి గుండు అగ్ర ప్రపంచ నాయకుడినే కాక ఉత్తమ మానవత్వపు విలువలనే గాయపరచింది ప్రపంచశాంతి సంక్షేమం గుండెలోంచే ఆ గుండు దూసుకుపోయింది. మానవత్వపు విలువల సంస్థాపనకు ఒక మహోన్నత ప్రపంచ నాయకుడు బలియైనాడు. ఆ బలిదానం నిఖిల ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలోనెట్టి విషాదంలో ముంచెత్తింది. గాంధీజీ హత్య తరువాత యింత భయంకరమైన రాజకీయ హత్య యీ శతాబ్దంలోనే జరగలేదు. పశుప్రాయుడైన-కాదు నరరూప రాక్షసుడైన ఆ హంతకుడు తన స్వదేశమైన అమెరికకే కాక, నిఖిల ప్రపంచానికీ తీరని అపచారం చేశాడు. ఘోరాతిఘోరమైన ఈ విపత్తుకు ప్రపంచవాసుల అందరికళ్లూ చెమర్చాయి. ఈ విద్యుదాఘాతం నుండి తేరుకోవడానికి ప్రపంచ దేశాలకు కొంత వ్యవధి పడుతుంది.

ప్రెసిడెంట్ కెన్నెడీ హత్య చేయబడ్డారంటే, నమ్మశక్యం కాకండా ఉన్నది. లిప్త పాటులో ఎంతమంది జరిగింది! సరిగ్గా వందసంవత్సరాలక్రితం, 1863 నవంబరు 19న, అబ్రహామ్ లింకన్ చరిత్రాత్మకమైన గెటిస్‌బర్గ్ ఉపన్యాసం యిచ్చాడు. అభాగ్య నీగ్రో జాతికి మానవహక్కులు చేకూర్చిపెట్టడంకోసం లింకన్ తన జీవితాన్ని ధారపోయడమే కాక, అటు తర్వాత హత్య కావించబడ్డాడు. ఈ నవంబరులో గెటిస్‌బర్గ్ ఉపన్యాసం శతవార్షికోత్సవం జరుగుతున్నది. ఇదేమాసంలో 22వ తారీకున ప్రెసిడెంట్ కెన్నెడీ యించుమించు అదే ఆదర్శంకోసం క్రూరంగా బలి అయాడు. ఈ విధి వైపరీత్యం చోద్యంగా ఉంది. నీగ్రోహక్కుల సమస్య ఇంకా ఎందరుమహానీయుల్ని బలిగొంటుంది? అమెరికా దక్షిణ రాష్ట్రాల తెల్లవాళ్లు నల్లని రాక్షస ప్రవృత్తి యింక మారదా?

నీగ్రోలను కూడా సాటి మనుషులుగా చూడడంకోసం ప్రెసిడెంట్ కెన్నెడీ సాహసోపేతంగా పౌరహక్కుల బిల్లు గొకటి కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టాడు. జాత్యహంకారుల నుండి బ్రహ్మాండమైన వ్యతిరేకత వచ్చినానిరే వెనుదీయలేదు. స్థిర సంకల్పంతో ముందుకు సాగడానికి నిశ్చయించాడు. అబ్రహామ్ లింకన్ తరువాత నీగ్రోలకోసం యింతగా కృషి చేసిన అమెరికా ప్రెసిడెంటు మరొకరు లేరు. అందుకే లింకన్ వలె బలిదానం అయిపోయారు. కెన్నెడీ హత్య కారకులు పౌరహక్కుల బిల్లును వ్యతిరేకించే జాత్యహంకారుల ముఠా అనడంలో సందేహంలేదు హంతకులెవరో యింకా బైటపడలేదు గాని, కుట్రదారులెవరో త్వరలోనే తెలిసిపోతారు.

కాని ఏం లాభం? ఒక మహోన్నత ప్రతిభాశాలిని, అంతర్జాతీయ అగ్రనాయకుడిని-ప్రపంచం కోల్పోయింది. చాలా పకడ్బందీగా కుట్ర జరిగి ఉండాలి. సెక్యూరిటీ పోలీసులను ఇద్దరిని ముందుగా చంపివేశారు; అటు తరవాత దూరదర్శని అమర్చిన తుపాకితో గురిపెట్టి ప్రెసిడెంటును కాల్చివేశారు. అంత జరిగేదంటే పోలీసు వారికి కూడా ఒక విషయం బోధపడుతున్నది. సెక్యూరిటీ ఏర్పాట్లలో దారుణమైన లోపం ఉంది. తగిన ఏర్పాట్లు చేయడంలో దారుణమైన నిర్లక్ష్యం జరిగింది. దానికి బాధ్యులెవరు? ఎఫ్. బి. ఐ. శాఖా? లేక సెంట్రల్ ఇంటలిజెన్స్ శాఖా? అందుకు సంబంధించిన శాఖాధిపతి తక్షణం రాజీనామా చేసి తన నిర్లక్ష్యానికి కనీసం పశ్చాత్తాపపడవలసి ఉంది. సెక్యూరిటీ ఏర్పాట్లపై బహుశా దర్యాప్తు జరగవచ్చును.

సంక్లిష్టమైన నేటి అంతర్జాతీయ రాజకీయప్రతిష్టంభనలో, ప్రచ్ఛన్నయుద్ధకావేషాలలో, ప్రపంచానికి, ప్రపంచశాంతికి, ఆశాజ్యోతులుగా శ్రీ కెన్నెడీ, శ్రీ క్రుశ్చేవ్ నిలబడ్డారు. ఉభయులూ కలిసి, అణుయుద్ధాన్ని నివారించడానికి చిత్తశుద్ధితో, దూరదృష్టితో కృషిచేస్తున్నారు. వయస్సులో పిన్నదైనా, కెన్నెడీ మహోన్నతుడైన ప్రపంచ నాయకుడిగా రూపొందాడు. అనన్యమైన ధైర్యశాలి. క్రిందటి సంవత్సరం క్యూబావద్ద నౌకాదిగ్బంధం ఆజ్ఞాపించి తన గుండెదిటవును నిరూపించాడు. కాని మళ్ళీ రాజ్యతంత్రంలో ప్రజ్ఞాధురీణుడు. రష్యాతో మెట్లుమెట్లుగా స్నేహాన్ని సాధించి ప్రపంచ శాంతికోసం కృషిచేశాడు. వారిద్దరూ యింకా ఎన్నో సాధిస్తారనీ, రెండు దేశాలూ యింకా చేరువగా వస్తాయనీ, కెన్నెడీ హయాములోనే అది జరగాలనీ, ప్రపంచం ఎంతో ఆశగా ఎదురుచూసింది. ముందేమి జరుగుతుందో తెలియదు. కెన్నెడీ పాలసీలనే అమెరికన్ పాలకవర్గం అనుసరిస్తుందని తాము ఆశిస్తున్నామని ప్రధాని నెహూ్రా నిన్న అన్నారు. అసగా ప్రస్తుత ఘట్టంలో కెన్నెడీ విధానాలు అంతర్జాతీయ రంగంలో ఎంత అవసరమో అర్థమవుతున్నది.

కెన్నెడీ దుర్మరణంతో భారతదేశంకూడా ఒక అప్తుడైన మిత్రుడిని సానుభూతి పరుడిని కోల్పోయింది. మన దేశంపట్ల, మన సమస్యల పట్ల ఆయనకు బహుళమైన సానుభూతి ఉండేది. క్రిందటి సంవత్సరం చైనా దురాక్రమణ జరిగినప్పుడు కెన్నెడీ ప్రభుత్వం చేసిన సహాయాన్ని దేశం ఎన్నటికీ మరువలేదు. అప్పటినుండి నిన్నటిసంయుక్త వైమానిక విన్యాసాలవరకూ అమెరికన్ సహాయం మనకు ఏదోరూపాన లభిస్తునేఉన్నది. మొన్న కేరళలో మనం ఘనంగా జరిపించిన రాకెట్ ప్రయోగం కూడా, అమెరికన్ సహాయ సహకారాలు లేనిదే సాధ్యమయేది కాదు. ఉదాహరణలు ఎన్నైనా యివ్వవచ్చును. కాశ్మీర్ విషయంలో అమెరికన్ విదేశాంగ శాఖవైఖరి ఎలాఉన్నా అయూబ్ ఖాన్ దుందుడుకుతనాన్ని కొంతవరకూ కెన్నెడీ అదుపులో పెట్టి, మనమీద పాకిస్తాన్ చాడీ చెయ్యకండా నివారించడంలో కెన్నెడీ కృషి చాలా ఉన్నది.

అతి చిన్న వయసులోనే అత్యున్నత స్థానాన్ని అందుకుని ఆధునిక చరిత్రలో కీలక పాత్రను నిర్వహించి, ప్రపంచ శ్రేయస్సుకు యింకా ఎంతో చేయకలడని అన్ని దేశాల ప్రజలూ ఆశపెట్టుకున్న ప్రెసిడెంటు కెన్నెడీ యిలా దుర్మరణం పాలు కావడం ప్రపంచానికే దురదృష్టం; అందుకే దేశదేశాల ప్రజల విషాదాన్ని దిగ్భ్రాంతినీ దాచుకోలేక పోతున్నారు. ఈ సమయంలో కెన్నెడీ సతి దుఃఖాన్నీ, వృద్ధులైన తలిదండ్రుల, సోదరీ సోదరుల దుఃఖాన్ని ఎవరు అంచనా వేయగలరు?

ఆర్థిక, సాంఘికాభ్యుదయం: వెనుకబడిన దేశాల సమస్యలు

2

మూలం

చెస్టర్ బౌల్స్

స్నేహశీలత అంటే మనందరకు గొప్ప ఆకర్షణ, ముఖ్యంగా ప్రజాస్వామిక సోషలిజం. ఉన్నదశ ప్రతివాడికి చెందటం—ఇదేదో బహుచక్కని సార్వజనికభావంగా అనిపిస్తుంది. కాని దీన్ని తెగేదాకా లాగితే చిక్కులొస్తాయి. ప్రభుత్వం పాలనాధారాన్ని మొయ్యలేక బలమున్నవారు కి దానికి తన్నుకుంటూ తలకుమించిన బరువుపుచ్చుకుంటుంది.

ఇది ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతి మరియు ధార్మికం. అందులో చాలా నిర్లక్ష్యాలు తీసుకోవలసిన ప్రభుత్వము అస్థిరకాల సమస్యలోను చిక్కుకుంటుంది అదెప్పుడైనా తప్పనిసరి అంటే కొంతమంది జట్టుగా లేచి పార్లమెంటులో నిలబడతారు తమ వ్యతిరేక పార్టీ చేసిన ఘోర అపరాధాల్ని ఎత్తి చూపుతూనే ఫలితంగా ఈ పద్ధతిన నడుస్తున్న దేశం పారిశ్రామికంగా అతి ముఖ్యమైన కొన్ని సాహసాలకుపూనుకోలేదు

సాహసాలకు పూనుకోకుండా ప్రగతి నీలమైన సమాజాన్ని ఎప్పుడూ నిర్మించలేము. ఏ నియంతృత్వ వ్యవస్థలో కొంతవరకూ సాహసాలుచెయ్యవచ్చు బాటిని గురించి పూర్వాపరాలు ఆలోచించుకుని ముందుకెళ్ళి మరి సాహసాలు చేస్తారు. కొంత వరకు ఫలిస్తుంది. ఈ పద్ధతిలో మనిషి వ్యక్తిగత గౌరవాన్ని గూర్చిన ఆలోచన పూర్తిగా పోగొట్టుకోవచ్చు. కాని దానివల్ల రాకెట్లు ఉపగ్రహాలు, రైళ్ళు ఇంకా సికు కావలసిన ఏవైనా వుత్పత్తి చేసుకోవచ్చు. వ్యక్తి వ్యక్తిగా రాణి చదువులోనో అట్లాగే ప్రయివేటు పారిశ్రామిక సంస్థలో కూడా మొదివనులుచెయ్యవచ్చు. వాళ్ళు నిజానికి చేస్తారుకూడ. కాని, ఫలితాలు పరిగాలేకపోతే మాత్రం మళ్ళీ ఇదంతా ప్రభుత్వపు తద్దినంకాదు అనినువ్వే కొట్టి పారేస్తావు

1955 సంవత్సరం ఆప్రాంతాల అమెరికాలో "ఎడ్సెల్" అని ఓ కారుండేది దాని వుత్పత్తికి మిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు అయ్యాయి. ఫోర్డు మోటారు కంపెనీ వాళ్లు దాన్ని తయారు చేశారు. దానికి 30 కోట్ల డాలర్లు ఖర్చయింది. కాని ఆ కారును ఎవరూ కొనలేదు. "ఎడ్సెల్" మార్కెటు కెక్కలేదు. డెమోక్రాటిక్ పార్టీగాని, రిపబ్లికుపార్టీగాని ఆ కారును ఉత్పత్తి చేసివుంటే ఏమైవుండేదా అని తరుచు ఆలోచిస్తాను. నిన్నుండేహాంగా మరుసట ఎన్నికల్లో ఆ పార్టీ వోడిపోతుంది. అదృష్ట వశాత్తు ఫోర్డువాళ్లు పొరపడ్డారు అని అందరం అనగల్గుతున్నాము. దానితో అంతవరకూ సరిపోయింది.

ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యల్ని ఎదుర్కుంటూ పోయే క్రియావాద శీలమైన వ్యవస్థే ఏ మాత్రమైనా అర్థవంతంగా నాకు కనుపిస్తోందనే నేను చెప్పదలచుకొన్నది కొంత ప్రభుత్వ యాజమాన్యంవుండాలి, కొంత ప్రైవేటు యాజమాన్యం వుండాలి—తప్పనిసరి గనుక. ఒక దేశానికి పరివర్తనవుక్కునుగాని, రైలు దారుల్ని గాని, విద్యుచ్ఛక్తి స్టేషన్లనుగాని ప్రైవేటురంగం ఎన్నడూ నిర్మించలేదు. అంచేత ప్రభుత్వాన్నే ఆపని చెయ్యనివ్వాలి ఇందులో కూడ అవసరాన్నిబట్టి మార్పులుండొచ్చు. దీని అర్థం ఆర్థిక వ్యవస్థలోని కొంత ముఖ్యమైన భాగాన్ని సాంఘికంగా బాధ్యతగల, అభ్యుదయకరమైన ప్రైవేటు రంగానికి వదలాల్సి రావచ్చు. అప్పుడు రెండూ సమపుజ్జీలవుతాయి. అంగబలం, అర్థబలం ఎక్కడ లభిస్తుంది వాటిని జాతిప్రయోజనాలతోట్లాడజతపరిస్తే ఒక విస్తృతమైన, అభివృద్ధిశీలమైన ఆర్థిక వ్యవస్థవస్తుంది అనేది కనుక్కోవటానికి జాగ్రత్తగా ఆలోచిస్తాము.

సంపద పెంపులో ప్రజలపాలు

అయితే నేనిదివరలో చెప్పినట్టు, ప్రజలకు ప్రజలకు అంతో యింతో మేలు జరక్కుండా వచ్చే అభివృద్ధివల్ల ప్రయోజనం సున్న తరచు మనం దీన్ని విస్మరిస్తుటాము. జాతి సంపద పెరిగి, తలసరి ఆదాయం హెచ్చితే చాలు భూలోక స్వర్గం అవతరిస్తుందనుకుంటాము దీనికే మాత్రం సాక్ష్యం లేదని మిరంతా అంగీకరిస్తారనుకుంటాను.

పెరిగి వస్తుందే తలసరిఆదాయం. జాతి సంపద ముఖ్యాతి ముఖ్యమైనదే. కాని దీనికి, రాజకీయ సుస్థిరతకూ చాలావుతేడా ఏమీ సంబంధం వుండదు. ఒక రామరాజ్యంలో బతుకుతున్నామని ప్రజలు తృప్తిగా గర్వంగా చెప్పుకునే స్థితి దీనివల్ల రాదు. ఉదాహరణకు లాటిను అమెరికా రాజ్యాల్నే తీసుకుని చూస్తే ఈ తలసరి ఆదాయానికి, రాజకీయ సుస్థిరతకూ ఎక్కడా పొత్తుకుదరదని తేలుతుంది కేస్ట్రో అధికారానికి రాకముందు అంటే బాటిస్టా హయాంలో లాటిను అమెరికాలో క్యూబాదిమూడవ స్థానంగావుండేదితలసరిఆదాయంవరంగా

కాని ఇప్పుడు ఆ ప్రమాణం బట్టి చూసినా ఈదేశం పీడదేశంగాదు అదేమో సరుగా వెనిజులాలో ఈనాటి తలసరి ఆదాయం వెయ్యి డాలర్లుకుపైగా వుంది వెనిజులాండ్సు, ఆస్ట్రేలియాలకంటె ఇది హెచ్చు. అయినా వెనిజులాలో కలవారికి లేనివారికిమధ్య అగాధంవుంది. ఇటులోయలు, పర్వత ప్రాంతాల వైపున వున్న విశాల ప్రదేశాల్లో అతికష్టంగా జీవన ప్రమాణంతో కలవారిని పూర్తిగా ద్వేషిస్తూ బతికే జనం-అటు లోయకవతల కొండచరియల్లో గొప్పభవంతులు కట్టుకుని భోగభాగ్యాలతో జీవిస్తున్న అల్పసంఖ్యాకులు వున్నారు. మరిఇక్కడ తలసరి ఆదాయం బ్రహ్మాండంగా పెరుగుతూ కూడ, ధనిక పేద వర్గాలమధ్య వ్యత్యాసాలు ఎంత ఎక్కువంటే ఆరంభ వ్యవస్థ లోలోపల రాజుకుంటూ అంటుకుంటూ పేలిపోయే అగ్నిపర్వతంలా వుంటుంది. ఈ పరిస్థితిని అంతం చెయ్యాలనీ, సంపదను మరింత సమంగా పంచాలని వెనిజులా ప్రెసిడెంటు రెటాన్ కోర్టు బహుశా ఆ దేశచరిత్రలో మరే నాయకుడు చెయ్యనంత కృషి చేస్తున్నాడనీ కూడ నేను చెప్పాలి. అందుచేత తలసరి ఆదాయం ఎంతవున్నా సంపద పంపిణీ పరిగా జరుగిన్నాడు, మనం రాజకీయ సుస్థిరత సాధించలేము; శుభకరమైన సంఘాన్ని నిర్మించలేము.

ఇరాకు విప్లవం

దీని దృష్టాంతరాలు అనేకం నేను చూసి వున్నాను. మీరుకూడ చూసే వుంటారనటం భాయము. 1958 లో ఇరాకులోనికి బాగాదునుంచి బాగ ఇలా నీరు స్నేహితుడొకని దగ్గరనుంచి ఒక వుత్తరం వచ్చింది. బాగ్దాదులోను, చుట్టూను జరుగుతున్నదంతా చూసి అతను చాలా ఆవేశంతో రాశాడు. పైప్రెగిసు, యూఫ్రేట్సు నదుల్ని వాళ్లు అదుపులో పెడుతున్నారు. కొత్త పరిశ్రమలు స్థాపిస్తున్నారు. పెట్రోలు లాభాల్ని తిరిగి ఇరాకు దేశపు అభివృద్ధికి మళ్లిస్తున్నారు. "దీనంతటిలోను భాగస్వామిని కావటం నన్ను ఆవేశంతో కదిలించివేస్తున్నది. ఈ దేశం మున్ముందుకు పురోగలువేస్తోంది" అని రాశాడు అతను.

పరిగ్గా అదే టైములో ఇరాకులోని పల్లె ప్రాంతాల్లో పనిచేస్తున్న మరొక భారతీయ స్నేహితుడిదగ్గరనుంచి కూడ నాకో వుత్తరం వచ్చింది. ఇతను ఇంతకు పూర్వం హైద్రాబాదులో వుండేవాడు. ఇతనికి ఆ ప్రథమ లేఖకుడు తెలియకపోయినా అతనికి జవాబిస్తున్నాడా అన్నట్టు అతను రాసిన వుత్తరం ఆ వారమే అందింది. "బాగ్దాదులో అంతా పదో చక్కచక్కా మారిపోతున్నదనీ, పైప్రెగిసు, యూఫ్రేట్సుకు ఆనకట్టలు నిర్మిస్తున్నారనీ, ప్రతిదీ నిలకడగా ముందుకు సాగిపోతోందనీ ఇక్కడమేము వింటుంటాము. కాని ఇక్కడ నేనుండేచోటే ఇక్కడప్రజలంతా చాలా పరకు నివసిస్తారు. బాగ్దాదులో జరిగే దేమిటో ఇక్కడ వీళ్ళకు తెలిసే మార్గమే లేదు. ఎందుకంటే, వాళ్ళకి జరిగిందే సున్నకుసున్న, హళ్ళికిహళ్ళే, అయితే ఒకవిధంగా కొంతజరిగింది వాళ్ళకు. వెనకటి రోజుల్లో భూస్వాములు, ఋణదాతలు గుర్రాలమీద స్వారిచేసి వస్తూండేవారు. అవికూడాడొక్కుగుర్రాలు. అదే ఇప్పుడు వాళ్లు 'బ్యూక్' మోటారు కార్లమీద వస్తున్నారు. అయితే వాళ్ళు పాతకప్పుల్లే పాతవడ్డీలే వసూలు చేస్తున్నారు"

ఈ రెండు వుత్తరాల్ని ఆధారం చేసుకుని ఇరాకులో విప్లవం రాబోతోందని జోస్యంచెప్తూ నేనొకవ్యాసం రాశాను. 'న్యూయార్క్ టైమ్సు' త్వరగానే ప్రచురించడానికి ఒప్పుకున్నా, నే నే దాన్ని వంచించడంలో అశ్రద్ధచేశాను. అంచేత నా వ్యాసం రాకముందే విప్లవం రావటం. అది ఎప్పటికీ మనుషుల కంట బడకపోవటం, దీనంతటివల్లా నేనో పాఠంలిండన్ జాన్సన్‌కు ప్రత్యేకంగా రాష్ట్రపతి వేర్కుకోవటం జరిగాయి. ఏమైనా దీని మంచి చెర్కుకోవలసిన గుణపాఠం వుంది. తలసరి ఆదాయాలు నలుగురికీ అందుబాటులో లేకపోతే, అభివృద్ధి జరిగేదేదో తమది, తమవల్ల జరుగుతోంది, అన్నభావం ప్రజలలో రాకపోతే ఈ తలసరి ఆదాయాలు ఫలితం మాత్రం ఇవ్వవు

ఎరువుల ఫ్యాక్టరీగాని, స్టీలు మిల్లుగాని మనకు హాయిని గూర్చే దేమీ వుండదు. వాటివల్ల ప్రజకు మరింత మథనతం అవటం అంటూ ప్రత్యేకంగా ఏమీ వుండదు కాని అది జవనిశ్వాలున్న సంఘంపైపు వేసే మొదటిఅడుగు అందులోనూ అతిముఖ్యమైనది. కాని పట్టణ వాసులకు దూరంగా ఎక్కడో పల్లెలో కాలంవెళ్ళబుచ్చే ఒక కుర్రాడిని తీసుకొచ్చి ఒక్కసారిగా ఆ స్టీలు మిల్లులో పనిపెడితే, అతను తన స్వకీయపల్లెనీ పరిచితముఖాల్నీ తనవాళ్ళు అనుకున్న కుటుంబాన్నీ వెనక వదిలేస్తున్నాడు. దారిద్ర్యాన్నికూడ వదిలేస్తున్నాడు. నిజమేకాని ఒక ఆత్మీయసంబంధాన్ని కూడ తెంచుకున్నాడు. పిళ్ళు ఓ పట్నానికో, నగరానికో వస్తారు, పని సంపాదిస్తారు, ఒకసైకిలు మరికొన్ని వస్తువులు అమర్చుకుంటారు. కాని వాళ్ళు ఒక ముక్కిపేటలో వుంటారు. సాముదాయిక జీవితానికి వాళ్ళకు అవకాశాలుండవు నిలదొక్కుకో గలమన్న ధైర్యాన్ని కోల్పోతారు. వెనకటికంటె ఎక్కువ అసంతృప్తితో దినదిన గండంగా జీవితం గడుపుతుంటారు.

ఫ్యాక్టరీలు మనం కట్టవలసిందే కాని వాటికి ప్రజల జీవిత విధానానికీ-వాళ్ల ఇళ్లకూ, ఆసుపత్రులకూ మురికివీటల నిర్మూలనకూ, నగర జీవితంలో కాముగా భాగస్వాముల మేవన్న తృప్తి వాళ్లకు లభించటానికీ-దీనికంతా ఆఫ్యాక్టరీలతో సంబంధముండాలి. ఈ రకమైన అభివృద్ధి ఆత్మీయ సంబంధము లేనిచోట కళకళలాడే సమాజం రాదు. తలసరి ఆదాయం ఎంత ఎక్కువైనా నాకు లెక్కలేదు. యిదిమాత్రం నిజం.

తరువాత విషయం పనరులకు సంబంధించింది, మేము కలిసి పనిచేసిన అనేక దేశాలు తమ వనరుల్ని వినియోగించుకోవటంలో చాలాతక్కువ శ్రద్ధ, చాలా తక్కువ అభిలాష కనబర్చినాయి ఈ ఒక్క విషయంలో మాత్రం కొన్నియే ళ్లుగా మా ప్రభుత్వం తప్పటడుగు వేసినది. అయితే మేము ఇది చాలావరకు సరిదిద్దుకున్నామనుకుంటున్నాను. తమని తాము ఉద్ధరించుకోడానికి సిద్ధంగా లేని కొన్ని దేశాలకు ధన సహాయం చేశాము మరి కొన్ని దేశాలను అందిల మెక్కించాము. చిక్కుల్లో పడటం ఉపద్రవంలేకనేను చెప్పడం లేదుగాని సిద్ధాంతరీత్యా నేను కొన్ని [illegible] ప్రజల సుఖజీవనం కోసమని [illegible] 75 మిలియన్ల డాలరు సికు పట్టుబడిపెట్టిన దేశాలు [illegible] జరిగిందేమిటంటే సరిగ్గా అదే మొదటి మాలేక దానికి నిమిత్తమైనదో దొడ్డదారిన ప్రయాణించి భద్రత కోసం స్విస్ బ్యాంకుకో, లండను, న్యూయార్కు బ్యాంకుకో తరుకుంటుంది. ఒకవైపున డబ్బు సరుగుతోంటే రెండో వైపునుంచి అదిపోతుంది ఏమయ్యా మీ విదేశమారక ద్రవ్యాన్ని మీరు అదుపులో ఎందుకు పెట్టుకోరు? మీ కలవాళ్ళంతా దొడ్డిదారిన చేరవేసుకుంటున్నప్పుడు, మేము తలవాటిగా తెచ్చి డబ్బు ఎందుకివ్వాలి?-అని మేము సదరు దేశాన్ని అడిగామనుకోండి మాకు ప్రయివేటు యాజమాన్యంలో విశ్వాసం వుంది మీకులేదా?—అని వాళ్ళు ఎదురు చెప్పుతారు అంతదాకావస్తే నిజంగా నాకు విశ్వాసం లేదనే చేప్తాను ఇక్కడ ఈ దేశంలో మీ విదేశమారకద్రవ్యాన్ని అవసర కార్యానికి వినియోగించడానికి మీరు చేసే కృషి అంటే నేనెంతో మెచ్చుకుంటాను.

(ఇంకావుంది)

అనువాదం

సి. ధర్మారావు

కెన్నెడీ మృతిపట్ల అన్ని దేశాలసంతాపం

(1వ పేజీ తరువాయి)

ప్రధాని నెహూ్రా న్యూఢిల్లీలో అన్నారు. ఈ దారుణహత్య పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, క్రమంగా వెల్లడి కాగలవని ఆయన అన్నారు

నేటి ఉదయం శ్రీ నెహూ్రా తమ కార్యాలయంలో ప్రవేశిస్తుండగా ప్రెసిడెంట్ కెన్నెడీ హత్యపై ఆయన అభిప్రాయాన్ని అడగటం జరిగినది. ఆయన ఇలా అన్నారు: "ఎవరైనా ఏమన గలరు? జరిగింది చాలా దారుణమైన సంఘటన. అర్ధరాత్రిపూట వార్త వినగానే నాకు దిగ్భ్రాంతికలిగినది. దీని వలన దామాలు చాలా తీవ్రంగా ఉంటాయి కర్మంగా వెల్లడవుతాయి."

అంతర్జాతీయ సంబంధాలపై ఈ సంఘటన ప్రభావం ఉంటుందని భావిస్తున్నారా అని ప్రశ్నించగా కెన్నెడీ విధానాలనే కొనసాగిస్తారని నేను అనుకుంటున్నానని ప్రధాని అన్నారు. "వ్యక్తిగతంగా ప్రెసిడెంట్ కెన్నెడీ లేకపోవడం వల్ల కూడా తప్పకుండా మార్పు ఉంటుంది. ఈ సంఘటన ఎలాట పరిణామాలు తెస్తుందో చెప్పటం కష్టం. అది రెండు పైపులా పని చేస్తుంది. ఆయన విధానాలను కొనసాగిస్తారనే అనుకుంటాను. ఏదేమైనా వ్యక్తిగత కారణాల వల్ల, అంతర్జాతీయ కారణాలవల్ల కూడా మనకు గాఢమైన సంతాపం, దిగ్భ్రాంతి కలిగినది."

రాధాకృష్ణన్ సందేశం

కెన్నెడీ హత్యపట్ల సంతాపం ప్రకటిస్తూ శ్రీమతి జాక్విలిన్ కెన్నెడీకి భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు సందేశం పంపారు.

ఆయన తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు

"కెన్నెడీని హత్య చేసారన్న వార్తలో యావన్మందికీ తీవ్రమైన ఆఘాతంగా తోచింది. ఈ వార్త వినడం తోటి దిగ్భ్రాంతి చెందాము. అమెరికా పర్యటన సందర్భంలో ఆయన అదరసత్కారాలు స్వీకరించే అవకాశం మాకు లభించినది. ప్రపంచశాంతి సంస్థాపన పట్ల ఆయన అభిమతాలనుకూడా గ్రహించాము. మానవ స్వేచ్ఛకు పోరాడి కన్నుమూసిన మృతవీరుడు ఆయన. ఆయన సేవా నిరతి చిరస్మరణీయం. ఈ దారుణసంఘటన మీ హృదయాల్ని కలచివేస్తుంది కాని త్వరలోనే మహోన్నత్యాన్ని పుంజుకోగలరని ఆసిస్తున్నాము. దేశాలకువలెనే వ్యక్తులకు కూడా పరిణామయాయి తటస్థిస్తాయి. మీకు, అమెరికా ప్రజలకూ ఇది ఎంతో విచారకరమైన సంఘటన కెన్నెడీ మరణానికి మీతోపాటు ప్రపంచంలోని కోట్లాదిప్రజలు పరితపిస్తున్నారని తెలుసుకొంటే ఈ దుఃఖ సమయంలో మీకు కొంత ఓదార్పు లభిస్తుంది."

కెన్నెడీ హత్యపట్ల ప్రగాఢసంతాపం ప్రకటిస్తూ అమెరికా నూతన అధ్యక్షుడు లండన్ జాన్సన్‌కు సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు తంతి ఇచ్చారు

"శాంతి కాముకులు యావన్మందికి కెన్నెడీ మరణవార్త తీవ్ర ఆఘాతమని క్రుశ్చేవ్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఈ తంతి పంపిన అనంతరం అమెరికా రాయబారి నివాసానికి వెళ్లి అయనతో క్రుశ్చేవ్ కొన్ని నిముషాలు మాట్లాడారు, సిపాదసూచకమైనవల్ల టిదుస్తులు క్రుశ్చేవ్ ధరించారు. ఆయనవెంట విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో కూడా ఉన్నారు.

కెన్నెడీ మరణంపట్ల సంతాపం తెలపడానికి, అమెరికాలో అధినేత మారినందువల్ల అనిశ్చిత పరిస్థితి ఏర్పడిన ఫలితంగా తనసమయంలో ప్రభుత్వవ్యవహారాలను పర్యవేక్షించే నిమిత్తమే కీప్ క్రాస్కీంనుండి క్రుశ్చేవ్ మాస్కో తిరిగివచ్చినట్టు కనిపిస్తున్నది.

కెన్నెడీ హత్యగురించి తెలుసుకొనే నిమిత్తం పత్రికలు కొనడానికి మాస్కోలో ప్రజలు నేడు బారులుతీర్చి నిలబడ్డారు

పేజీలు కట్టిన తరవాత ఎంతముఖ్యమైనవార్తవచ్చినా సామాన్యంగా కొత్త వార్తలో పేజీలో తిరిగికట్టిని ప్రవదా పత్రికకూడా నేడు పేజీలు మార్చి మొదట పేజీలో కెన్నెడీ హత్యావార్త ప్రచురించింది.

విజయ లక్ష్మి పండిత్ సంతాపం

కెన్నెడీ దారుణహత్యకు యావత్ప్రపంచం దిగ్భ్రాంతి చెందినదని పేర్కొంటూ ఐక్యరాజ్య సమితి భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతివిజయలక్ష్మి పండిత్ నేడు సంతాపం ప్రకటించారు.

శ్రీమతి కెన్నెడీకి, అమెరికాకూ మా సానుభూతి" అని ఆమె తమ సందేశంలో పేర్కొన్నారు.

భద్రతామండలి సమావేశం వాయిదా

కెన్నెడీ హత్యచే యబడడంతో భద్రతామండలి సమావేశం నిరవధికంగా వాయిదా పడినది. మామూలు కార్యక్రమంప్రకారం భద్రతామండలి సమావేశం వచ్చే సోమవారంనాడు ప్రారంభం కావలసి ఉన్నది

డిగాల్ సంతాపం

రణరంగంలో పైనికునివలె మరణించిన కెన్నెడీకి ఫ్రాంచి ప్రజలతరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని పేర్కొంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ సంతాపం ప్రకటించారు.

రేడియోలు, పత్రికలలో అసెంబ్లీవార్తల ప్రసారం ప్రచురణకు రక్షణ

కేంద్రం, చట్టం చేయడానికి సంకల్పిస్తున్నట్టు మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 22

రాష్ట్ర శాసనసభల కార్యక్రమాల ప్రచురణ ప్రసారాలకు రక్షణ కల్పిస్తూ కేంద్రప్రభుత్వం త్వరలో చట్టం చేయగలదని స్వాస్థ్య సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రావు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

పై విషయంపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక తీర్మానం ప్రతిపాదించడానికి అనుమతి కోరిన సందర్భంలో శ్రీ నరసింహారావు పైవిషయం తెలిపారు 1956 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ఇదే విషయం పై ఒకచట్టం చేసిందనికూడా మంత్రి తెలిపారు.

కొన్నాళ్ల క్రితం యు.పి. ప్రభుత్వం కూడా ఇట్టి చట్టాన్నే చేయదలచింది. కాని ఆచరణ సంబంధమైన ఇబ్బందుల కారణంగా అభిప్రాయాన్ని విరమించుకోవడం జరిగింది. ఈ చట్టంవల్ల రాష్ట్రంలో నుండి ప్రచురించే పత్రికలకు మాత్రమే రక్షణ చేకూరుతుంది. రాష్ట్రేతర ప్రదేశాల నుండి ప్రచురించే పత్రికలకు రక్షణ ఉండదు. అందువల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. పత్రికకు పత్రికకూ మధ్య విచక్షణ పాటించినట్టవుతుంది అని మంత్రి వివరించారు.

అందుచేత కేంద్రమే అన్నిరాష్ట్రాలకూ అన్వయించే చట్టంచేయాలని రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి మాచించాయి. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని రూపొందించే కార్యక్రమానికి పూనుకున్నది త్వరలో కేంద్రం చట్టంచేస్తుంది. అందుచేత వెరుగా బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతినివ్వరాదనిమంత్

ఆంధ్రభూమి వినోదవ్యాసావళి

ఆదివారం 24-11-1963

(గతవారం తరువాయి)

సీరియల్ నవల:

రంగపతి

కౌశికమానవు చీకటి రాత్రిలో చీకటి రేకుల చిక్కుల విడదీస్తూ భగీరథమూర్తి పాసాదంమీద పెద్ద లాంతరు నిద్దంపు వెన్నెల ముద్దవలె సౌవర్ణరజత కాంతుల్ని వెలి గక్కుతుంది. చంద్రికా వన్నెల శ్వేత రోచిస్సులు భగీరథమూర్తి మేడ వందిరిమీద ఎర్రని, పచ్చని, తెల్లని పువ్వులతో రేవు విరియబోయే లేలేత మొగ్గలపై బడి ఆకు జొంపాలదాటుగా మేడ మెట్ల పైమండి క్రిందకు జారి అచ్చటచ్చటా బంగారు కుదుళు కట్టుతున్నై. రసలోలుపళృంగాలు తీవె తీవెమీ కదిపి కనుగొనల్తో చూచి రివ్వున పైకి ఎగిరి ఇష్టభోగ్యాలు అనుభవించే పుష్పరస పాతికలు ఏమూలన ఉన్నాయా అని చిచికిత్సానంకులనృత్యగానాలు చేస్తున్నై. ఊళ్లో గృహదీపాలు తమ ప్రకాశాల్లోని గృహాభాగాలవరకు వెలుగుచిమ్మి శేష భాగాన్ని అంధకారంలో మునిగిపోజేసినై అకాశపుతారకల్లా మిణుకుమిణుకుమని అరుగులమీద, గూటిదిమ్మలమీద స్తంభాలమీద వెలిగి వెలిగి అంతంతలో గృహరమణులకు కరదీపికలవుతున్నై. ఒక చేలాంతరు గడ్డివాముదగ్గరకుపోయి నలుమూలలా ప్రదక్షిణలుచేసి వచ్చింది వేరొక చేలాంతరు పిండిన పాలు పిండి పట్టు క్షీరకలాలు నురుగులుగా బయటి పొర్లిపోగా పాలబిందువులతో తళతళ మెరిసిపోయే పొదుగుకోసం పరుగెత్తుకు వచ్చే బొట్టెడూడకు పాలధార చూపించి వచ్చింది. కొన్ని లాంతర్లు చిన్ని చిన్ని చేబదుళ్ళకై వచ్చి దీర్ఘనలావ గోష్ఠులు పోతోతున్న ప్రక్కయింటి గేస్తురాండ్రకు త్రోవలు చూపించి వచ్చినై. ఉరంగా గ్రుడ్డి దీపాలతో గుడ్డి వెన్నెలలు కాస్తుంటే భగీరథమూర్తి ప్రవారీగోడమధ్య గుండ్రని కాచగోళంతో ఉన్న పెద్ద లైటు అకాల శరత్కాల చంద్రికా వలయాలను సృష్టించుతుంది. కిటికీల వందులనుండి ప్రసరించే వెలుగు రేఖలు మధ్యాహ్న సూర్యకిరణాలవలె విధుల మీదపడి అచ్చటి ప్రతిబింబాలతో ప్రత్యామ్నాయ గవాక్షాలను పాదుకొల్పుతున్నై. తెల్లనిమేడలో తెల్లని కాంతితో తెల్లని శరీరంతో లోపల కదులుతున్న భగీరథమూర్తి వలకల వంజరంలో ఉన్న తెల్లకుందేలు పిల్లవలెఉన్నాడు అప్పుడే కళాధరుణ్ణి పెంట పెట్టుకొని సుభద్రమ్మ మేడ మెట్లెక్కింది. అన్నతో ఇంతవరకు సాలాం విషయంలో సంప్రదించనేలేదు ఈ చిన్న విషయాలకు అన్నను విసిగించ వవసరం లేదనుకుంది.

భగీరథమూర్తికి దొడ్లో బంధువులందరూ ఒకఎత్తు. సుభద్రమ్మ ఒకఎత్తు తన సొంత చెల్లెండ్రకంటేఎక్కువ చనువిచ్చి మాటాడుతాడు. తోడి అక్కచెల్లెండ్రకు కూడా భగీరథమూర్తి దగ్గరకు వెళ్ళి మాట్లాడడానికి పిరికి దోస్తుంది కాని సుభద్రమ్మకు ఆయనముందు వంకోచంలేదు. బంగారు బొమ్మలా చిన్నప్పటినుండి దొడ్లో ఎందరి మనస్సుల్నో చూరగొన్నట్లుభగీరథమూర్తి హృదయాన్నికూడా ఆమె చూరగొన్నది. ఇప్పుడు సుభద్రమ్మకు ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. తాను చంకనెత్తుకుని ఆడించిన సుభద్ర యెంతలో యెంత అయింది. బాల్యంలో కౌమారంలో యౌవనందాటి ప్రస్తుతం మగనితో పోరాటం చేస్తున్న ఈ మధ్య వయస్సులోసుభద్రఎంతమారిపోయింది! భగీరథమూర్తి సుభద్ర వయస్సుదశలతోపాటు, ఆమె అనుభవించుతున్న కౌటుంబిక దశలను తోడించి చూస్తున్నాడు. బాల్యంలో ఆమెమాట బహు సుకుమారంగా ఉండేది ఇప్పుడు ఆమె నుండి వెలువడుతున్న ప్రతిమాటా ఎవరినో కసితో ఈసడించుకొని కొట్టుతున్నట్లుంటుంది. లేక తన ఎట్టఎదుట నిలుచుండి దురుసుగా మాట్లాడుతున్నదానికి ఎలా సమాధానం చెప్పాలో లోలోన మనస పడుతున్నట్లుంటుంది. మొదటినుండి ఆమె పంత పట్టుదల గలిగిన మనిషి బాల్యంలో ఆమె పతంతియని కినుకలా చూచే వాళ్ళకు ఎంతో ఆనందం ఇచ్చేది ఇప్పుడామెలోని పంతం ఆమెనే విసుగిచుతుంది ఆమె నిరంతరం లోలోన ఎవరితోనో యుద్ధంచేసే సైనికురాలులా తయారయింది బాల్యంలోని తిగెన్నియ ఒంపుసొంపులు ఇప్పుడు జటిలశాఖా బంధనాలు అయినై. తనపిల్లల్ని ఎలా రక్షించుకోవాలి, తన గూటిని ఎలా కాపాడుకోవాలి. తనమీద పడుతున్న చిలిపిగాలుల్ని ఎలా పారద్రోలుకోవాలి అని అలవిచేఆడు పక్షివలె బారుగా ముక్కునూ రెక్కలూ చాచి మునిగాళ్ళమీద నిలబడి వుంటుంది తుపానులతో పోరాడటానికి ఆ పక్షి ఎప్పుడూ సిద్ధమే. కాని ఆ తుపానులు బయటనుండి రావు గూటిలోనే పుట్టి గూటిని కలచివేస్తుంటవి ఎదిని దుర్గొనడంఎలా! చక్రవాత. లా దిశాశూన్య గా తిరిగే మురారిని ఒక కేంద్రంలోపికి తీసుకురావడం ఎలా! అతను భర్తవలె మెలగుతుంటే తామా భార్యవలె మెలగవచ్చు అతడు భర్తా! కాదు. వరాయివాడా! కాదు. నిర్లక్ష్యపుడా! కాదు. నిర్దాక్షిణ్యుడా! కాదు. పెద్దమనిషా! కాదు, చపలుడా! కాదు, మరియేమిటి? ఏమీకాదు. మురారిలో ఎన్నిరూపాలు ఉన్నాయో అన్నిరూపాల్లోనూ తనను సామ జస్వదరచుకోవడం ఎలా! ఈ సంఘర్షణలో ఆమె రానురాను నిరవధి, తెగువరి, వ్యవహారవ తురాలు పోదర్శిని, ముఖ్యంగా నతల్లి యింది దూడు సుభద్రలో భార్యారూపం లేదు. ఇప్పుడు ఒక్కటే ఉంది. తన బిడ్డల తల్లిరూపర్తను రక్షించ గల్గుతుంది. కొరకు పిల్లలకు సంరక్షకుడు గావలె మురారి కానీ ఒక్క పిల్లవాడిలాఅయి భార్య సంరక్షకత్వంలోకి వచ్చాడు వచ్చికూడా ఆ మె సంరక్షకత్వాన్ని అంగీకరించడు. నిత్యం పోరాడుతూ ఉంటాడు. అందువల్ల ఆమెలోఉన్న భార్యాత్వం కాలపరిణామంలో ముందే చెలిపోయింది. భగీరథమూర్తి కిప్పుడు సుభద్రమ్మ కొన్ని సమస్యలతో నిండిన గడ్డ నెత్తికెత్తుకున్న బానిలా కనిపించింది భర్త అనురాగంలో పాలు పంచుకోలేని స్త్రీ కావడంవల్ల జాబిలు ఆమె అనురాగబంధనాలు, బంధువులపై ప్రత్యామ్నాయాలమీద జాగా అల్లుకుని పోయినై. భగీరథమూర్తికి ఆమె అతి మిక్కుటమైనచెల్లెలు అతనికిగతదినాలు జ్ఞాపకం వచ్చినై.

సుభద్రమ్మ ఆరుసెలవిపిల్ల ఉయ్యాల తొట్టెలో పరుండబెట్టి రంగపతి మహాదేవమ్మలు ఎక్కడికో వెళ్ళారు. పసిపిల్ల లేచి గుక్కలుపెట్టి ఏడుస్తుంది, భగీరథమూర్తి వెళ్ళి ఉయ్యలతొట్టెలో ఏడుస్తున్న పిల్లనుతెచ్చి తనతల్లితో పాలు ఇప్పించి ఏడ్పు మాన్పించాడు భగీరథమూర్తి దీపావళిపండుగకు కాకరపువ్వొత్తులు తెచ్చి సుభద్ర వెలిగిస్తుంటే చూచి ఆనందించేవాడు. తాను అభ్యంజనస్నానం చేస్తుంటే సమయానికి ఎక్కణ్ణుంచో రెక్కలు గట్టుకువచ్చి అన్న చేవిలో ఆముదంపేసి తలంటి నలుగుపెట్టి స్నానంచేయించి వెళ్ళేది. పెళ్లిరోజున అన్నకు బుగ్గనచుక్క తానే పెట్టింది. పదివెమీద ఇన్నిపాటలు బయాంచి ఆడపిల్లవాళ్ళను తల ఎత్తకుండా చేసింది సుభద్రమ్మ అందానికి పాటకూడా ఒక అందం. భగవంతుడిచేతిలో సమతోజ్జ్వలగా చేయబడి మానవునిచేతిలో వికృతీకరింపబడిన బొమ్మ సుభద్రమ్మ.

భగీరదమూర్తి, సుభద్రమ్మ వంక చూచి ఆమె చీరకెరగున చుట్టుకుంటున్న కళాధరుని చెవ మొగముంచి "పిడి పాలిక నీలాగేఉంది సుభద్రా! గుణం తండ్రిదికాదు కదా!" అన్నాడు.

"గుణంలో పిడే నాకుకొంచెం దగ్గరలో ఉన్నాడు అన్నయ్యా అందుకనే పిడుగు ఆయనకు కోపం" అన్నది సుభద్రమ్మ.

"జులపాలు పెంచుతున్నాడు కవికాదలచుకున్నాడాయేం?"

"పిడిపేరు కళాధరుడు. ఏమిరా కవి అవుతావురా, చెప్పు మామయ్యకు"అని సుభద్రమ్మ కళాధరుడి జులపాలు వెనక్కు దిద్దింది.

"పిల్లలు మంచివాళ్ళే. కాని ఆతిక్కస్వామి పిళ్ళను ఏమిచెస్తాడో అన్నట్టు మరచాను, మీరు ఆదేశంనుంచి వచ్చి వెస్తారటగా.

సంభాషణ పొడిగించాడు భగీరదమూర్తి "అవును నేను అక్కడ ఏకాకినై పోయాను. మీ అందరిమధ్యా ఉండటం తప్ప నాకిప్పుడు వేరుగత్య-తరం లేదన్నయ్యా".

"మీరు ఇక్కడికి వస్తున్నారని తెలిసి చాల సంతోషించాను. ఆయన స్థితి మెరుగువడితే బాగుండును "

"మిమ్మల్ని చూచి బాగువడకారనే నా నమ్మకం తాను మారకపోయినా ప్రొద్దస్తమాను ఆయనతో పెనుగులాడుతూ ఉండటం వాకు కొంత తగ్గిపోతుంది "

"మీరు ఒకవేళ ఇక్కడకువస్తే ఆయన నిన్ను ఇష్టంవచ్చినట్టు సాధించడానికి వీలుండదుగదా. మరి ఇక్కడకు రావడానికి ఎలా ఒప్పుకున్నాడు?"

"అసలు ఒకర్ని సాధించడమంటే ఆయనకేమీ తెలియదు ప్రేమి చేమూ తెలియదు ప్రతి పనీ ఎవరో చేయించుతున్నారన్నట్టు చేస్తుంటారు. కొన్ని రోజు స్నేహితులవల్ల కూడా రెచ్చిపోతుంటారు "

"మరి అలాంటి స్నేహితుల వదులుకోవాలన్నా కష్టమేగదా !"

"ఆయన స్నేహితులు మాత్రం ఏమున్నాయి అయనడబ్బుతిని స్నేహితులు చేస్తూఉంటారు. డబ్బుకు ఇక్కడ స్నేహితులు దొరకక పోవుగదా !"

"ఎప్పుడూ వాతో మాట్లాడలేదు. చాలావిద్యలు వడికువని విన్నాను "

"ఆ విద్యలే ఆయన్ను అయోమయం చేసినై."

"నేను ఎన్నోసార్లు మాట్లాడాలని ప్రయత్నం చేశాను. కాని ఆయన నాకు అవకాశమే ఇవ్వలేదు "

"ఆ మనిషే అంత "

భగీరదమూర్తి తెలుసు అతను ఒక సుభద్రమ్మకి కాదు అందరికీ చిక్కేనని మురారి సుభద్రమ్మలకుచెడిన కుటుంబ సంఘర్షణకు సుభద్రమ్మ కాదుగదా! మురారి బాధ్యుడా? అంటే ఎక్కువ భాగం మురారి అనే చెప్పవలసివస్తుంది విచ్ఛిన్నవ్యక్తిత్వం గల మనిషి మురారి. భగీరథమూర్తి క్షణం ఆగి అన్నాడు.

"ఆయనకు తన ఊళ్లోఅయినా గౌరవ ముందా?"

"ఆయనకు పరిచయస్థులే ఉండి ఉండి కొద్దిగ్రహారవుతుంటారు, ఆయన ఊరులో ఆయన ఎప్పుడూ విదేశస్థుడే ఆ ఊళ్లో ఆయనకంటే ఆయన భవంతికే ఎక్కువ గౌరవముంది" "కొనుమరి, గౌరవముండాలి అంటే నిలబడఉండాలి వాళ్ళ భవంతిలో మరి ఆయనకంటే ఎక్కువ నిలకడ ఉండి ఉంటుంది.

"మనిషిలో చెడు ఎక్కువాలు ఏమీ లేవనుకుంటాను" ఈమాటకు సుభద్రమ్మ ఏమీ సమాధానం చెప్పలేదు. చెడు గుణాలుఉన్నా మనిషికి ఒక ఇనికి ఉంటుంది మంచిగుణాలు ఉంటే మంచి ఇనికి ఉండవచ్చు కాని అసలు ఏగుణాలు లేని మనిషికి లోకం ఏ గుణం తక్కువ అని లెక్క వేసుకుంటుంది. ఆకాశం మీద కారు మబ్బులుండాలి లేక పండు వెన్నెలలు కాయాలి ఏమీలేని గగనాన్ని సూన్యంఅన్నారు. అలాంటి విస్తారమైన గగనం తన ఒంటిమీద ఎన్నో చుక్కలు చంద్రశాంతులు, సూర్యరశ్ములు, ఇంద్రధనుస్సులూ, నిండు జలధరాలు ఇంకా ఎన్నింటినో వెలిగించుకుంటూ కూడా చివరకు నిర్విశేషమై కూర్చుంటుంది ఇవన్నీ లేని ఆకాశాన్ని ఎవరూ ప్రేలెత్తి చూపించరు.

నాలుగు కోణాలనుంచి అతనివ్యక్తిత్వాన్ని ఫోటో తీసుకుంటున్న మనశ్శాస్త్రవు ఫోటో గ్రాఫరులా భగీరథమూర్తి తడవతడవకూ ప్రశ్నలరశాన్ని మారుస్తున్నాడు.

"పిల్లలైనా బాగా చూచుకుంటాడా?"

"ఆయన పిల్లలకంటే ఆయన పెంచే గొర్రెపోచేట్లు ఎక్కువ చిరుతిండి తింటాయి. ఆయన కోడివుంజు కాళీ కాగుతింది "

"ఆయనకు ఏదేవుడు ఇష్ట."

"హనుమంతుడు ఇష్టం"

"ఇంకా ఎవరు ఇష్టం"

"కుమారస్వామి"

"ఎందుకని?"

"కారణజన్ముడట"

"హనుమంతుడు?"

"హనుమంతుని శరీరమంటే ఆయనకు మహాఇష్టం. ఆయనది వ్యాయామం చేసిన శరీరమట, రోజూ హనుమతుడు ఆహారం ఏమీ తీసుకుంటూ ఉండేవాడోనని నిత్యం ఆలోచించుతూంటారు "

"మీ యాయన కుస్తీలు పడుతుంటాడా?"

"ఆయన పట్టరు కుస్తీలలో ఉన్న ఎన్నో మెలకు వలు ఆయనకు తెలుసు "

భగీరథమూర్తి తలవంచి ఆలోచిస్తున్నాడు. తాను అడను వెళ్ళేటప్పుడు బొంబాయిలో ఒక ఇలాంటి మనిషికని పించాడు మళ్ళీకళాధరుడు వంకచూచి అన్నాడు.

"పిళ్ళకు చదువులు చెప్పించే గొడవ ఏమైనా ఆలోచించుతాడా?"

"ఏమీలేదు ఒకజ్యోతిష్కుడుపిళ్ళకు జాతకాలు చూచాడు."

"జ్యోతిష్యమంటే నమ్మక ముందన్న మాట."

"ఆ....ఉంది ఆ జ్యోతిష్కుడు జాతకంలో పెద్దవాడు ఒక ఉద్యోగి అవుతాడనీ, కళాధరుడు గొప్ప విద్వాంసుడు అవుతాడనీ, పెద్దమ్మాయి ఉన్నవాళ్ళ కుటుంబంలోకి వెళుతుందనీ చెప్పాడు. ఇకపోతే అప్పటినుంచీ వాళ్ళకు చదువులు మాన్పించాడు."

"జ్యోతిష్యమంటే అభిమానమే నన్నయ్యా? ఆ పడితుడంటే ఒళ్ళు మంట "

ఈ మాటకు భగీరథమూర్తి పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వాడు మళ్ళీ గంభీరంగా అన్నాడు "ఇటువంటి మనిషితో అమ్మాయి! మాకు కాలక్షేపంగానే ఉంటుంది కాని నీకుమాత్రం చాలా బాధ ఇదంతా నీవు ఎలా భరించగలుగుతున్నావో "

"చేనివ్వటికి 15 సంవత్సరాలనుంచీ కాపురం చేస్తున్నాను అక్కయ్యా ఇతకాలం ఎలా చేశానో నాకే తెలియదు. అంతా ఆయన ఇష్టం మీదుగానే వెళ్ళిపోయింది. ఇలాగే ఇంకొంతకాలం పోనిస్తే చివరకు పిల్లలూ, పెళేమిగులు తాము ఎంతవరకు నేను ఆయన్ను వ్యతిరేకించలేదు

కాని ఇప్పుడు వ్యతిరేకించకతప్పడం లేదు కళాధరుడి పేరు పెట్టేవిషయంలో ఇలాగే పేచివస్తే స్వతంత్రించి పేరు పేరే పేరు పెట్టాను అన్నయ్యా."

భగీరథమూర్తి, సుభద్రిలో వయస్సుతోపాటు పెరుగుచున్న 'నేను'అన్న తత్వానికి లోలోన నవ్వుకున్నాడు. ఇంతలో రంగపతి భోజనం వేళయింది రమ్మంటూ సుభద్రమ్మను పిలిచాడు రంగపతి భోజనం పెట్టించుకోవడంలో ఒక అలవాటుఉంది. ఎవరు తన ఇంటికి కొత్తగా వస్తారో వాళ్ళన్నంతవరకు వాళ్ళతోనే భోజనంపెట్టించుకుంటాడు. ఇప్పుడు ఏవేళకైనా సుభద్రిమ్మ వచ్చే భోజనంపెట్టాలి, సుభద్రమ్మ కళాధరుణ్ణి దగ్గరకు తీసుకుంది. మెట్లు దిగుతున్న సుభద్రిమ్మను అపి భగీరథమూర్తి అన్నాడు.

"అక్కడ పొలాలు జేరాలు పెట్టి వల్పాగదా."

"పెట్టే వల్పాము."

"ఎప్పుడు వెళుతున్నారు."

'ఎల్లుండి వెళుతున్నాము అన్నయ్యా!'

"ఆ పనంతా అవజేసుకువచ్చేటప్పటికి రెండుమాసాలన్నా పడుతుంది "

"మాఘ పూర్ణిమకు వద్దామనుకుంటున్నాము."

"సరే మంచిది వెళ్ళిరాఅమ్మా"

కళాధరుడూ సుభద్రిమ్మా మెట్లు దిగారు. అదే లైటు, అదే కాంతి. పారిజాత పుష్పాలు సననన్నని పాసనలను నాసికాపుటాల్లోకి పంపి మనస్సును మత్తెక్కించజేస్తున్నాయి పంచమి చంద్రుని వెన్నల ప్రకాశాలు గోడకు కీనీడ చేసుకుని ఏటవాలుగా క్రీగంటి చూపు లోలకబొస్తున్నది లైటుకాంతి వేడిగానూ, చంద్రుని కాంతి చల్లగాను ఉండికాబోలు ఆ వందిరిక్రింద తిరిగే వాళ్ళ హృదయాలుకూడా చల్లందనమూ. కవోష్ణతలతో ముప్పిరిగొని ఉన్నాయి తల్లి శ్రీనివాసమ్మ వయిట పెరగున వెన్నంటి తిరుగుచూ జూలీపూల మొక్కల సందుల్లోనుంచి ఆకుజొంపాలను తోసి తోసి రేవు విరియబోయే పూమొగ్గల్ను లెక్కించుతుంది. కళాధరుడు చివ మెట్టుకూడా దిగాడు. జూలీ కళాధరుణ్ణి ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డది. అతని చెక్కిళ్ళమీద ఎర్రనికాంతిని వెన్నెల కాంతి పనిడిరంగును మార్చివేసింది అతని జులపాలు తుమ్మెద రెక్కలవలెతేలియాడుతూ జూలీ కన్నులతుమ్మెదలతోఎకపక్కెముచేస్తూ ఉన్నట్లున్నాయి శ్రీనివాసమ్మ "ఏమి చేయింతగా చూస్తున్నావు, మీ అత్తయ్య కొడుకు కళాధరుడే" అన్నది. ఈమాట శ్రీనివాసమ్మ పెదవుల్నుండి జాటిందో లేదో "హల్లో మెడియర్ కళాధర్" అంటూ జూలీ అమాంతంగావెళ్ళి తన నన్నని పెదవితో అతని చెక్కిళ్లు గట్టిగా నొక్కింది. సుభద్రమ్మకు కొంచెం సిగ్గు వేసి తల వంచుకుంది. శ్రీనివాసమ్మకు ఏమనడానికీ పాలుపోక "చూడు వదినా! పిల్లలకు ఇప్పటినుండే ఇంగ్లీషువాళ్ళ అలవాటాలు నేర్పుతున్నారు మీ అన్న

(మిగతా 4వ పేజీలో)

నీలినీడలు

కథానిక

అప్పటికినాలుగుసెలలనుంచిప్రతిరోజూ చూస్తేనే వున్నాను నేనామెను. అదే రోడ్డు వెంట ఆఫీసుకు వెళ్ళటం అలవాటయింది నాకు. ఆ నందు మలుపు తిరగ్గానే నాకు కనిపించే మొదటి దృశ్యం- ఎడమ చేతిలో పుస్తకాలు, కుడిచేతిలో గొడుగుతో ఆమె యింట్లోనుంచి రావటం. రోడ్డుకు వొకవైపు నేను, మరొకవైపు ఆమె నడుస్తూ హాస్పటల్ సెంటర్ చేరుకోనేవాళ్లం. ఇక్కడ మా దారులు వేరయ్యేవి. నేను హాస్పటల్ కాంపౌండులోకి ప్రవేశించేవాణ్ణి, ఆమె హాస్పటల్ దాటి అదే రోడ్డు వెంట వెళ్ళిపోయేది.

ఆ రోజు—

మామూలుగా మేమిద్దరం ఆ రోడ్డు వెంట వెళ్తున్నాం. మధ్యలో ట్యుటోరియల్ కాలేజీ ముందు విద్యార్థులు గుంపుగా చేరటంతో ఆమె రోడ్డు కుయీవైపుకు రావలసి వచ్చింది.

"వంతులమ్మ గారికి దారివ్వండిరా"

"దారులు చేసుకు పోవటం అవిడకు చేతనవును లేరా"

"పాపం, ప్రోషితభర్తృకను అలా అనకండిరా"

"ఛా" అదేంమాటరా, ఆ విడే మొగుణ్ణి వదిలేసిందట"—

విద్యార్థుల నవ్వులకు అసహ్యపడి ఆమె వైపు చూశాను. తలవంచుకుని నడుస్తున్నదామె ఆమె మళ్ళీ ఆవలి వైపుకు వెళ్ళటంతో నేనామెను మరోసారి పరికించి చూశాను.

ఆమె కళ్లలో నిలిచిన నీళ్ళు చూసి గతుక్కుమన్నాను! కుడి చేతిలోని గొడుగును ఎడమ చేతిలోకి మార్చుకుని, పమిటతో కళ్ళు తుడుచుకుంది.

మనస్సులోఏదో కెలికినట్లయిందివాకు. భావి భారత పౌరుల సంస్కారం అలా వుంది! వాళ్ళ మాటలకు ఆమె మనస్సెంత బాధపడిందో ననిపించింది. ఏవేవో ఆలోచనలతో అప్రయత్నంగా ఆఫీసుకు చేరుకున్నాను.

ఆమెను గురించిన వివరాలు తెలుసుకోవాలనిపించింది. కొంతమంది మీద మనకు తెలికుండానే మంచో, చెడో ఏదో ఒక భావం కలగటం సహజం. అలాగే ఆమెను చూడగానే ఏదో ఆర్ద్రత పర్వుడింది నా హృదయంలో. ఇంటికొచ్చి మా నిర్మల నడిగాను. "పై వీధిలో వుండే టీచర్ తెలుసా" తద్వారా శారదను గురించిన వివరాలు అని.

"ఎవరూ మా శారదగారేనా? ఆవిణ్ణి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే"దివోన్లీ ఎక్సలెంట్ టీచర్ యిన్ అవర్ స్కూల్" అంది, పదవ తరగతి ఇంగ్లీషంతా వెలగబెడుతూ.

"మీకూ వస్తుందాయేం"

"ఆ ఇంగ్లీషుకు, మేథ్స్‌కూ అవిడే నిజంగాలవన్నయ్యా. అల్ల అవిడలెక్కలు చెప్పుతుంటేఎక్కాలురానివాళ్లకైనా పెద్ద పెద్ద ప్రాబ్లమ్స్ అర్థమౌతాయంటే నమ్ము. ఇంగ్లీష్ పొయిట్రీ చెప్పిందంటే అబ్బబ్బ ఎంతబాగా చెపుందో! నే చెప్పలేను"

నిర్మలను పరైనా పలుకరిస్తేచాలు రోజులకొద్దీ మాట్లాడుతుంది.

"చాలుచాలు అవిడ టీచింగును గురించిదాదు నేనడిగేది" అని నేను విసుక్కోవటం, "టీచర్ గారి టీచింగును గురించి కాక వాకింకేం తెలుసయ్" అంటూ మూతి వదమూడువంకర్లుతిప్పి నిర్మల విసురుగా వెళ్లటం వెంటవెంటనే జరిగిపోయినై.

"నిజమే, శారద వ్యక్తిగత విషయాలేలా తెలుసయ్, నిర్మలకు?" అనిపించి అప్పటికి సరిపెట్టుకున్నాను.

కాలం మార్పు తెందుతున్నదిగాని, దిన చర్య మారటంలేదు మరో రెండు

మూర్తీజీ

నెలలు గడిచినై. నిర్మల ప్రోగ్రెస్ కార్డు తీసికొచ్చింది సంతకం కోసం మార్కులు చూశాను. సబ్జక్టులోనూ ఏ ఫెయిలూ లేదు.

"ఏమిచేయిది? ఆ శారదగార్ని అలా పొగిడితివి. ఇంగ్లీషులో ముప్పైఆరా? తెక్కల్లో నలభైరెండా?"

నిర్మల బెరుకుగా చూసింది ఏమీ చెప్పలేక.

"ఎం లాభంలేదు. ఇలాగైతే ఎందుకూ పనికిరావు. పైగా మెడిసిన్ చదువుతానని కలిపేడలుకదుతుంటివే" అన్నాను విసిరి.

"రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత చేరిందాయె అందుకని పాఠాల్లో వెనకపడిందేమో, ఈ సారివస్తయ్ లేరా" అంటూ అందుకుంది అమ్మ. అమ్మ ఎప్పుడూ నిర్మల పార్టియే.

"పరేఅదీ చూస్తాంగా" అంటు సంతకంచేసి యిచ్చేశాను కార్డు

నిర్మలకు ట్యూషన్ చెప్పిస్తే బాగుంటుందనే ఆలోచన మెఱపులా తట్టింది. ఆని.

"ఎవరూ మా శారదగారేనా? ఆవిణ్ణి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే"దివోన్లీ ఎక్సలెంట్ టీచర్ యిన్ అవర్ స్కూల్" అంది, పదవ తరగతి ఇంగ్లీషంతా వెలగబెడుతూ.

"మీకూ వస్తుందాయేం"

"ఆ ఇంగ్లీషుకు, మేథ్స్‌కూ అవిడే నిజంగాలవన్నయ్యా. అల్ల అవిడలెక్కలు చెప్పుతుంటేఎక్కాలురానివాళ్లకైనా పెద్ద పెద్ద ప్రాబ్లమ్స్ అర్థమౌతాయంటే నమ్ము. ఇంగ్లీష్ పొయిట్రీ చెప్పిందంటే అబ్బబ్బ ఎంతబాగా చెపుందో! నే చెప్పలేను"

నిర్మలను పరైనా పలుకరిస్తేచాలు రోజులకొద్దీ మాట్లాడుతుంది.

"చాలుచాలు అవిడ టీచింగును గురించిదాదు నేనడిగేది" అని నేను విసుక్కోవటం, "టీచర్ గారి టీచింగును గురించి కాక వాకింకేం తెలుసయ్" అంటూ మూతి వదమూడువంకర్లుతిప్పి నిర్మల విసురుగా వెళ్లటం వెంటవెంటనే జరిగిపోయినై.

"నిజమే, శారద వ్యక్తిగత విషయాలేలా తెలుసయ్, నిర్మలకు?" అనిపించి అప్పటికి సరిపెట్టుకున్నాను.

కూడా తెలుసుకోవచ్చు ననిపించింది. ఆలోచన అమ్మకు నివేదించటం, ఆచరణలో పెట్టటం అరోజే జరిగిపోయినై. నిర్మలకు పాఠం చెప్పటానికి శారద రోజూ మాయింటికే వచ్చేటట్లు ఏర్పాటైంది. వొప్పందం. ప్రతిరోజూ వుదయంపూట వచ్చి, ఒకగంట పాఠం చెప్పి వెళ్తూ వుండేది శారద.

ఆవేళ ఆదివారం—

మామూలుగా ఎనిమిదింటికి వచ్చింది శారద.

"కూర్చోండి. నిర్మల స్నానం చేస్తున్నది" అంటూ ఆమె హాల్లోకి రాగానే ఆహ్వానించాను.

కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం తిరగేయటం మొదలెట్టిందామె, కొద్ది క్షణాలైన తర్వాత నేనే అడిగాను. "చూడండి మీరేమీ అనుకోనంటే వొక్క విషయం అడగాలని వుంది" అని.

పుస్తకం ప్రక్కకుతీసి "ఏ విటీ" అన్నట్లు చూసింది.

"మీకారోజు గుర్తు వుందికదూ. ట్యుటోరియల్ కాలేజీ దగ్గర వాళ్లలా అన్నవృత్తుంచిమిమ్మల్నిగురించి తెలుసుకోవాలని వుంది"

ఆమె మొహంలో విచారం గోచరించింది. మౌనంగా తలవంచుకుంది.

"నేనిలా అడుగుతున్నందుకుమరోలా అనుకోకండి. 'లోకులు వలుగాకులు' అన్నారు. ఉన్నవీ లేనివీ ఏవేవో విషయాలు కల్పించుకుని అనుకోవటం వాళ్ల నైజం అలా అనుకుని బాధపడకుండా వుండలేం బాధపడి వాళ్లతత్వం మార్చకలిగిందీ లేదు అరోజు మీ కళ్లల్లో తిరిగిన నీళ్లుచూసి చాలా విచారించాను నేను మీకిభయంతరం లేకుంటే మీ బాధను తెలియజేయండి" అన్నాను, ఆమె ముఖవళికల్ని పరీక్షిస్తూ.

కొద్ది క్షణాలు తటపటాయించి అన్నది "నామీద ఇలాంటి సానుభూతి కలిగిన మీకుశాక మరెవరికి చెప్తాను నాకథ.-కాని. ఇప్పుడు కాదు"

"సరేలేటి మా అన్నయ్యేదో 'వాస్తు' తున్నాడు "అంటూ నిర్మల అక్కడికి రావటంతో మాయిద్దరి సంభాషణకీ అంతరాయం కలిగింది.

వన్నగావచ్చి "నీసురించే" అన్నది శారద. ఆమె పాఠం ప్రారంభించేసరికి వేమ వెళ్లిపోయాను.

ఆవేళ ఏవో మాటల సందర్భంలో చెప్పాను. అమ్మతో శారదను గురించి యిలా అనుకుంటున్నారని ఆవిడకూ తెలుపట యీ విషయం. ఇరుగుపొరుగు అమ్మలక్కల దృష్టిలో కూడా 'మొగుణ్ణి వదిలేసిన పంతులమ్మ'గానే వుండరట శారద.

"ఏమిటోరా. ప్రొద్దున్నే వస్తుందామె రోజూ ఆ సమయంలో నాకేమో వటట్లోనే పరిపోతుంది. చాలా రోజుల్నుంచీ నాకూ కనుక్కోవాలనే వుంది ఆ అమ్మాయి సంగతి ఏదీ పడట లేదు" అందావిడ.

అవిడకూ శారదను గురించితెలుసుకోవాలనిపించేసరికి. విషయాలు, వివరాలు ఆమేసేకరిస్తుందనిపించింది వాకుదాంతో అప్పటికా విషయాన్ని గురించి ఆలోచించటం మానేశాను.

వారం రోజులు శలవు మీద మా వూరెళ్ళి తిరిగొచ్చేసరికి తెలిసి దిశారదకు జ్వరంగా వుందని రాత్రి భోజనం దగ్గర అమ్మే చెప్పింది. "నాలుగు రోజుల్నుంచీ లేవటం లేదట చేసాయంత్రం వెళ్ళి చూసొచ్చాను. పాపం దూమకు పోయిందిరా. ఆ అమ్మాయికి

(మిగతా 4వ పేజీలో)

ఆధునిక సాహిత్యంలో నగరజీవితం

పూర్వకావ్యాలలో నగరజీవితం రాజాస్థానాలనుఆశ్రయించుకుని వుండేది కథానాయకుడైన రాజుగారికోట, దాని చుట్టూవున్న అగడ్త, రాజసైన్యంలోని రథాశ్వగజపదాతిదళ వరసలు విరివిగా కనిపిస్తాయి అవాటి చతుర్వర్ణాల ప్రజలెట్టివారో తెలిపే పద్యాలు పుష్పలావికల వర్ణన తప్పనిసరి వీటినిండా తలమునకలుగా ఒకే మూసలో పోసిన ఊహలు, ఉత్ప్రేక్షలు ఇంకా లోతుగా వెళ్లి పరిశీలనచేసి వ్యాఖ్యానాలు చెప్తే ఏమోగాని స్థూలంగా పాఠకుడికి కనిపించేది మాత్రమింతే బహుముఖమైన ప్రజాజీవిత చిత్రణ అనాటి కవుల ఆశయంగా లేదు.

ఆధునిక కవితాయుగంప్రారంభమైన తర్వాత. సాహిత్యవేత్తల మనస్సులు సాంఘిక వ్యవస్థలోని మంచీ చెడువైపుకు సరళిన తర్వాత నే-అంటే రచయితలకు అభ్యుదయ సాంఘిక చైతన్యం అలవడిన తర్వాతనే ప్రజా జీవితం కవితలో ప్రతిఫలించడం మొదలు పెట్టింది. తన పర్వస్వం త్యాగంచేసి మార్పుకోసం పోరాడిన గాంధీజీవిత మహనీయుల వీరగాథలు కావ్యవస్తువులు కావడం అప్పటికీ ఇప్పటికీ ఒకటే కాని బతుకుతో పోరాడలేక బాధనడే సామాన్యుల జీవిత చిత్రణ ప్రారంభం కావడం ఈయుగం ప్రత్యేకత ఈ సామాన్యులలో ఏ ఒక్కడూ సర్వలక్షణ శోభితుడైన కావ్యనాయకుడు కాలేడు కనుక సామాజికజీవితం సామూహికంగానే చిత్రించవలసి వస్తుంది. ఆధునిక కావ్యాలలో ఈ సామూహిక జ

రంగపతి

(8 వ పేజీ తరువాయి)

గారు" అన్నది స్నేహితులు కొత్తగా కలిసే అప్పుడు పాశ్చాత్యులు ముద్దులు పెట్టుకుంటారు. వాటిలో ఉన్న భేదాల పాళం ఇంకా నేర్చుకోనిజూలీ తన బావకు అప్పుడప్పుడే ఒకవేడి ముద్దు ఇచ్చింది దీంట్లో తప్పేముంది! కానీ జూలీచేసిన ఈ పనికి కళాధరుడికి వందిరి మీద వెన్నెలలు అలా తన అవయవాల్లోకి ప్రాకినట్లయింది. జూలీ మెత్తని పెదవులు తన పెదాలు తాకినప్పుడు ఏదో ఒక వింతపదార్థం అతని చైతన్యాన్ని మొద్దు బారిజేసింది. అతని ఒడలు పులకించినది. ఇంగ్లీషు ఆచారాన్ని నిర్వహించిన జూలీ తొందర్లో సాహసం చేసిందేగాని ఆమె శరీరానికి ఇప్పుడిప్పుడు సిగుఅనిపించి రి శరీరమంతా వేడివేడి నిట్టూర్పులు బుసకొడుతున్నట్లనిపించింది. అనురాగాని కి బాల్యమూ యౌవనమన్న భేదమేముంది? అన్ని వేళల్లోనూ అది హృదయంలో దొంగవలె దాగి ఉంటుంది. అది ఒక్కప్పుడేనా దాంట్లో ఏవో కొన్ని అంటరాని సంకేతాలు ఉన్నాయి. ఆ సంకేతాలను అందుకోవడానికి తహతహలాడే ఉద్రేకాల్ని తల్లులనే హెచ్చరికలు కావలా కాస్తుంటవి. 'ఆ పూవును త్రుంచకోకు' 'ఈ పమిటను సర్దుకో' పువ్వుత్రుంచి అవృతశరీరానికి అగ్రాసించితే ఎంత సంతృప్తి కలుగుతుందో తల్లులనే ఈ హెచ్చరికలకు ఏమి తెలుస్తుంది! తల్లులకు భవిష్యత్తు తెలుస్తుంది గాని వర్తమానం తెలియదు. అతిరుచ్య పదార్థాల్ని రుచి పోయేంతవరకూ బాల్లు కొసరికొసరే ఇస్తుంటారు.

ఆ పర్వకూడా అలాంటిదేనాలోలు తల్లి వారిస్తుంది. కళాధరుడు ప్రేమా మాధుర్యంతో బరువెక్కిపోయిన శరీరాన్ని ఏదో విధంగా ప్రవాహద్వారం తెలువలకు దాటించాడు. ఇప్పుడాతని హృదయం ఊహలకందని ఆనందవాడల్లో తూగినవాడి లేచి లేచిపోతుంది. ఏమిటో మధురస్వప్నం. ఏదో ఒక ఉద్భావం. లోలోన మంటపొరల్ను చీల్చుకువచ్చే చిన్న అంకురంలా! ఆశ్చర్యం! అతని గళం నుండి ఒక కూనిరాగం బయటికి విన వచ్చింది. అతనిగొంతు కొత్తదన్న ఎత్తుతున్నట్లని పించింది. అతనిహృదయంలో కోకిల కూర్చొని రాగాలు తీస్తున్న తేమో కళాధరుడు కంఠాన్ని మళ్ళీ సవరించుకున్నాడు. మళ్ళీ ఏదో కూని రాగం.

"ఏమిరోయి, మామ కూతురు ముద్దుకు గొంతులోకూడా రాగాలు పలుకుతున్నాయే" అన్నదికల్లి కళాధరుడు సిగ్గుతో తలవంచాడు. అతడి కళ్ళపై కొంచెం అరుణ కాంతి. నిజంగా తన గొంతులో ఏవో రాగాలు ఉన్నై.

అరాత్రి భోజనం పర్యవసించుతూ శ్రీనివాసమ్మ భర్తతో అన్నది

"మీ కూతురుకు ఇంగ్లీషు నేర్పితే నేర్పండి. కాని ఇంగ్లీషు ఆలాపాలు నేర్పకండి."

భగీరథమూర్తి నవ్వాడు.

"ఇంగ్లీషు నేర్పడమంటే అపరాలు నేర్పడంలాంటి. అపరాల మాటునఉన్న వాళ్ళ జీవితాన్ని కూడా నేర్పవలసి ఉంటుంది."

"అలా అయితే జూలీ లేడీ డాక్టరు కాలేదు."

"మరి ఇంకేమవుతుంది?"

"శుద్ధమైన ఇండియా పిల్ల అవుతుంది."

"అయితే జూలీని ఇండియా పిల్ల చేస్తాను."

"కళాధరుడు చూడండి అచ్చంగా భారతీయ బాలకుమారుడిలా జులపాలూ వాడుస్తూ "

"అవును వాటాలు వేసే వాడి లాగా."

"మీ జూలీ అలాంటి జులపాలున్న భారతీయ కుమారుణ్ణి చేసుకుంటే మీరేం చేస్తారు."

"మా జూలీ అలాంటివాణ్ణి ఎప్పుడూ చేసుకోదు."

"మీ జూలీ భర్తకు క్రాపు వుండాలి గదా!"

"ఇప్పుడా సంగతి ఎందుకు? ఎప్పుడూ పెళ్ళి... పెళ్ళి. ఈ ఇండియాలో 'పిల్ల'తో పాటు 'పెళ్ళి' అనే శబ్దంకూడా పుట్టుతుంది. వాన్సన్స్ భర్త గట్టిగా విసుక్కున్నాడు. శ్రీనివాసమ్మ మాట్లాడలేదు.

తల్లి తండ్రి మధ్య జరిగిన సంభాషణ అంతా జూలీ వంటగదిగోడ వారుకొని కనపడకుండా విన్నది తరువాత మెల్లగా వచ్చి బయట పచారీగోడకు ఆనుకుని ఉన్న అరుగుమీద కూర్చున్నది. పెళ్ళి అనేమాట జూలికికూడా చాలా కటువుగా తోచింది. మొన్నసే తన వీధిని వచ్చిన ఒక పెళ్ళి ఊరేగింపును చూచింది. పల్లకిలో పెళ్ళికూతురునే ఒక అడపిల్ల, పెళ్ళికొడుకు అనే ఒక మగపిల్లవాడు కూర్చొనిఉన్నారు మొఖానికి వాసికం బుగ్గన కాటుక, తలమీద పెళ్ళికొడుక్కి పెద్ద తలగుడ్డా, పిల్లకు తలటిపోసి గి తెనజుట్టు, మొఖంనిండా పసుపూ, కుంకుమా, రంగురంగులువేసిన పిందెలు, మూకుళ్ళు, పైన గుమ్మడికాయలు వ్రేలాడుతూ—అదంతా నిజంగా వాటాలవాళ్ళకు వేషాలువేసి ఊరేగించినట్లుంది జూలీమీద ఏ ఆధ్యాదనమూ లేకుండా చెమటసీళ్లు పొట్టలమీద పడేటట్టు ఊగి ఊగి డోళ్లువాయించే మంగళి వాళ్ళను చూస్తే మరీ డోకువేసింది వాళ్ళకు జులపాలు ఉన్నాయి. కళాధరుడి జులపాలులాంటివి కాకపోయినా అవి జులపాలే ఈ మాటకొస్తే తనకు మాత్రం జులపాలు లేవూ! అయినా

"నాకు సరిపడుతు దినాన్నా! నీకు?"

"నన్ను ఈ పాటలు ఏమీ చేయలేవు. నేను పాటలులేనిదేశం వెళ్లి చదువుకు వచ్చాను.

"ఆదేశంలో పాటలులేవా!

ఒకప్పుడు ఉండేవి. ఇప్పుడు లేవు ఇప్పుడు ఉన్నా ఆపాటలు ఎవరూ వినరు.

"అక్కడ పూవులూ చందమామలూ లేవా"

"పూవులున్నాయి, చందమామా ఉన్నది. అక్కడి చందమామలో జింక లేదు. వృక్షాలు కొండలు అడవులు ఉన్నాయి అక్కడి పూవుల్లో మకరందం ధానిమీద తుమ్మెదలు లేవు ఏవో ఈగలు నిరంతరం పువ్వులమీద శ్రమ చేస్తూ ఉంటవి. వాటిరెక్కల్లో ఝుంకారం లేదు. నిశ్వాసవాయువులు అటు ఇటూ వీస్తుంటే ఆరామ ప్రదేశాలన్నీ కంపించి పోతవి తుమ్మెదలు అప్పుడప్పుడు పూతోటల్నుకూడా పెళ్ళగించుకు పోతవి.

"అక్కడ ఆటలుకూడా లేవా!"

ఆటలెందుకులేవు.... మనదేశంలోని భరత వాట్యంలాంటి ఆటలులేవు. ఆ ఆటల్లో వ్యాయామం ఉంది. దేహపుష్టి ఉంది.

"నాన్నా! అవి అందంగా ఉండవన్న మాట"

"ఆ అందంలో కూడా ఏదో జీవిత సమస్య ఉంది. అక్కడ స్వప్నంలోకూడా మెలుకువ ఉంది. వాళ్లు కన్నులుతెరిచి కలలు కంటారు."

"అయితే నాన్నా! ఆకల, వనిలాంటి దన్నమాట అటువంటి కలలెందుకు? మొన్ననాకు ఒకకల వచ్చింది అది నన్ను ఎక్కడికి తీసుకువెళ్లిందో నాకే తెలియదు."

"అది తప్పుడు కలమ్మా. కల అన్న తరువాత అది మనల్ను ఎక్కడికి తీసుకు వెళుతుందో తప్పనిసరిగా తెలియాలి. పాట అలాకాదు. అదిమనను ఎక్కడికి తీసుకు వెళ్ళగూడదు.

"అయితే నీకు కళాధరుడిపాట బాగో లేదన్నమాట"

"నీకు బాగుందా!"

"నాకూ బాగో లేదులే"

"నాకు తెలుసునమ్మా ఈ పాటలు నీకు నచ్చవు"

"మరి ఆదేశంపాట వినిపించు, ఎలా ఉంటుందో చూస్తా" "ఆ పాట చాలా బాగుంటుంది" అంటూ భగీరథమూర్తి జూలీని పైపు మిషనువద్దకు తీసుకు వెళ్లాడు.

"ఇది పాడుతుంది నీకు తెలుసునా!"

"పాడుతుందా?"

"నీకు ఎన్నో పాటలు నేర్పుతుంది. ఈ పాటనివు నేర్చుకుంటూఉండు. నెమ్మదిమీద ఇంకా ఈ పాటకు ప్రక్కపాటలు పాడే వాద్యయంత్రాలు ఎన్నో తెప్పిస్తాను. అయినా అక్కడి జ్ఞానకముంచుకో జూలీ! నీవు ఏప్పుడూ పాటకు బానిసవు కాకోకు. పాట నీకు బానిస కావాలి."

తండ్రి చెప్పింది జూలీకి ఏమీ అర్థం కాలేదు. అయినా ఆ రెండు మాటలు వినడానికి చాలా బాగున్నాయి కాబట్టి జ్ఞాపకముంచుకుంది.

(ఇక్కడ రంగపతిగారింట్లో శంభుడు కళాధరుడు.) 'ఓరి నువ్వు పాట చాలా బాగా పాడుతావురా. మరి నాకు చెప్పలేదేం' అన్నాడు శంభుడు,

'నాకు మాత్రం తెలుసునా ఏమిటి?'

'అయితే ఎట్లా పాడేవు?'

''శంభూ! ఒక గమ్మత్తు' అంటూ కళాధరుడునవారుమంచంచూపించాడు

వెన్నెల్లో వాళ్ళిద్దరూ నవారుమంచం మీద పడుకున్నారు. మళ్ళీ చాలీచాలని దువ్వటి వీళ్ళను ఆ దువ్వటి వదలడం లేదు చలిఉన్నా లేకపోయినా వగలైనా, రాత్రి అయినా దువ్వటి కప్పుకొనడం వాళ్ళకు అలవాటైపోయింది అది కప్పుకుంటే ఏదో ఏకాంతంలో ఒక గుడారంలో ఉన్నట్టుంటుంది వాళ్ళకు.

కళాధరుడు ఏమిటో అంటున్నాడు. శంభుడు ఊఁ—ఊఁ అంటున్నాడు. ఒక పెద్ద ఊఁ. దానిపక్కనే రెండు చిన్న ఊఁ....ఊఁ....లు. మళ్ళీ ఒక కత్తిరింపులాంటి నవ్వు. మళ్ళీ పెద్దగా ఊఁ అని దీర్ఘం. శంభుడు వరుసగా కొన్ని ఊఁ—ఊఁలు కొట్టి ఒక్కసారి గొల్లుమని నవ్వాడు. కళాధరుడూ నవ్వాడు. ఇద్దరూ కలిసి నవ్వారు. పక్క అంతా వెదిరిపోయింది. మళ్ళీ ఇద్దరూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. ఇదంతా గుడారంలోనే.

సూర్యకాంతమ్మ మంచం పక్కగా పోతూ "ఏమిటిరా! అంతనవ్వు ఎందుకు వస్తుంది" అన్నది అంతలోకి సుభద్రమ్మకూడా వచ్చింది.

ఎమిటో తెగనవుతున్నారు పిచ్చి సన్యాసులు అన్నది సూర్యకాంతమ్మ.

నవ్వుతారు నవ్వుతారు ఒట్టు కొంగ పెధవలై పోతున్నారు" అంటూ సుభద్రమ్మ లోనికి వెళ్ళిపోయింది.

కళాధరుడు శంభుడు లండను మామయ్య-జూలీ అన్న శీర్షికమీద మాట్లాడుకుంటున్నారు.

కళాధరుడు అన్నాడు జూలీ బలే ఎరుపుగా అచ్చగా మామయ్యే."

శంభుడు అన్నాడు వాళ్ళదేం ఎరుపోయి నిలుక్కుగుడ్లు వేసుకుంటుంటే అల్లా కనిపించుకున్నారు."

"మామయ్యనుబట్టి లేనప్పుడుకూడా చూడాలి లేకా ఎంత ఎర్రగా ఉన్నాడను కున్నావ్."

"వాళ్ళేదో పూసుకుంటారు లేరా"

"జూలీ పువ్వులెక్కడ పెట్టుకుంటుందిరా"

"ముక్కుల్లోనూ, నోట్లోనూ"

"నోట్లోకూడానా!"

"కాడతోకూడాకోసి పెదానికిఅంటించుకొని తిరుగుతుందిరా అది ఫ్యాషనట"

"తొట్టుకూడా పెట్టుకోదు."

"వాళ్ళమ్మ పెడితే బయటికొచ్చి తుడిపేసుకుంటుంది.

"బయటికి వస్తుందా?"

"ఎప్పుడో వస్తుంది వచ్చినప్పుడు కోతిని చుట్టుముట్టినట్టు పిల్లలందరూ చుట్టూ మూగేస్తారు. వెంటనే లోపలికి పోతుంది."

"దాన్ని ఎవడు పెళ్ళిచేసుకు టాడో గాని....."

"దాన్ని ఎవడూ చేసుకోడు. అది లవ్వు చేస్తుందిరా "

"నిన్నెప్పుడైనా లవ్వు చేసిందిరా శంభూ!"

"ఒకరోజున నేనుబజారుకు వెళుతు లేగేటు దగ్గరకువచ్చి నిలబడి 'ఓ అబ్బాయి! ఆ గాలిపటము ఇస్తావా' అన్నది. ఓ అబ్బాయి ఏమిటీ? నేను అబ్బాయినట"

"దాన్ని నువ్వు చేసుకోరా!"

"కాదు నువ్వే చేసుకోరా."

"కాదు నువ్వే."

"కాదు నువ్వే."

"నువ్వే "

మూర్పుదేశానికి సుభద్రమ్మా. మురారి, కళాధరుడూ ఈవేళే ప్రయాణమయ్యారు. మురారిముందేవెళ్ళి స్టేషను వద్ద కూర్చున్నాడు. సూర్యకాంతమ్మ అక్కను పంపించడానికి సులోచిదాకా వెళ్ళింది రంగపతి, శంభుడు స్టేషనుదాకా వెళ్ళాడు. ఇదివరకు రైలుకు వెళ్ళాలంటే "ఊరుకు ఉత్తరదిశగా క్రోశెడు దూరంలోఉన్న తూమూరు వెళ్ళి బండి ఎక్కవలసివచ్చేది ఇప్పుడు ఊరుకుదక్షిణాన సులోచికి మూడుఫర్లాంగుదూరంలో రైలుస్టేషను పడ్డది. ఈ స్టేషను పడటానికి కూడా భగీరథమూర్తే కారణమట ఊరుకు ఎగువలకు వెళ్ళి మేదినీపురం స్టేషన్‌లో బండి ఎక్కితే వాల్తేరు వైపుకు పోయే వాళ్ళందరూ సులోచివద్ద మంచున్న వాళ్ళకుకమపించుతారు బండిలోవాళ్ళు సులోచి మీది వాళ్ళకు చేతులూపడం సులోచి మీది వాళ్ళు బండిలోవాళ్ళకు చేతులూపడం రోజూపరిపాటి. ఫలానాబాడు లెఖబాడ వెలుతున్నాడు, ఫలానాబాడు ఏలూరు వెళుతున్నాడు అని అక్కడ నిలుచున్న వారు బండి తూమూరు వెళ్ళిందాకా చెప్పుకుంటారు రైలుకట్ట ప్రక్కనే కాలవకట్టఉంది ఈ రెండు కట్టలు ఈ ఊరుకు చాలా దగ్గరలో ఉండటంవల్ల కాలవ ప్రయోజనం రైలు ప్రయోజనం ఈఊరివాళ్ళకు తెలిసినంతగా ఇంకే ఊరి వాళ్ళకూ. రేలియదు కాని గొడ్లను మళ్ళేసుకునే పిల్లలు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఎన్నో వళువులు పాపం ప్రతియేడూ ఈ రైళ్ళ క్రిందబడి చచ్చిపోతూ ఉంటవి. రైలు దగ్గరలో ఉండటంవల్ల మేదినీపుర వాసులకు రైలుకు సంబంధించిన ఎన్నో విచిత్రమైన నాగరికతలు అబ్బినై రైలు కూతవేసి చాలా దగ్గరకు వచ్చేందాకా లేవకపోవడం, రైలు వట్టాలమీదకూర్చుని దాడి, పులిజూదమూ ఆడటం, రైలు ఎక్కినవాళ్ళు పెట్టె అంతా ఖాళీగా ఉన్నా పెట్టెలో కూర్చొనకుండా ఖాళీగా ఊచలుబట్టుక నుంచొనడం, బండి పాండం ఆగకుండా దిగడం, బండి కదులుతూ ఉండగా ఎక్కడం, ఇలాంటి సభ్యతలెన్నో వాళ్ళు నేర్చుకున్నారు. ఎవరో మునలమ్మలు తప్పితనేగాని మెలుపోయినా ఎక్స్‌ప్రెస్సు పోయినా వెర్రి మొగాలు వేసుకుని ప్రయాణీకుల వంక చూడరు.

శంభుడొకమూట భుజానవేసుకున్నాడు. కళాధరుడొక వంచి తీసుకున్నాడు రంగపతి చేతిలో కట్టెఉంది. సుభద్రమ్మ మంచినీళ్ళ మరచెంబు పట్టుకుంది. లోగడ ఎప్పుడు వెళ్ళినా ఆమె తూమూరు వరకు మీవాలో వెళ్ళేది కాని మీనాలో వెళ్ళడము మోకై పోయింది. రవాణా సౌకర్యాలు ఇంటిగుమ్మంవాకా వచ్చి వెనుకటి హుందాలను వెర్రి సాంప్రదాయాలుగా చేరినై చివై. ఇదివరకు తాము రైలుకట్టనే వెళుతున్నప్పుడు లైనుకు అవలివైపున ఈ వలివైపున బొమ్మజెముడుపొదలు వచ్చికొండగుట్టలులా ఇంతెత్తున కిక్కిరిసి ఉండేవి గుబ్బలు ఎర్రగావండి పిల్లలను ఆహ్వానిస్తూఉండేవి. ఎంత చిక్కుముళ్ళ పొదలలో ఉన్నా లెక్కచేయక ముళ్ళు చేతులకు గీరుకొని రక్తం సారలివస్తున్నా సరకు చేయక గుబ్బలు కోసుకుతినేవాళ్ళు అంత పెద్ద బొమ్మజెముడు మట్టలకు ఎక్కడనుంచి పట్టిందోపమో ఆ తెల్లపురుగు ఒక్కమట్ట లేకుండా తుడుచుకు తినివేసింది. అభేద్యంగా చిక్కుకొత్తుగా రాజుసుల హస్తాల్లా పెరిగిన ఆ పొదలు ఎంత భయంకరంగా ఉండేవి. ఆ భయంలోంచి ఆ వండిన గుబ్బల్ని కొంచుకోవడంలో ఎంత సాహసముండేది! వాటి ప్రక్కనే రైలు ప్రతుల్లో తుంగమొలిచిఉండేది. వానలకు నీళ్ళు నిలిచిన చిన్నిచిన్ని మడుగుల్లో కలువపూలు, భయంలోనే సృష్టి రామణీయకం ఉంటుందన్నట్టు అరాళపుమక్కల్లా వికసించి ఉండేవి. ఇప్పుడు ఆ తుంగలేదు, ఆ కలువపూలూ లేవు. ఎందువల్ల! ఆ బొమ్మజెముఘమట్టలసారంతో అక్కడ తుంగే మొలహాలనీ ఆ తుంగ మొలిచిన చోటే ఆ కలువపూలు వికసించాలనీ, అక్కడ అలాంటి పచ్చికే దుబ్బుగిట్టాలనీ, ఏమైనా రాసాయనిక ప్రక్రియలు మనకు తెలియనివి ఈ సృష్టిలో ఉన్నవేమో! ఒక కనపడని మార్పు చట్టూ ఎన్నో కనపడుతున్న మార్పులు అల్లుకొని ఉంటవి. ఒక సభ్యతవేరును నరికివేసినతరువాత ఆ చెట్టుఒక్కటే పోదు ఆ చెట్టుమీద నివసించే పక్షులుకూడా పోతవి దానిమీద క్రింద నివసించే జీవరాశిలో మార్పు వస్తుంది వెనుక అది వ్యాపించియున్న భూమి నిర్మాణంలో మార్పువస్తుంది. తద్వారా అచ్చటిమనుష్యుని నడకలోను మార్పువస్తుంది. అంతే ఒకతర మారింది అంటాము. విశాలమైన బొమ్మజెముడు వనం రూపుమాసిపోయి నందుకు సుభద్రమ్మకు ఇంకో ఏ భావమూ కలుగకపోయినా పెద్దఆశ్చర్యం మాత్రం కలిగింది. "నాన్నా! ఈ చెట్టులూ పుట్టలూ అన్నీ పోతున్నాయి. నీకు మూలికలకు ఇబ్బంది రావడంలేదుగదా!" అన్నది.

"ఎందుకు రామ్మా! మొన్న ఒక ఆకుకోసం ఎన్ని డొంకలు గాలించవలసి వచ్చిందో" ఈమాట అని రంగపతి ఆలోచనలోపడ్డాడు. నిజంగానే ఈ మూలికలన్నీపోతే తనవైద్యం ఏమికావాలి! తనరోగులకు తనేమిసమాధానంచెప్పాలి. పాపం అవృద్ధ రంగపతి ఏమితెలుసు ఈ చెట్టుపుట్టలతో. ఈ వనమూలికలతో, ఈ మందుమాకులతో ఏమీ సంబంధంలేని డాక్టరవేషాడు దేశంలో తయారవుతున్నాడని. తనమందులమీద, తన అనుభవంమీద రంగపతికి విచ్చివ్యామోహమే గాని తనకూ తనమందులకు ఈ బొమ్మజెముడు మట్టలకూ ఏమీ పోలికలేనిపరో ఒక క్రొత్త వైద్యవిధానం ఈ దేశంలో ప్రవేశపెట్టబడతాయిందని పాపం ఆపిచ్చి రంగపతికి ఏమి తెలుసు! అతను పెట్టుబుజానవేసుకొనివెళుతున్నాడు.

స్టేషనుక వెళ్ళిన అతగాటకు బండి వచ్చింది. సుభద్రమ్మకళాధరుడు ముందు పెట్టెలో ఎక్కారు. మురారి ఎక్కడ ఎక్కాడో తెలియదు, బండి ఎక్కుతూ సుభద్రమ్మఅన్నది. "నాన్నా అనాలుగు వందలు సూరాలెడ్డికి బయానా ఇచ్చి వేసేయి. ఇళ్ళస్థలంకూడా ఈ లోగా ఎక్కడైనా మాచిది చూడు. మేము మాళు పొర్లమికి వస్తాము " "వెళ్ళి రామ్మా కళాధరుడుజాగ్రత్త" అన్నాడు రంగపతి. గార్డు పచ్చజెండా ఊపాడు. "ఆయన ఎక్కడఎక్కారో శాస్త్రచూడు నాన్నా" అన్నది సుభద్రమ్మ "గార్డు పెట్టె వెనకాల ఎక్కాడులే" అన్నాడు రంగపతి. బండి కూతవేసి బాగవదిలింది. 'మీ ప్రయాణీకులకు ఏమీ పరవాలేదులే' అన్నట్టు పెద్దపిరుదు తిప్పుకుంటూ చివరి పెట్టె కూడా వెళ్ళిపోయింది. బండి సులోచివద్ద మలుపు తిరిగిందాకా రంగపతిబండివంక కన్నార్పకుండాచూశాడు. సులోచివద్ద నందనంకొని పెద్దమ్మకు కళాధరునకు, పెదనాన్నకూ చేతులు ఊపింది కళాధరుడు వెళుతున్న బండి సూగ జూలీమేడమీదనుంచి ఊయిమీదుగా అటుకొంచలవైపుకు వెళ్ళిపోయింది. సుభద్రమ్మ వెళ్ళిపోవడంతో పోతరాజు దొడ్డిలో ఏమీసందడి లేకుండాపోయింది రెండురోజులు జూలీ కళాధరుడి పాట కోసం నిరీక్షించింది కాని ఆ దొడ్డిలో ఇప్పుడు పాటలేదు [ఇంకా ఉంది]

దౌలత్ గీతాలు

[గాలిబ్ గీతాలు తెలుగు సాహిత్యంలో కొత్తపుటలు తెరిచాయో లేదో సాహిత్య పరిశీలకులు చెప్పాలి నేమనవి, గాలిబ్‌ని, నాకు తెలిసిన జీవిత వేదాంతాన్ని కలిపి నేను వండిన గీతాలు ఇవి. దౌలత్ అంటే ఉర్దూలో అర్థం డబ్బు అంటే నాకు పేరులోనే డబ్బు ఉందన్నమాట, నిజ జీవితం మాట ఎట్లా ఉన్నా. దౌలత్ గీతాలు అనే శీర్షికకు కవితాధనంగల గీతాలు అనికూడా అర్థం చెప్పుకోవచ్చు. అర్థం ముఖ్యం జీవితంలోను, సాహిత్యంలోను

—రచయిత్రి]

2. మీనాక్షి క(వ)ధ

తకుక్కున మెరిసే మీనాక్షినిచూసి
తల్లడిల్లిపోతాడు ఓ బాటసారి (అ)బ్రహ్మచారి
లిప్‌స్టిక్‌తో తడిసిన లిప్స్‌తో ఒక్క ముద్దు కోరతాడు
ఆ ముద్దుకోసం ముల్లోకాలను త్యజిస్తానంటాడు మాయలోడు
ఉప్పొంగిపోయి ఆ పూబోడి మన్మథ బాణానికి గురిఅవుతుంది
నీరస పడిపోయిన నీరజాక్షికి గుడ్ బై చెప్తాడు ఆ కొంటెగాడు
కళంకంతో కళలేని కళ్ళతో శాకుల (లోకుల)
పోట్లతో ఇక జీవితానికి గుడ్ బై చెప్తుంది ఒకనాటి మీనాక్షి

2. అరుపచ్చని అహింస

కజ్జపెట్టి కొడ్తాడు చెట్టును కాయకోసం నరుడు
దెబ్బతిని కాయనిస్తుంది కోపంలేని చెట్టు
ఆ కాయ తిని పారేస్తాడు విత్తులు నేలపై
పారేసిన విత్తులోంచి మొలక లేస్తుంది
చూస్తుండగానే, తన విశాల బాహువులు చాచి
దగాపడిన తమ్ముళ్ళకు నీడ నిస్తుంది.

3. పోస్టుమార్టం

కోలాహలం విని తోసుకొనిపోయాను లోనికి
హాలాహలం తిని చచ్చిపోయాడట ఫేలైనందుకు ఫీలై,
దూసుకొని వచ్చింది వార్త.
పరీక్ష తప్పినవాణ్ణి పరీక్షించడానికి తీసుకెళ్ళారు.

4. మాయ

రైలుపెట్టెలో చూపులు
రైలు స్టేషన్‌లో కాంబూలాలు
ఈ మార్కెట్‌లో పెళ్ళి, వచ్చే మార్కెట్‌లో పిల్ల
ఆ పిల్లకోసం కావాలి ఆయా
ఆ ఆయా కోసం కావాలి రూపాయ
రూపాయకోసం చేయాలి గడియకోమాయ,

5. మధ్య తరగతి

ఆఫీస్‌లో తండ్రి శవం
మనస్సులో డబ్బులేని భయం.
ధనం లేనిదే నడవదు శవం
వదరా భాయీ వజాన్ ఇంటికి.

6. సిస్టరూ-ట్రాన్సిస్టరూ

మ్యూజియమ్ చూడాలని వెళ్ళాను సిస్టరుతో వోపారి
మ్యూజిక్ వినిపించింది లైట్‌గా వో బొమ్మ దగ్గర, ఈ
మ్యూజిక్ కనిపెట్టాలని దగ్గరగా వెళ్ళాను.
కా పక్కగా పోయింది వో అమ్మాయి ట్రాన్సిస్టర్‌తో.

7. చక్రభ్రమణం

తల్లికి పిల్లపై ప్రేమ, ఆ
పిల్లకు ప్రియునిపై ప్రేమ, ఆ
ప్రియునికి మరొకరి సతిపై ప్రేమ, ఆ
సతికి మరొకరి పతిపై .

8. పేదవాడూ-పెద్దవాడూ

రెక్క ఆడితే డొక్క ఆడుతుంది పేదవారికి
డొక్క మాత్రమే ఆడుతుంది పెద్దవానికి
రెక్కే ఆడుతుంది ఒక్కొక్కసారి పేదవానికి
డొక్కకూడ ఆడదు ఒక్కొక్కసారి పెద్దవారికి అశీర్తి చేసి.

9. ఆఫీసు శ్రీకృష్ణుడు

నోటిలో ముద్ద
చేతిలో కొర్కా
వాటీపై కళ్ళు
మనస్సులో బస్సు
ఆఫీసులో 'లేట్ కమర్' విదురు.

10. ఇద్దరు వనితలు

వాలన్ తిరా తెచ్చింది కీర్తి అకాశంలో ఎగిరి
క్రిస్టిన్ కీలర్ తెచ్చింది అపకీర్తి కామిక రైమై
ఇద్దరూ వనితలే చరిత్రల్లో ఎక్కినవారే
ఇద్దరికీ ఆట్టే తేడాలేదు కోరికల తీవ్రతలో.

—దౌలత్ బేగం

నీలినీడలు

(8 వ పేజీతరువాయి)

తల్లి తప్ప ఎవరూ లేరు ఏవిటో వాళ్ల దంతా ఒక జోళ్ళ" అని

"ఏమిటమ్మా అది" అంటూ పుత్సుకతని ప్రకటించాను

"అదా ఏదుంది. లతణంగా విద్యేయ్యే దాకా చదివించి ఒక్కగా నొక్క పిల్ల అని మంచి సంబంధం చూసి పెళ్ళి చేశారట. అప్పటికే వాళ్ళ కాన్నగారు వున్నారుటలే శారద భర్తకూడా విద్యేయ్యే పాసయ్యాడట పైగా పాతికెకరాల మాగాణీ గొడ్డూ గోదా వున్నయ్‌ట " అని కొంచెం పేపు ఆపి "అదంతా అదుకనే తాగలేక పోయినా. పిల్ల భవిష్యత్తు కోసమని ఐదు వేలు కట్నం మిచ్చి పెళ్ళి చేశారట." అన్నది అమ్మ నాకళ్ళల్లోకి చూస్తూ.

భోజనం పూర్తి చేసి లేచాను

హాల్లో కోచ్చేసరికి నిర్మల ఎవరితోనో మాట్లాడుతున్నది నన్ను చూసి ఆ నూతన వ్యక్తి లేచి నిలబడింది. ఎవరన్నట్లు నిర్మలవైపు చూడటంతో చెప్పింది" శారదగారి తల్లి. పీకోసమే వచ్చారు" అని.

ఎందుకో అర్థం కాలేదు నాకు.

"మీరా ఏవిటిలా వచ్చారు" అంటూ అమ్మకూడా అక్కడికి చేరింది.

"అమ్మాయి కి జ్వరం తీవ్రంగా వుందండి ఏవో పిచ్చి చూపులు చూస్తున్నది డాక్టర్ని పిలుచుకు రావాలన్నా ఎవరూ మగదిక్కు లేరు. అందుకని...." అని సంకోచంగా అర్థోక్తిలో ఆపేసింది. నన్ను చూస్తూ.

ఆమె కంఠంలో ధ్వనించిన ఆవేదనకు నేను జాలపడ్డాను. "పదండి నే వెళ్ళొస్తాను" అంటూ షర్ట్ తీసుకుని బయల్దేరాను.

"వస్తానండి" అని ఆడ అమ్మ దగ్గలు శలవు తీసుకుని నన్నునుసరించింది

"అదికాదే నిర్మలా. వారొచ్చి ఎంతసేపయిందో యేమో లోపలికొచ్చి మాతో చెప్పవేమే" అంటూ అమ్మ నిర్మలను మందలించటం వెళ్తున్నవాటు నన్నుగా వినిపిస్తున్నది.

డాక్టర్ని తీసుకుని శారద వాళ్ళింటికి చేరుకున్నాను. జ్వర తీవ్రతతో పిచ్చిగా చూస్తున్నది శారద. ఇంజెక్షనిచ్చి వెళ్ళిపోయాడు డాక్టరు" ఫర్వాలేదు. తెల్లవారే సరికి తగ్గిపోతుందని కొద్ది సేపు కూర్చుని శారద తల్లికి ధైర్యం చెప్పి వచ్చేశాను నేనుకూడా.

మధ్యాహ్నం పుదయం నేవెళ్ళేసరికి పేపర్ చూస్తున్నది శారద నన్నుచూసి. "రండి" అంటూ లేవటానికి ప్రయత్నించింది

"ఫర్వాలేదు. పడుకోండి" అంటూ నేనూ కుర్చీలో కూర్చున్నాను.

"రాత్రి మీకు చాలా శ్రమ యిచ్చినట ఏంచేశారోనండి ఒక్కసారిగా జ్వరం హెచ్చిపోయింది"

"అదా శ్రమ యేముందిలెండి. ఇదీ ఒక పువ్వుకారమేగా?" యథాలాపంగా అని పేపర్ తీసుకున్నాను.

"బలేవారేవే నమయానికి మీరూ లేకపోతే మా అమ్మ కెంపేలుపడిపోయేది "

మొహమాటమంటే గిట్టదువాకు. ఆ సంకోచమణిని అక్కడితో తుంచేయాలని "అదిసరే, పెద్దచేరే చూశారా యీ పూట?" అన్నాను.

"కార్డల్‌లోనే వుందిలెండి." అని "నిర్మలని స్కూలు కెళ్ళేటప్పుడు రమ్మని చెప్తారా, లీవ్ అప్లికేషన్ వంపాలి" అన్నది.

"అలాగే.... వస్తానండి. సాయంత్రం మళ్ళీ వస్తాను " అంటూ వచ్చేశాను.

ఆ సాయంత్రానికి శారద యింకా వుత్సాహంగా కనిపించింది.

"రండి మీకోసమే ఎదురుచూస్తున్నానం"టూ ఆహ్వానించింది నేవెళ్ళగానే ఆమె ఆరోగ్యాన్ని గురించి పరామర్శించే లోగానే, కాఫీలు తెచ్చింది వాళ్ళమ్మ.

"అయితే రేపే స్కూలుకు అటెండవుతారన్న మాట. పోనీ యింకో రెండు రోజులు రెస్టు తీసుకోకూడూ" అన్నాను కాఫీ సిప్ చేస్తూ.

"ఎందుకుకండి మామూలు మనిషైపోతిని గదా మీదయవలన అన్న దామె కాఫీ కప్పు క్రింద పెడుతూ.

"ఎంతమాట, వాడయేముందండి" అని "మీరు స్కూల్లో చేరి ఎన్నేళ్ళయిందండి" అని ప్రశ్నించాను.

"ఎన్నోవేళ్లా, క్రితం సంవత్సరమేనేను విద్యార్థి పూర్తిచేసింది. నా ఫస్ట్ అపాయింట్ మెంటు యీ స్కూల్లోనే"

వేసింకేదో అడుగుదామను కొనే లోగా ఆవిడే అంది, "అలాతోటలో కూర్చుని మాట్లాడుకోవచ్చు, రండి" అని

మౌనంగా ఆమెనుమరించాను. ఇద్దరం వెళ్ళి సన్నజాజి వందిరిముందు గడ్డిలో కూర్చున్నాం కొంచెం సేపయిన తర్వాత మొదలెట్టిందామె.

"నాకథను వినాలనివుందన్నారుకాని నొకరికి చెప్పుకోతగింది కాదది అయినా మీరెంతో ఆప్యాయతతో, పానుభూతితో అడిగారు కనుక చెప్పుకోవాలనిపించింది. నాకూ వొక అన్నయ్యవుంటే నాదారను తెలుసుకోవటానికి తహతహ లాడడా అనిపించే మీకు చెప్తాన్నాను

ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాను. తలవంచుకుని గడ్డిపోచను మునివేటకొరుకుతున్నదామె నాకేం మాట్లాడాలో తెలియలేదు. ఒక్క క్షణమాగి అన్నా

ఈవారం గ్రహబలం

24-11-1963 మొదలు 30-11-1963 వరకు

గ్రహస్థితి

మీనంలో రాహువు. వృశ్చికంలో రవి, బుధులు వృశ్చిక ధనుస్సులలో శుక్ర కుజులు. ధనుస్సులో కేతువు, మకరంలో శని. మీనంలో వక్రి గురువు. కుంభ, మీన, మేష వృషభాలలో చంద్రుడు

మేషం

(అశ్విని; భరణి, కృత్తిక, 1)

మీరు తినే ఆలోచనలు, నడతకు సంబంధముండదు. గాలిమేడలు కడతారు. చివరికి విసుగుపుట్టి ఊరుకుంటారు ఎవరితోను మాట్లాడాలని ఉండదు. ఏకాంత వాసం కోరుతారు. దైవచింతన వైరాగ్యం పెరుగుతుంది. గర్భశోకం మందు నలత చేస్తుంది. మీరు ఒకరి వ్యవహారాలలో కలుగ చేసుకోకపోయిన మిమ్ము లను భయటకు లాగడానికి కొందరు ఆలోచిస్తారు. బంధువులనుండి అశుభ వార్తలు వింటారు. విద్యా వ్యాసంగాలకు ఆటంకాలు వచ్చును. అధికారులను చూచే ప్రవృత్తి ప్రస్తుతంలో పెట్టుకోండి. వృత్తి వ్యాపారాలలో శ్రమపడడమేకాని, ఫలితం తృప్తిగా ఉండదు. వస్తునష్టం. ధనవ్యయం కల్గుతుంది కుటుంబ విషయాలుకూడా అశాంతి కల్గించును, కుజునికి జపశాంతులు చేయించుకుంటే కొంత మేలుకలుతుంది ఉద్యోగం జాగ్రత్తగా చేసుకోవాలి. వార ప్రారంభంలో కొద్ది వంతోపము వుంటుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి మృగశిర 1,2)

స్త్రీరాశికి సంబంధించిన లాభాదేవీలు, ప్రిశ్రార్జితమునకుసంబంధించిన నిర్ణయాలకు గ్రహబలం బాగుంది. ధైర్యంతో ముందుకు పోగల్గుతారు. సంఘ రాజకీయాలలో సాయకత్వం వహించే ప్రయత్నాలు చేస్తారు. అందుకు కార్యకర్తల మద్దతు ఉంటుంది. విద్యావ్యాసంగాలలో ఆసక్తి పెరుగుతుంది. మీతో పది మంది అనుచరులుంటారు. పాడి పంటలు తృప్తిగా ఉంటాయి. అధికారుల ఆదరాభిమానాలు పొందుతారు. యంత్రములు, వాహనములవల్ల లాభిస్తుంది వార ప్రారంభంలో ఒక ముఖ్యమైన కార్యం పూర్తి అవుతుంది. ధనవ్యయం ఎక్కువగా ఉన్నా సమయానుకూలంగా డబ్బు చేతికందుతూ ఉంటుంది. దాని వాయి. పేరు ప్రతిష్ఠలకు దాన ధర్మాలు చేస్తారు. శుభకార్యాలోచనలు సుముఖంగా కలసి వస్తాయి. వారాంత మందు ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోండి.

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

మీ ప్రయత్నాలు జయప్రదంగా సాగుతాయి. వ్యవహారాలలో పట్టుదల పెరుగుతుంది శత్రువులను తలఎత్తకుండా చేయగల్గుతారు విద్యా వ్యాసంగాలలోను, గ్రంథ రచనలలోను ఆసక్తి పెరుగుతుంది సన్మానగౌరవ, లభిస్తుంది. దాయాదులతోను, భాగస్వామ్యులతోను మనస్పర్థలు రావచ్చు, ఆదాయం పెరిగే అవకాశాలు కన్పించవు ఖర్చులు తగ్గించలేరు. మీ మాటకు పెద్దలు గౌరవిస్తారు, పుణ్యక్షేత్ర దర్శనమునకు ప్రయాణాలు చేస్తారు. ఇరుగు పొరుగు వారి కష్టసుఖాలలో పాల్గొంటారు. వారి కొరకు శరీర శ్రమ కాకుండా అవసరమైన ధన సహాయంకూడా చేస్తారు. అధికారుల మన్ననలు పొందుతారు. సంఘ, సమావేశాలలో పాల్గొని చర్చలు జరుపుతారు. కుటుంబంలో శుభకార్యం గురించిన ఆలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు రాబడి మాత ఎలాఉన్నా ఖర్చులుబడి మాత్రం జాగుంటుంది. ఉద్యోగం చక్కగా సమర్థించుకుంటారు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

శరీర అనారోగ్యం, బలహీనతవల్ల దైనందినక కార్యకలాపాలలో పాలు మాలిక పర్యవసిస్తుంది. దైవప్రపత్తివల్ల మీ తోడునీడగా మీ పనులు చేసిపెట్టే సహాయులు, దొరుకుతారు. నౌకర్లను పెంచుతారు ఖర్చులను ఏదోవిధంగా సర్దుకుంటారు కాని అనవసరపు ఖర్చులు తగ్గించే మార్గం ఆలోచించండి శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి సాధించ కల్గుతారు. గ్రంథపఠన, అచ్చువేయించే పనులు పూర్తి చేస్తారు. వారాంతమందు ప్రయాణాలు చేస్తారు. వ్యవసాయపు పనుల తృప్తిగా సాగుతాయి. కుటుంబ విషయాలలో కొద్దిగా విసుగుదల చెందుతారు. ఎవరు ఏమన్నా నిదానించడం మంచిది. కంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి సాక్షి సంతకాలు, హామీలుండడం ప్రస్తుతంలో తగదు బంధుమిత్రుల శాంతి ఎక్కువగా ఉంటుంది వృత్తి వ్యాపారాలలో స్థిమితం ఏర్పడుతుంది. ఉద్యోగం మర్యాదగా సదిచిపోతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీకు శని అనుకూలుడు. అందువల్ల వివాదాలలో జయం పొందుతారు కోర్టు కచ్చేరీ వ్యవహారాలు అనుకూలించును. ఇతరులు మీ స్వంత విషయాలలో కలుగ చేసుకోవడంవల్ల అప్పుడప్పుడు చిరాకు పడతారు మాటలలో తొందరపాటు పనికిరాదు. బంధువులవల్ల నష్టపడే అవకాశాలున్నవి. అందువల్ల ఎవరి బాధ్యతలు వైన కెటుకోకుండా స్వంత పనులు చూచుకొనుట మంచిది. నూతన కాంట్రాక్టు పనులు సంపాదించుకుంటారు అధికారుల సహాయముంటుంది. ఆరోగ్య లోగడ కంటే బాగుంటుంది. ఖర్చులకు తాత్కాలికముగా అప్పులు చేయవలసి ఉంటుంది సాంకేతిక విద్య, గుణము అభివృద్ధి పాధించకల్గుతారు. కమీషన్ బేరాలు తృప్తిగా సాగుతవి వార ప్రారంభంలో బంధులలోను సమావేశాలలోను పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు 80వ సంతోషవార్త అందుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

మీరు దైనందిన కార్యక్రమాలను ఉత్సాహంగా పూర్తి చేయకల్గుతారు దూర బంధువులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు తప్పవలసి ఉంటుంది, ఎదుటివారికి చనువు ఇవ్వకుండా జెట్టుగా మాట్లాడి పనులు జరిపించుకుంటారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుటకు నౌకర్లను పెంచుతారు. నూతన ప్రయత్నాలకు అవకాశాలు కన్పించును. సంఘ రాజకీయాలలో పదవులు సంపాదించుటకు గ్రహబలం అనుకూలంగా ఉంది స్థిరాస్తి, ఇళ్లకిరాయిలవల్ల లాభపడతారు. పెజ్జన సాంగత్యం. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీకు కావలసిన ఆస్తులకు అభివృద్ధి కల్గుతుంది. కుటుంబంలో లోగడ ఉన్న చికాకులు తొలగి ఆనందం కలుగుతుంది ఆర్థిక ఇబ్బందులుండవు. అనవసరపు ఖర్చులు చేస్తారు వృత్తి వ్యాపారాలు యథాతథంగా సాగిపోతాయి. ఉద్యోగ బాధ్యతలు పెరుగును.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఏది తలపెట్టినా ఏవని చేసినా పేరు ప్రతిష్ఠలకు ప్రాధాన్యత ఇస్తారు. స్వంత పనులతోబాటు ఇతరులకు సహాయపడే వ్యవహారాలయందు శ్రద్ధ ఎక్కువ తీసుకుంటారు. పలుకుబడికల వ్యక్తులతో సంప్రతింపులు జరుపుతారు. ఇన్సూరెన్సు, కమీషన్ బేరాలు లాభించును. కాంట్రాక్టు పనులు సంపాదిస్తారు. ఆలోచనలు ఎక్కువగా చేయడంవల్ల ఉష్ణాధిక్యం చేయవచ్చు బంధుమిత్రుల శుభ సంతోష కార్యాలలో పాలుగా కేటుకుంటారు. బయటనుండి రావలసిన డబ్బును గురించి నిష్ఠురంగా మాట్లాడవలసి ఉంటుంది. ఖర్చులు పెరుగును. కుటుంబంలో ఒకరినొకరు అర్థం చేసుకొని ఆనందంగా గడుపుకుంటారు. అప్పులు ఇచ్చుకుంటారు. పాడి పంటలు తృప్తిగా ఉండును. విద్యా వ్యాసంగాలలో అభివృద్ధి సాధించ కల్గుతారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోతాయి. ఉద్యోగంలో లాభ సూచనలున్నవి.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ జేష్ఠ)

మీరు శాలాన్ని గ్రహించి మీ మాటాన్ని మీరు కాలక్షేపం చేసుకుంటున్నా కొందరువ్యక్తులు ఉండనీయరు మీ వలపోలు తీసుకున్నట్లు నటిస్తూ మీ చేత పనులు చేయించుకుంటారు. వారి అవసరం తీరడంతో వారి దోవను వారు తప్పుకుంటూ నిందలు వేస్తారు. సాధ్యమైనంతవరకు సాంఘిక రాజకీయాలలో జోక్యం కలుగచేసుకోకుండా ఉండడం మంచిది స్వంత పనులు శ్రద్ధగా చేసుకుంటారు. ఆదాయవృద్ధి కృషి ఫలిస్తుంది మామూలు ఆదాయంకాకుండా ఇతర విధమైన సంపాదనకు అవకాశాలు కన్పించును. పెట్టుబడులు పెంచుతారు. కాంట్రాక్టు పనులయందు ఉత్సాహం పెరుగుతుంది. ప్రయాణాలు సాగవు. మనసులో ఉన్న ఆలోచనలు ఇతరులకు తెలియనీయకండి. ప్రతిది గుట్టుగా ఉంచుకోవడం మంచిది. కుటుంబ ఆనందం పొందుతారు, వృత్తి వ్యాపారాలు అంచనా ప్రకారం సాగుతవి. ఉద్యోగంలో పైమెట్టుకు పోయే కృషి చేస్తారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు ముఖ్యంగా ఆరోగ్యవిషయంలో జాగ్రత్త తీసుకోండి, సాధ్యమైనంతవరకు, బంధుమిత్రుల గృహాలలో భోజన ఫలహారాలు చేయడం మంచిది కాదు. మీతో తిరిగేవారే మీకు శత్రువులవుతారు ఆదాయం మామూలుగా ఉంటుంది. ఋణాలు ఇవ్వడం అలవాటు పెట్టుకోకండి. అంత్య నిష్ఠూర్యం కంటే ఆది నిష్ఠూర్యం మేలు, అప్పులిచ్చిన డబ్బు తిరిగి చేతికిరాదు. వ్యవసాయపు పనులు అనుకూలంగా సాగుతవి. ప్రయాణాలు చేయడం మంచిదికాదు నిందలు రాకుండా జాగ్రత్త పడండి పిల్లలను గురించిన ఆందోళన కల్గుతుంది స్కెల్యులేషన్ వంటి ఆశలకు సమయం కాదు కోర్టు కచ్చేరీలలో సాక్ష్యం ఇవ్వవలసి ఉంటుంది ఒక స్నేహితుని కాపాడడానికి ఇష్టంలేకపోయినా అబద్ధంచెప్పవలసి ఉంటుంది. పై అధికారుల చిక్కులలో మీరు ఇరుక్కోకుండా జాగ్రత్త పడండి. వ్యాపారంలో పోటీలు ఎదుర్కొనవలసి ఉంటుంది. ఉద్యోగంలో సహోదరులను నమ్మి రహస్యపు కాగితాలు చూపించకండి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

పనులు జరుగుతూ ఉన్నా ఇతరులు మిమ్ములను గురించి ఏమనుకుంటున్నారో అన్న అనుమానాలు పడుతూ ఉంటారు. దైవచింతన పెరుగుతుంది. వైరాగ్యం విసుగుదల కల్గుతూ ఉంటుంది ఎదుటివారి మాటను కాదనలేక మీకు సంబంధంలేని పనులలో కలుగచేసుకోవలసి ఉంటుంది శ్రమ త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. బంధుమిత్రులను తృప్తి పరచడానికి దండుగ ఖర్చులు చేస్తారు కుటుంబ ఖర్చులకు చేతిలో డబ్బుచాలదని బాధపడతారు. ఏది అవసరమో ఏది అనవసరమో ఆలోచించు. వ్యవహార సమస్యలు మధ్యవర్తుల సహాయంతో రాజీ మార్గానికి వచ్చును. సాంకేతిక, విద్యయందు ఆసక్తి పెరుగుతుంది మీ అశ్రద్ధవల్ల కుటుంబంలో వారివల్ల నిష్ఠూర్యాలు వస్తాయి. అధికారులను మంచిచేసుకుని ఉపకారాలు పొందుతారు, వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోవును. ఉద్యోగ సమస్యలు తీరిపోవును.

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

మీ పనుల నిర్వహణ జరుగుతూ గౌరవంగా ఉన్నా. కారణ లేని అనుమానాలతో మనసు పాడుచేసుకుంటారు ఆస్తుల ప్రోత్సాహంతో మీలో దాగి ఉన్న శక్తి తెలుసుకుంటారు. ఇంజనీరింగు, పోలీసుశాఖకు సంబంధించిన వారికి ప్రమోషన్లు, అభివృద్ధి కన్పిస్తుంది. గృహ భూవనతుల అభివృద్ధికి గ్రహబలం బాగుంది వ్యవసాయపు పనులు చురుకుగా సాగుతవి. శాంట్రాక్టు పనులకు అధికారుల సహాయముంటుంది. మాట చమత్కారంతో కావలసిన పనులు చెరనేర్చుకుంటారు. మీ అవసరాలకు డబ్బు అమరుతుంది. ఇతరులకు సహాయం చేయకల్గుతారు. సంఘ సమావేశాలలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబంలో ఆనందం ఉంటుంది. తోటివారి జనకులు అమరుతవి. ఆకస్మాత్తుగా భాగ్యవర్గ బంధువుల కాక ఆశ్చర్యం కల్గించును, వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంలో గౌరవంతోపాటు, అనుకొని పనులు జరిపించును.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

వార ప్రారంభంలో కొద్ది శ్రమ, కాళ్ళాయాస్యంకనిపించినా, అది క్రమంగా సర్దుకుని చివరకు అనుకూల మార్గానికి వచ్చును. దానితో ఉత్సాహం, జీవితంలో నిలకడ కల్గుతుందనే నమ్మకం కల్గుతుంది. కోర్టు కచ్చేరీ వివాదాలలో దైర్యంతో ఎదుటివారిని లొంగతీయ కల్గుతారు. మీ ప్రతిపాదనలు మనసు మార్చుకుని అభివృద్ధికానికి వస్తారు. పుణ్యక్షేత్ర దర్శనాలు జరుగుతాయి. సత్సంగ సాంగత్యం లభిస్తుంది. వకీళ్లకు, విద్యుత్శాఖయందు సంబంధము కలవారికి క్షేత్రమైన అనుకూలతలుకల్గు అవకాశాలు కన్పించును. పాడిపంటలు అభివృద్ధిగా ఉంటాయి. ఆదాయం స్వల్పంగా ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. మీరు ఇవ్వవలసిన వారివల్ల బాధలుండవు. ఆరోగ్యాలు బాగుంటాయి. ప్రయాణాలు సాగవు. అధికారులు మీ మాటను గౌరవిస్తారు. వృత్తి వ్యాపారాలలో శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. ఉద్యోగంలో ఆశలు కల్పించేవారుంటారు.

మీ ప్రశ్నకు జవాబు

కో. రు. (చిలకలగుడ) మీరు పుట్టినది శాద్రమానశ్రీ వికృతి సంవత్సర ఫాల్గుణ మాఘ శుద్ధ పాడ్యమి (జనన కాల విదియ) గురువారం ఉత్తరాభాద్ర నక్షత్రం ద్వితియపాదం.

సూ. న. రా. (పెద్దలజ్మాపురం) శ్రమపడి మెడిసన్‌లో సీటు సంపాదిస్తారు.

గ.స్టా.కృ.భా.రా (వైరా) మీ వివాహముకు అభ్యంతరములు కల్గును.

ఎ.సి.నా మూ (గుమ్మడాపురం) కొంచెం ఆలస్యంగా ప్రాప్తమవుతుంది

కొ.నా(కొత్తాపల్లి) 1965 లో స్థిరమైన ఉద్యోగం తరువాత వివాహం జరుగుతుంది.

పూ.వం.రా(తాండూరు)మీ 22వయసులో పెర్మనెంటు ఉద్యోగం లభిస్తుంది.

వా.మీ.మ.హు(పుల్లిబావిడి) మీరు అప్పు ఇచ్చిన సైకం జనవరిలో చేతికందుతుంది 1965 లో స్వంత వ్యాపారం మొదలు.

వా.వి.పూ.చం.రా (తూములూరు) వ్యాపారంలో లాభిస్తుంది. కాని ప్రారంభించుటకు ఇంకా కొంత కాలము పడుతుంది.

డా. వ.ల.రా (బందరు) ఫిబ్రవరి నుండి మీ ప్రాప్తిను అభివృద్ధి చెంది ఆనందం పొందుతారు.

సూకు (సీతాఫల్ మండి) మూడు మాసములలో సంతోష సూచనలు కన్పించును. అభరు సంతోషం మొగ సంతోషం.

శ్రీ.వె సీ (ఇల్లింద) ఉద్యోగ ప్రయత్నం ఫిబ్రవరి లోపల ఫలించును ప్రేమ కలహం ఫలించదు.

బ.సీ.రా.రె(రైతు నగరం) మీకు 1966 నుంచి మంచిరోజులు ప్రారంభమవుతాయి.

గం.రా.కి రా (ఆరెగూడెం)మీకు మాఘ మాసము నాటికి పూర్తి ఆరోగ్యం లభిస్తుంది.

చె.వెం.సు (గుంటూరు) ప్రమోషన్ 29 వయసులో లభిస్తుంది.ఫిబ్రవరికి కొంత వరకు ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయి.

బొ.వెం.కృ.మో.రా (సమ్మనగిరిపేట) మీ అదృష్ట సంఖ్య 5 టిక్కట్టు నెంబరు మొత్తముకూడితే అయిదు వచ్చేటట్టు చూడండి, కాని మీ శ్రమ వృథా అని కనపడుతోంది.

కా. పా. సా. రా (మలకపేట కాలనీ) పరీక్షయందు జయముకల్గుతుంది. 34 లో ప్రమోషన్, స్థానచలనం కల్గుతుంది. 35 లో స్వగృహం.

వి. వై. రా (హైదరాబాదు) పైచదువు సాగుతుంది. 1965 లో వివాహంతో పాటు ప్రమోషన్.

నిం వీ.భ (పత్తికొండ)మార్చినాటికి మీకు న్యాయము చేకూరుతుంది.

కె.రుమాళ్లు (నరూరు నగరం) ఆయుస్సు 67 సం॥ రము. విద్య సామాన్యంగా ఉంటుంది. గవర్నమెంటు నౌకరి.

జానకిపతి (నరూరు నగరం) ఆయుర్దాయం 71సంవత్సరాలు.గొప్పవిద్యవచ్చును విద్యా శాఖలో ఉద్యోగం. రాజయోగములున్నవి.

గంగాధరరావు (నరూరునగరం) ఆయుర్దాయం, 75 సం॥లు. రాజకీయములకు 1965 కాగుంది. గెలుపు పొందుతారు.

సమాబాయి (సరూరునగరం) విద్య సామాన్యం భర్త ఇంజనీరింగుకు సంబంధించి ఉండును. 19 వయస్సులో వివాహం.

పం.రా (కోహిర్) వివాహం 24 వయసులో.ఉద్యోగం నాల్గు మాసములలో దొరుకును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేది	....	....	....	....	....
విలాసము	....	....	....	....	....

"సమస్యా పూరణ పురాణం"

మన దేశంలో చాలా సమస్యలలాగే భాషా సమస్యకూడా చాలా జిడ్డు సమస్య. ఇది రెండు మూడు దృక్కోణాలలో మిను మిక్కిలి ప్రధానమైంది. మొదటిది జాతీయ సమైక్యత. జాతీయ సమైక్యత అనేది నినాదాలతో సాధింపబడేది కాదు. దానిలో భాషా సమస్య కూడా చిక్కుకోవడం మన దేశం యొక్క దురదృష్టమనే అనుకోవాలి. మన దేశంలో సమస్యగా తయారైన ప్రతి విషయానికి రాజకీయవాదులే కారణమని అనుకోవాల్సి రావడం దౌర్భాగ్యమైనాయథార్థం. జాతి క్షేమానికి విపత్కరమైన అంశాలైనా సరే వాటిని ఉపయోగించుకొని వాళ్ళ మార్గాల దూరాలను తగ్గించుకోడానికి వాళ్ళు-వెనుదీయడం లేదు. ఇతర దేశాలలో సిద్ధాంతాలూ పాలసీలు రాజకీయాల ప్రాణమైయుండగా, మన దేశంలో రాజకీయాలకు "దగ్గరిదారులే" అవి జాతి క్షేమానికి ఎంత బలిపీఠాలైనా సరే. ఆయువు పట్టు అవుతున్నాయి అన్ని విషయాలలో, సంగ్రహంగామన దేశంలో రాజకీయాలంటే-శ్రుతిమించిన స్వార్థం. పరాకాష్ఠనందుకొన్న పరద్వేషం, ఆత్మవంచన మొదలాసాలా ఎత్తులూ, ఈ రాజకీయాలకు గురికాని రంగమే లేదు. ప్రతి కుటుంబంలో భార్యాభర్తల మధ్య రాజకీయాలూ. మిత్రుల మధ్య, మత స్వాముల మధ్య, సాహిత్యంలో, కవిత్వంలో, సంగీతంలో, ఎక్కడ చూచినా రాజకీయాల మౌసల పర్వమే ఎక్కడ చూచినా "వారు మారుగురు, మేము ఐదుగురమే", ఇద్దరు ఒక మతానికో కులానికో సంబంధించిన వాళ్ళంటే వేరే మతానికీ కులానికీ సంబంధించిన వానికి నష్టం కల్గిస్తారు కాని మళ్ళీ వాళ్ళల్లో వాళ్ళు కూడ ఏకమత్యంగా ఉండలేరు.

కాఫీ పొడ్డు మొదలు కొనికర్మయోగం వరకూ మనదేశం రాజకీయుడు మాట్లాడ (లేని అంశమే ఉండదు. ఇతర దేశాలలో రాజకీయవాదులు ప్రతిపజాలవారు కూడా కొన్నిరంగాలు నిర్దిష్టంగా పర్యరుచుకొని, ఆ విషయంలో నిపుణులౌతారు. ఒకరి రంగంలో మరొకరు మాట్లాడరు. వారి వారి రంగంలో మాత్రం పేర్కొన దగిన ప్రామాణికులౌతారు. మన దేశంలో రాజకీయవాదులేని విభాగమే లేదు. దేవాదాయ శాఖామంత్రి, సంస్కృతి మంత్రి, రక్షణ మంత్రి, మిత్రరాజ్య వర్తినిధి, పరిశ్రమల మంత్రి, ఆర్థికమంత్రి హోంమంత్రి, రైల్వేమంత్రి, ఎలక్ట్రిక్ గిల్టుజైర్డన్ ఎవరు ఏదయినా కావచ్చు. విశ్వవిద్యాలయ, ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లను, సాహిత్య సంగీత విద్వాంసులను సమావేశ పరిచి అప్పుడప్పుడు వాళ్ళకు పాఠాలను చెప్పడం చూడ (విన) ముచ్చటగా ఉంటుంది.

అలాగ జాతీయైక్యతకే ప్రమాదంగా పరిణమించిన భాషా సమస్యకూడా కుల మతాది సమస్యలతోపాటు రాజకీయవాదులు సృష్టించిందే, వాళ్ళు అనుగ్రహించిందే అని స్పష్టంగా చెప్పుకొవచ్చు. దీన్ని మనం రాజకీయ చైతన్యంగా భావించుకొని తృప్తి పడుతున్నాం. ఈ భాషా వైవిధ్యం మన దేశంలో అనాది నుండీ వస్తున్నదే ప్రజలలో ఐక్యమత్యానికి భాషావైవిధ్యం ప్రమాదకరమైనట్లు చరిత్రలో మన దేశంలో ఎన్నడూ లేదు, ఆ వ్యాయమేమంటే ఆ చరిత్రలో ఆ పాతకాలంలో కూడా మనమివ్వడు దీన్ని అన్వయించుకొని ఇప్పుడు ఇతర భాషల వారిని ద్వేషిస్తున్నాం. పూర్వం తమిళ గాయకుడు కర్నాట సంగీతంలో తెలుగు పాటను హాయిగా పాడుకొనేవాడు ఇప్పుడు మనం వాణ్ణి పట్టుకొని లేని "మీ శాత మా భాషలో పాడినాడు చూచావా మా దెబ్బ" అంటున్నాం. అదేదో "మా దెబ్బ" ఐనట్లు. మళ్ళీ కర్నాట సంగీతం ఊపెత్తం మనకుపయోగించేత వరకే పేర్కొనాలి కదా!

మా శాతను మీ శాత గొప్పవాడను కొని చేశాడట పూజ! అయితే నివునన్ను తిట్టడం దేనికి? వాళ్లో ఏమన్నా గొప్ప తనముంటే, నీకు బుద్ధివుడితే పూజించు లేకపోతే మానేయి నీ మనస్తృప్తిగా నీ కెలా బ్రతకాలని ఉంటే, అలాగే మనస్తృప్తిగా నాకు బ్రతకాలని ఉంటుంది. ఇతరుల వ్యక్తిగత విషయాలలో జోక్యం దేనికి? పైగా వారి తప్పు పుకలను రంగంలోకి లాగడం దేనికి?

చరిత్రలో నిజంగా జరిగిందో లేదో కాని కేవలం ఊహించుకొన్న చరిత్రలో నడుస్తున్న చరిత్రను (డి ఎమ్. కె.వాళ్ళ లాగ) మలచుకొని చిక్కులపాలుకావడం, మానవుని యొక్క, సుఖంగా ఉండడానికి ఇష్టంలేని మనస్తత్వాన్నే సూచిస్తుంది. ఈ భాషావైవిధ్యం వల్లకూడా ద్వేషాన్ని పెంచుకో చూడడమనేది కేవలం భాషా వైవిధ్యంలో ద్వేష బీజాలుండడం వల్లకాదు, ఎట్లైనా ద్వేషించాలి అనే మనస్తత్వానికి అవసరమైన, ప్రతి అంశాన్ని ఊహించుకొని, కల్పించుకొని, ఉపయోగించుకోడం చేతనే ఈ విద్వేషరోగం కారణాలు తొలగిస్తే పోయేదికాదు. వాటిని తొలగిస్తే ఇంకా వేరే క్రొత్త కారణాలను కనిపెట్టారు, ఇదంతా మనం గర్వపడే, లేక హర్షించుకొనే "రాజకీయ చైతన్యం" అనే స్వప్న జగత్తువల్ల సృష్టింపబడిన గమనార్థం, ఆ "రాజకీయ చైతన్యం" అనేది తక్కువగా ఉండే మారుమూలకు గ్రామాలలో ప్రయోజనాలు తక్కువగా ఉండే చోట్లలో, అన్ని సుఖాలకు, కులాలకు, భాషలకూ సంబంధించిన వారు, సుఖంగా సహజీవనం సాగిస్తున్నారు. 50 సంవత్సరాల పూర్వం మనదేశంలో భాష, కులము, మతము, ద్వేషకారణాలై యుండలేదు. ఇకనైన రాజకీయ వాదులు తమ ప్రయోజనాలను "దగ్గరి దారులలో సాధించుకోవాలి" అనే లక్ష్య సాధన కోసం క్రొత్త సమస్యలను సృష్టించడం మానుకుంటే బాగుంటుంది, ఒకే భాషకు కులానికి, మతానికి చెందిన వారైనా సరే సుఖంగా జీవించ లేకుంటున్నారు. కనుకనే, రాజకీయాలకు, ద్వేషాలకు పైవి ఏవీ కారణాలు కావని నమ్మవచ్చు.

నేటి మానవుడు సాలెపురుగువలె తన చుట్టూ తనకు తానే బోలెడన్ని సమస్యల సాలె గూడులల్లుకొని, తానే చిక్కుల పాలవుతున్నాడు. పైగా "నేనేం పశువునా! దూడూ లవన్నలా బ్రతకడానికి? నేను సమస్యలను సృష్టిస్తాను—ఒకరిని చిక్కులపాలుచేయడానికి, నేను చిక్కులపాలైనా సరే" అని పశువుకంటె తనగొప్పతనాన్ని కీడు సమస్యా సృష్టిని చిహ్నంగా భావించుకొని,మానవోన్నతినిఅనుభవిస్తున్నాడు, ఇంతవరకు మానవుని చరిత్ర ప్రవాహము ఒక తెన్నుగ ప్రవహించింది. ఇప్పుడు దాని గతి మార్చుకొన్నది. ఇప్పుడు కూడా వైజ్ఞానిక దృక్పథము వలంబించటంలే పశువుకంటే తనగొప్పతనాన్ని వాదించుకో జాలడు. మనమే కొన్ని సమస్యలను సృష్టించుకొని వాటిని పరిష్కరిస్తూ కూర్చొని, "మనం గూడా ఊరకలేము, చాలానమస్యలను పరిష్కరించుకొంటున్నాం" అనే తృప్తి పడుతున్నాము. మానవుడు నిజంగా పరిష్కరించ వలసిన సమస్యలు చాలా ఉన్నాయి. అవి ప్రకృతి సమస్యలు. వాటిని పరిష్కరించే ప్రయత్నం ఏ మానవుడు ఎంత చేసినా అందరికీ లాభ ముంటుంది. అందులో లాభపడవలసినంతే మనం సమస్యలను సృష్టించుకోడం మానాలి మొదట.

ఈ భాషా సమస్యలో రెండవది: మన మన మాతృ భాషలలో విద్య నభ్యసిస్తే పరాయి భాషలలో కంటె విద్య సమగ్రంగా సుఖంగా అబ్బుతుందనేది. ఇది సిద్ధాంతానికి బాగానే ఉంటుంది కాని నష్టపోయేది మనం. విజ్ఞానశాస్త్రాలలో, ప్రతి నిముషంలో మనం ఒక క్రొత్త ఆవిష్కరణ ప్రపంచంలో ఏదో ఒక మూలన నిరంతరం జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం దాని లాభం పొందవలెనంటే మనం మన మాతృ భాషలోనికి ఎంత ఎన్ని అనువాదాలు నిరంతరం చేస్తూ కూర్చోవాలి? వాళ్ళకు డబ్బూ, సౌకర్యాలూ, అనేక దేశాలలో ఇదివరకే వ్యాప్తి ఐ యుండడం మొదలగు ఎన్నో కారణాల వల్ల ఇంగ్లీషులో మాత్రం ప్రతి గ్రంథము యొక్క అనువాదమూ తక్షణం దొరుకుతుంది.

ఈ పాటికే అభాషలో అనంతమైన విజ్ఞానం దొరుకుతుంది. గోళ్ళులా కత్తిరించుకోవాలో ఇంగ్లీషులో ఒకపుస్తకం ఉంటుంది; గ్రహోత్తరయానం ఎలా చెయ్యాలో ఉంటుంది. అంగ్లాన్ని విడనాడుకుంటే మన చదువు సుఖంగాడుంటే ఉండవచ్చుకాని, చదువు మాత్రం ఉండదు. దానితోపాటు ఇంకా వైజ్ఞానికంగా అభ్యుదయం పొందిన రష్యా, జర్మనీ, జపాను, ఫ్రాన్సు మున్నగు దేశాల భాషలుకూడ మన యూనివర్సిటీలలో పీఠాలు పెట్టుకొని అభ్యసించడం అవసరం మనకు కావలసింది విజ్ఞాన లాభంకాని, సుఖంకాదు, సోమరితనం కాదు.

ఇకపోతే మూడవది:- మన వ్యక్తిత్వానికి మన భాషల్లో మనం చదువుకుంటే గొప్పవాళ్ళ మన్నట్లు ఇది తుచ్ఛమైన భావం మనభాషల్లో మనం చదువుకోవడానికిముందు ఆ భాషల్లోంచి మొదట దిగుమతి చేసుకోవాలి కదా. మన వాళ్ళకు మనమే మొక్కుకుంటే గొప్పతనం ఏముంది? మనం ఇతరుల భాషలు నేర్చుకొని, వాళ్ళ భాషల్లో మన భావాలంది స్తే మన గొప్పతనం ఇతరులకు తెలుస్తుంది. అల్లే ఇతర భాషల గ్రంథాలు మన భాషలలోను దింపుకుంటే తదితరులకు మనభాష చదువుకున్నా రాలగ్రంథాలు లభిస్తాయనే భావం కల్గుతుంది. అందుకోసమైనా ఇతర భాషలు నేర్చుకోవాల్సి వస్తుంది, అందులో ప్రాధాన్యం ఇంగ్లీషుకు ఎలాగు తప్పదు.

మనదేశంలో చతుర్దశ భాషలు, జాతీయభాషలు, ప్రధానభాషలు, అనుకున్నాం మన విద్వాంసులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు తమ తమ మాతృ భాషలలో విద్య నేర్పడం ప్రారంభిస్తే మనదేశం చతుర్దశాధికారంతో వంచుచేశను చేదుకొంటుంది. అలాకాదు హిందీలో నేర్చుకొంటాంగదా అంటే మళ్ళీ సమస్య మొదటికే వస్తుంది, మాతృభాషానమస్యపుడు హిందీ ఐతే యేం? ఇంగ్లీషు ఐతే యేం?

మనలో అధిక సంఖ్యాకులైనా సుఖపడ్తారుకదా అనుకుంటే అది నిరుపయోగమైనవాదం. మన దేశంలో 45 కోట్ల ప్రజలున్నారు అందులో 15 కోట్ల మందికి హిందీ అర్థం కావచ్చుకాని అది 4 కోట్ల మందికలవాటు ఎక్కువ మందికి మాతృభాషకాదు. ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలోని ప్రజలకు కూడ ప్రస్తుతరూపంలో ఉండే హిందీ అర్థమైతే కావొచ్చుకాని వాళ్ళ మాతృభాషకాదు ఆ ప్రాంతాలలో ఎన్నో ఉపభాషలు అవధీప్రజభాష, మున్నగునవి ఉన్నాయి ప్రజభాష



అనతికాలంలో తారా ఛాన్సు అందుకొన్న ఆశావాంఛ

వృద్ధుడి, నమ్మకస్థుడి పనివాడు ఈ శాఖలోకూడా అనుకోలేదు నేను గాని మా అమ్మగాని దాని గురించి ఎప్పుడూ ఆలోచించను కూడా లేదు కాని ఒక తోడ్పాటు మాత్రం అది అయిపోయింది

చిన్నప్పటినుంచీ నాకు నాట్యం అంటే మహాయిష్టం ఆకళ. నాలో పుట్టుక నుంచీ వుంది అంటే తప్పులేదనుకుంటాను నాలో ఈ కళకువున్న అభిరుచిని చూసి నా మిత్రులు ఈ విద్యలో ప్రావీణ్యతను పొందడమని పురికొల్పడమేగాకుండా అందుకు తగిన ప్రోత్సాహాన్నివ్వడమే కాకుండా తలిదండ్రులను పోరేవారు కళాభిమానులైన నా తలిదండ్రులు వెంటనే తగిన ఏర్పాట్లు చేయించి నాకు నృత్యం నేర్పించారు.

నా బాల్యదశలో మొట్టమొదటిసారిగా నాకు ప్రేక్షకుల సమక్షంలో నృత్య ప్రదర్శన ఇచ్చాను ఆరోజున వారు వివిధరీతులలో ఇచ్చిన మెప్పులు అభినందనలు మరువరానివి. మా నాన్నతో ఒకాయన అన్నాడు- "ఆమె పేరు ఆచంద్ర శారదాంబ అని తెలిసిపోతుందని అది ఎంతవరకు జరుగుతుందో ఎవరికి తెలుసు? ముందు ఏదో జరుగుతుందన్న ఆశ పెట్టుకోకుండా నా కళను అభివృద్ధి చేసుకోడాని నాకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చారు నేను పెద్దదవుతున్నకొద్దీ నాకు డాన్సుకార్యక్రమాలు ఎన్నో రావడం మొదలు పెట్టాయి. నాట్యకళ నే జీవితాన్ని అంకితం చేయాలని పట్టుదల కలిగింది. క్రమంగా నా పేరు పలువైపుల వ్యాపించింది.

హఠాత్తుగా నాకు ఒకరోజున ఢిల్లీలో అమెరికా భవనంలో నృత్యప్రదర్శన ఏర్పాటుచేయబడింది నాకే ఆశ్చర్యం కలిగింది. ఆనందంతో మనసు ఉప్పొంగింది ఎందుకంటే ఇటువంటి గౌరవం లభించడానికి ఎంతో అదృష్టం వుండాలిగదా ఆ తర్వాత మైసూరులో ఒక సాంస్కృతిక సమావేశంలోను తిరువాయిలో ఒక రష్యన్ ప్రతినిధివర్గం సమక్షంలోను నృత్య ప్రదర్శనలిచ్చాను. వీటిలో పాల్గొన్నందువల్ల ప్రాక్ పశ్చిమ దేశాలలో కొన్ని ప్రదర్శనలను ఇవ్వడానికి అవకాశం కల్గింది ఈప్రయాణం సందర్భంలోనే నిర్మాత ఎస్. ముఖర్జీతో పరిచయం కలిగింది

నా నృత్యాన్ని చూసిన కొందమంది నిర్మాతలు నన్ను మెచ్చుకున్నప్పటికీ, అవకాశం ఇవ్వమని అడిగితే పెడమొహం పెట్టేరు ఒక నిర్మాతయితే నాచేత పది రోజులపాటు పనిచేయించుకుని తర్వాత మాట్లాడకుండా ఊరుకున్నారు ఇంకొకాయన నేను పనికిరానని ప్రచారం చేయడం మొదలుపెట్టాడు.

ఎక్కడికి వెళ్ళినా విధి ఎదురు తిరుగుతోందన్న నిరుత్సాహం నాలో ఎక్కువయింది. నాకు అవకాశం దొరకదనే ఆనుకున్నాను ఆసమయంలో దర్శకుడు నజీర్ హుస్సేన్‌ను కల్సుకున్నాను. అప్పుడాయన ఫిల్మాలయా అనే సంస్థకు "దిల్ దేకే దేఖో" చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలుచేస్తున్నారు అందులో నాయకి పాత్రకోసం మరొక అమ్మాయిని ఎన్నుకోవడంతో నాకు చుక్కెదురయింది అనుకున్నాను నానికితోడు నాయకుడు కూడా నేను పనికిరానన్నాడు అయితే నజీర్ హుస్సేన్ ఎవరు చేసినో కేమెరా పరీక్షకు నిలబెట్టాడు దర్శకుడు, అంటే జీర్ హుస్సేన్ తప్పించి నిర్మాణ బృందమంతా నాకు వ్యతిరేకంగానే వున్నారు కాని దర్శకుడు ఎవర్నీ లెక్కచేయకుండా నాపై నమ్మకంవుంచి నాకు అవకాశం ఇచ్చి ముందు నిర్ణయించిన అమ్మాయిని ఇంటి వెళ్లమన్నారు.

కొత్తవారిని వెండితెరకు పరిచయం చేసే చిత్రాన్ని విజయవంతం చేయడం ఎందుకు సాధ్యంకాదో చూడాలన్నట్టుగా నజీర్ హుస్సేన్‌కువిపరీతంగావుంది. ఆయన ముందు నిర్మించిన "తుమ్‌సా నహీదేఖా" రజతోత్సవాలు చేసుకుంది. అయినా కొత్త ముఖాలను చూపించి పరిశోధనలు చేయవద్దని చాలా మంది అయనకు హెచ్చరికలేశారు వాటివేటిని లెక్కచేయకుండా కొత్త కళాకారులు సాంకేతిక సిబ్బందిని సమకూర్చుకుని ఒక బృందంగా ఏర్పాటు చేయాలని ఉత్సాహపడ్డారు

నాకు ముఖ్యంగా ప్రోత్సాహాన్నిచ్చి, తన దర్శకుడైన నజీర్ హుస్సేన్‌కు నా విషయంలో ప్రత్యేక శ్రద్ధను తీసుకోమని చెప్పిన నిర్మాత ముఖర్జీకి నే రెంతో ఋణపడి వున్నాను "దిల్ దేకే దేఖో"లో నేనొక తెనేకాదు విద్దు, శాత్రేంద్రనాథ్, సంగీత దర్శకులు శంభూ ఉపాధ్యాయ అంతా చలనచిత్ర కొత్తవాళ్లే

విడుదలయ్యాక మా అందరి అదృష్టం కొద్దీ "దిల్ దేఖే దేఖో" చిత్రం అనుకోనివిధంగా విజయవంతమైనది పురోగమనమార్గంపైపు ఎత్తోమంచి నూతన కళాకారులను నడిపింది నా మట్టుకు నాకు కళాజీవనంలో ఒక మలుపు తిరిగినా పని చిరవాంఛితన్నన్ సఫలమైందని భావించాను

నటన అంటే ఏమిటో తెలియనినాకు కొత్తల్లో భయంగావుండేది కాని ఎంతో ఓర్పుతో, నేర్పుగా అన్నీ నాకు నజీర్ హుస్సేన్ చెప్పేవారు వాలో నాకే ఆత్మవిశ్వాసం కల్గించేవారు గ్లామరస్‌గా వుండే చిరునవ్వు కోపం ముఖాన్ని వివిధంగావుంచాలో చెప్పి కొన్ని ప్రత్యేక భంగిమలను నాకోసం నిర్ణయించేవారు. వివిధ భావాలను ప్రదర్శించడానికి కళ్లను వివిధంగా ఉపయోగించాలో వివరించేవారు. కథానాయకుడుగా నటించిన షమ్మీకపూర్ కు దుడుసుతనం ఎక్కువని ప్రతీతి ఆయన సహితం కొత్తదాన్నయిన నన్ను ఎంతో ఉదారబుద్ధితో దయగా చూసేవారు. చిత్రం విజయవంతం కావడంతోనే, నాలో ఆత్మవిశ్వాసం గట్టిపడింది.

నజీర్ హుస్సేన్ తన వ్యక్తిచిత్రంలో (జబ్ ప్యార్ కిసీసే హోతాహై) దేవానంద్ సరసన నన్ను నటించడానికి కుటుంబపరంగా అప్పుడు నిజంగానే నాలో భీతి కల్గింది. అయితే అదృష్టం నాపైపున వుంది గనుక, నజీర్ హుస్సేన్, దేవానంద్ ఆప్తమిత్రులై వందువలనను నేను అందులో కూడా రాణించగలిగాను.

నజీర్ హుస్సేన్ దర్శకత్వం క్రింద నటించేటప్పుడు నేను ఏవిధంగా వ్యవహరించాలో నాకు బాగా తెలుసు. ఆయన అనుభవజ్ఞుడు, ప్రజ్ఞాశాలి అయిన కథా రచయిత, సంభాషణల రచయిత, స్క్రిప్టు రచయిత, సంగీతాన్ని సంభాణనుబట్టి ఎలాచేయాలో ఆయనకెప్పారు గనుక ఆయన దర్శకత్వం యాంత్రికముగా జరగదు. విదేశీ చిత్రాలలో దృశ్యాలు, పాట్లుచూచి వాటిని అనుకరించాలనుకోరు. తన స్క్రిప్టుకు అనుగుణ్యంగా పాట్ల మ నిర్ణయించుకుంటారు. గనుకనే ఆయన చిత్రాలలోను, నటీనటుల నటన పద్ధతిలోను కంటిన్యుటీ కన్పిస్తుంది.

నజీర్ హుస్సేన్ ఆయన అంతట ఆయనకూడా ఒక కళాకారుడే అందువలన చిత్రాన్ని నిర్మించేటప్పుడు "నిర్మాత"వని అనుకోవడంకంటే తను దర్శకుడనని అంటారు. డబ్బు ఎక్కువ ఖర్చు కారాదని నిర్మాతలు అంటారు వారి సహకార కనబడాలంటే వ్యయం ఎక్కువయినా వెనుదీయరాదని దర్శకుడుగా ఈయన అంటారు. నిర్మాతగా తనేడవ్వాన్న డబ్బును ఆదా చేయాలనే ఉద్దేశ్యాన్ని ఈయన రానివ్వరు ఇందుకు కారణం ఈయన నిర్మించిన సరికొత్త చిత్రం "ఫిర్ వహీ దిల్ లాయాహూం" నేనడిగినవన్నీ నాకు ఈ చిత్రనిర్మాణ సందర్భంలో సమకూర్చారు

కొత్తముఖాలను పరిచయంచేసే ఈ వ్యక్తిని కలుసుకొని ఒక పెద్దకారవయిపోయానంటే అందుకు కారణం కొంతవరకు నా అదృష్టం కూడానని చెప్పకతప్పదు. ఎవరిలోనైనా నిగూఢంగా కళాపిపాసవుంటే తప్పు ఆకళలో రాణించరు దీనికితోడు అవకాశం కలగాలి. అందుకే అదృష్టం వుండాలనేది. నజీర్ హుస్సేన్ చేతిలోగాక మరెవరి చేతిలోనైనాగాని పడివుంటే మేము రాణించేవారం కాదేమోనని పిస్తుంది.

నజీర్ హుస్సేన్ కళాకారులకుఎంతో గౌరవాన్నిస్తారు ఆయన కళాకారుడు. ఆయన తనకళను ప్రజలకే అంకితం చేశారు. ప్రేక్షకులముందు భక్తి గౌరవాలతో మొగ్గుతాడు. వారిని ఎల్లప్పుడూ ఉల్లాసంగా వుంచడానికే ప్రయత్నిస్తారు. వారి సేవే ఆయన పరమావధి.

సాధనావారి "తోబుట్టువులు"లో కాంతారావు

"మిత్రద్రోహి"

మహానంది ప్రొడక్షన్సువారి 'మిత్రద్రోహి' చిత్రం షూటింగు ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి దీనిలో నాగేశ్వరరావు జమున ముఖ్యపాత్రలు దర్శకుడు ప్రత్యగాత్మ.

జగపతి వారి కొత్త చిత్రం 'ఆత్మబలం'

జగపతివారి కొత్తచిత్రానికి "ఆత్మబలం" అని పేరుపెట్టారు చిత్రంత్వరలో విడుదలవుతోంది ఇందులో నాగేశ్వరరావు, బి. సరోజాదేవి ముఖ్యభూమికలు నిర్వహించారు పేరుగాంచిన జగ్గయ్య, గుమ్మడి, కన్నాంబ, రేలంగి గిరిజ రమణారెడ్డి, సూర్యకాంతం, చదలవాడ, హేమలత మొదలైనవారు కూడా వున్నారు రాజేంద్రప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రానికి వి మధుసూధనరావు దర్శకత్వం వహించారు పాటలను సంభాషణలను ఆత్రేయ వ్రాశారు సంగీత దర్శకుడు మహాదేవన్ ఛాయాగ్రాహకుడు వి. నాగేశ్వరరావు కళను జి వి సుబ్బారావు నిర్వహించారు ఈ చిత్రం హైదరాబాద్ లోని సారథీ స్టూడియోస్‌లో తయారయింది

జగపతి వారి "ఆత్మబలం" చిత్రంలో నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

"మూఢ నమ్మకాలు"

ఎమ్. ఎస్ శ్రీరామ్ నిర్మించిన తెలుగుచిత్రం "మూఢ నమ్మకాలు" త్వరలో శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది జెమినీ గణేశన్, బి. సరోజాదేవి తంగవేలు. బాలయ్య, ఎమ్ సరోజ మొదలైనవారు ఇందులో వున్నారు. పాటలు మాటలను రాజశ్రీ వ్రాశారు. బి సరోజాదేవి నృత్యాలు ఈ చిత్రంలోని ప్రత్యేకతని తెలుస్తోంది

రఘురాం ఫిలిమ్స్‌వారి కొత్తచిత్రం "బ్రహ్మచారి"

"కలవారి కోడలు" చిత్రాన్ని నిర్మిస్తున్న రఘురాం ఫిలిమ్స్‌వారు. ఈ చిత్రం పూర్తయ్యాక "బ్రహ్మచారి" అనే చిత్రాన్ని నిర్మించడానికి యోచిస్తున్నారు. "కలవారి కోడలు" చిత్ర నిర్మాణం పూర్తికావచ్చింది. ఇందులో ఎన్. టి రామారావు, కృష్ణకుమారి ముఖ్యపాత్రలు నిర్వహించారు.

జగపతి వారి "ఆత్మబలం" చిత్రంలో నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

"పూజాఫలము"

శ్రీ శంభూ ఫిలిమ్స్‌వారి "పూజాఫలము" చిత్రనిర్మాణం పూర్తయింది. లోగడ "నమ్మినబంటు" చిత్రాన్ని నిర్మించిన శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరి సోదరుడు శ్రీ దగ్గుపాటి లక్ష్మీనారాయణచౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి జమున, గుమ్మడి, రమణారెడ్డి రేలంగి, హేమలత, రాజశ్రీ మున్నగువారు నటిస్తున్నారు. కథ, సంభాషణలు డి. సరసరాజు వ్రాశారు. సంగీతం ఎస్. రాజేశ్వరరావు సమకూర్చారు. ప్రముఖ దర్శకుడు బి. ఎస్. రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సంక్రాంతి పండుగకు విడుదల చేయాలని నవయుగ వారు సర్వసన్నాహాలు చేస్తున్నారు.

'దేశద్రోహులు'

శ్రీ రామా పిక్చర్సువారు తీసే "దేశద్రోహులు" చిత్రం షూటింగు కార్యకలాపం సాగుతూవుంది జావకి. ఎన్. టి. రామారావు నాయకీనాయకులు. దేవిక, గిరిజ రేలంగి, మొదలైనవారు కూడా నటిస్తున్నారు. దర్శకుడు లోళ్ల సుబ్బారావు.

'మహాకవి తిక్కన' చిత్రం

జీవనజ్యోతి ప్రొడక్షన్సువారు 'మహాకవి తిక్కన' చిత్రాన్ని నిర్మించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్. టి రామారావు సావిత్రి ప్రధాన పాత్రలను నిర్వహిస్తున్నారు. శ్రీ కె కామేశ్వరరావు దర్శకుడు కథ, మాటలు,ఆరుద్ర, శ్రీశ్రీ వ్రాస్తున్నారు.

శంభూఫిలిమ్స్‌వారి "పూజాఫలం"లో నాగేశ్వరరావు, సావిత్రి, జమున, జగ్గయ్య



(గతవారం తరువాయి)

ఈజిప్షియన్ నౌకలు మరీ పెద్దవి కావడ వల్ల పోరాటంలో సులువుగా మసలుకోవడానికి వీలువడదనీ ముఖాముఖి యుద్ధానికి ఆక్టేవియన్ నౌకలు నిరాకరించవచ్చునని అభ్యంతరం చెప్పిన నౌకాదళాధికారి యుఫ్రానర్‌ను పదవినుంచి తొలగించారు. ఆక్టేవియన్ వత్తాసుతో వచ్చే రోమన్ నౌకను గుర్తించి దానిపై దాడి జరిపి బాహాబాహీ పోరాటంలో శత్రువును ధ్వంసం చేయాలని సాహసవంతమైన వ్యూహాన్ని ఆంటోనీ తలపెట్టాడు.

"భూమిపై కాని, నీటిపై కాని శత్రు నిర్మూలనే లక్ష్యం నీటిపైనే యుద్ధం జరగాలని నా నిర్ణయం" అని ఆంటోని దృఢంగా ప్రకటించారు.

భూతలయుద్ధంలో ఆంటోనీ బలాలు అజేయమనీ, సువిదితమైన ఈ పోరాటమే శ్రేయస్కరమని క్లాడియస్, రూఫియోవంటి పేనానుల సలహాలను కూడా ఆయన త్రోసివుచ్చారు. సర్వనాశనం తథ్యమన్న వారి హెచ్చరికలను సైతం ఆయన పెడచెవిన పెట్టాడు.

అందుచేత చివరకు సంభవించిన ఘోర పరాజయం అనూహ్యమనడానికి వీలు లేదు. అదుర్దివాన వేకువజామున రణరంగానికి బయలుదేరుతున్నఆంటోనీకి కవచం, శిరస్త్రాణాలు ధరించడంలో సాయపడుతుండగా తొలిసారిగా దప్పరిడామాల గురించిన భావన క్లియోపాత్రా మనసులోకి తొంగిచూచింది. సీజర్ కు శరీరం అస్వస్థం కాగా ఈవిషమ ఘట్టంలో ఆంటోని మనసు అస్వస్థంగా ఉన్నదని ఆమెకు తెలుసు గ్రీష్మం రాత్రి తన్నుతాగి స్పృహతప్పిన స్థితిలో ఆయనను పరిజారకులు తీసుకువచ్చి పరుండబెట్టారు. ఆ రాత్రి తెల్లవార్లూ ఆంటోనీ పక్కపై కలత నిద్రలో గొణుగుతూ కదులుతూనే గడిపాడు.

"మన దాడి ఆంటోనీ సన్నద్ధంగా ఉంటాడా?" అని ఆమె అడిగింది.

"మన దాడి జరిగేవ్పటికి వారు నిద్రిస్తుంటారు కనుక వీడం పొరపాటే" అన్నాడు లేనివ్వు తెచ్చిపెట్టుకొంటూ ఆంటోనీ.

"అంతా సవ్యంగానే జరుగుతుందా?" అన్నదామె దీనంగా.

"అన్ని యుద్ధాలలో జరిగినట్టే జరుగుతుంది. జనసమ్మర్దం ఏలాగు తప్పదు. అయినా మన బలగంలో శత్రువులే అధిక సంఖ్యలో హతులౌతారన్నదే నా ఆశ." బయలుదేరి వెళ్ళబోతూ ఆమె ముఖాన్ని చూస్తూ "క్లియోపాత్రా నీకంటకన్నిరా?" అన్నాడు ఆంటోనీ

"ఇంతవరకెన్నడూనే నిభావనే నా మనమలోకి రానియలేదు. ఆంటోనీ నీవు చనిపోతే అంతటితో నా జీవితం అంతరిస్తుంది" అన్నది క్లియోపాత్రా.

"అయితే నేను జీవిస్తాను" అన్నాడు ఆంటోనీ ఆమెను చుంబిస్తూ. "అయితే ఆక్టేవియన్‌కు మాత్రం సంతోషదాయకముకాదు".

అయిష్టతతోనే అయినా తప్పనిసరిగా ఉండిపోయిన యుఫ్రానర్, రూఫియోలతో ఆమె తన నౌకపై ఆప్తతతో వార్తాహరులు తెల్పుతున్న సమాచారాన్ని వింటూ మ్యాపులో యుద్ధక్రమాన్ని గమనిస్తున్నది, అవతల దూరాన రెండు నౌకాదళాలు ఘర్షణపడడం, ఆక్టేవియన్ నౌకలు రెండు విభాగాలుగా చీలి తిరోగమించడం, ఆంటోనీ నౌకలు ఆక్టేవియన్ పతాకంతోఉన్న నౌకను వెన్నంటి తరుముడం క్లియోపాత్రా పరిభృతులకు కనిపిస్తూనేఉన్నది.

అయితే చిట్టచివరకు ఆంటోనీ శత్రు నౌకను లోగొనిదానిలోకి వెళ్ళేసరికి ఏమైనదో మాత్రం మరీదూరం కావడం వల్ల క్లియోపాత్రాకు కనిపించలేదు. కాను మోసపోయానని ఆక్టేవియన్ ఇంతకూ ఆ నౌకలోనే లేడనీ ఆంటోనీ గ్రహించాడు అంతతోనే అంతకుముందు తిరోగమిస్తున్నట్టు నటించిన శత్రునౌకలు ఆంటోనీని చుట్టుముట్టాయి. అగ్నివర్షం కురిపించాయి. సులువుగా వెనుదిరగడానికి అనువుకాని ఈజిప్షియన్ నౌకలకు నిష్పంటుకొన్నది ఆంటోనీ ప్రభువు నౌకమునిగిపోయింది". అన్నవార్తమరుక్షణంలో క్లియోపాత్రాకు తెరిందీ.

"ఆంటోనీప్రభువుమరణించాడా" అని తిరిగి ప్రశ్నించింది. రూఫియో కళ్ళలో తొణికిసలాడుతున్న విషాదంలో ఆమె తన పంపదలను ఈజిప్ట్‌రాజ్యాన్ని యథేచ్ఛగా పాలించుకోనిస్తాను ఆమె విశ్వాసానికి హామీగా - జూలియస్ సీజర్ అలెగ్జాండ్రియాలో ప్రవేశించినప్పుడు ఈజిప్షియన్లు సమర్పించిన కానుకవంటిదే - వాకూళావాలని ఆమెకుచెప్పు" అన్నాడు ఆక్టేవియన్

కోపావేశుడై రూఫియో వెళ్ళిపోయిన వెంటనే ఆక్టేవియన్ ప్రధాన సేనాని యిలా అన్నాడు; "ఆంటోనీ లక్ష్యసాధనలో విఫలుడైనాడు. ఆయనతో ఆమెకిక పనిలేదు. ఆయనను నీకు అప్పగిస్తుంది"

"అప్పగించడంకాదు- విక్రయిస్తుంది" అన్నాడు ఆక్టేవియన్. తనకు, సీజర్‌కు ధ్వాజాలు చేసారు. ఆయన రణరంగానికి బయలుదేరుతుండగా చూడటానికై ఆమె అంతఃపురంలో కిటికీదగ్గరకువచ్చింది. ఆయన తలెత్తి కిందికిచూచి, బాలాళాలంకృతం ఆమె రోమ్‌లో తనకు యిచ్చిన రుమాలను కవచంలో నుండి బయటకుతీసి పెదవులతో స్పృశించాడు.

ఆయన వెళ్ళిపోయిన మరుక్షణంలో ఆమెధైర్యం సన్నగిలింది. నగరాన్ని భీతి ఆవహించిందనీ పెక్కుమంది ఇళ్ళువదలి పారిపోతున్నారనీ. ఆక్టేవియన్ గూఢచారులు ప్రాణభయాని అరగదరుటూ వారికి వాగ్దానాలు చేసారనీ ఆపోలోడరస్ చెప్పగా ఆమె విన్నది.

ఆంటోనీసేవలలో వేక్లియోపాత్రాకు నమ్మకం లేదు. నేను రోమన్లను బాగా ఎరుగుదును ఆపోలోడరస్. వారెప్పుడూ అనుపరించి ఉండేది విజయాన్నే" అన్నదామె.

"అయినా మీరు ఆంటోనీ ప్రభువును

(మిగతా 8వ పేజీలో)

పరాజయం తథ్యమని, తానిక ఆక్రయించ తగిన సీజర్ వంటి వీరులెవరూలేరనే నిస్పృహతో సమాధి మందిరానికి వెళ్ళిన క్లియోపాత్రావద్దకు వచ్చి ఆంటోనీ కన్నుమూశాడు. ఆయనలేని బ్రతుకుపై రోతతో ఆమె ఆత్మహత్య చేసుకొందామని విషసర్పం ఉన్న బుట్టలో చేయిపెడుతున్న సన్నివేశం.

ప్రశ్నకుసమాధానస్పష్టమైనది వెంటనే నౌకను ఈజిప్ట్ దారి పట్టించండ" అని ఆమె ఆదేశించింది.

* * *

అలెగ్జాండ్రియా సముద్ర తీరంలో వేకువఝామున మసకవెలుగులో ఆజానుబాహువైన వ్యక్తి ఏకాకిగా తిరుగాడుతుండగా పలువురు చూపారు. ఆ వ్యక్తి ఎంతటి నీరానికి పాల్పడ్డాడోమధ్యధరా సముద్రతీర దేశాలన్నిటికి అప్పటికే ప్రాపోయింది. తన ప్రేయసి ఈజిప్టుకు వెళ్ళిపోతు డటం గమనించి మహావీరుడైన ఆంటోనీ తన బలాలను రణరంగ మధ్యంలోనే వదిలివేసి ఒకచిన్న నౌకలో ఆక్టేవియన్ బలాలకుసైతం అందకుండా క్లియోపాత్రాను వెంటనంటి వచ్చాడు. మార్క్ ఆంటోనీ శత్రువులకు వెన్నుచూపి రణరంగంనుండి పలాయనం చిత్తగించాడు.

దుర్భర వేదనవల్ల ఆయన ముఖం వికృతరూపం దాల్చింది. సర్వస్వాన్ని కోల్పోయిన వాడివలె ఆయన తిరుగాడుతున్నాడు. ఆక్టియన్ రణరంగంలో సంభవించినదుర్ఘటనవార్త నురూఫియో క్లియోపాత్రాకు తెలిపాడు. ఆంటోనీ పళంలో ఉన్న ప్రాచ్యరాజ్యాలు దిక్కరించాయి. ఆంటోనీ సేనలే ఎదురు తిరిగి ఆక్టేవియన్ పక్షం వహించాయి.

"అయితే ఆక్టేవియన్ ఈజిప్ట్‌పైకి ఎప్పుడు వస్తాడు?" అని ఆమె ప్రశ్నించింది.

"ఆయన రానేవచ్చాడు" అన్నాడు రూఫియో. అలాంటి సమాధానం ఆమె ఊహించినదే.

"ఏదో నాకు మిగిలిఉన్న సేవలకు నాయకత్వం వహించి రణరంగానికి నడుపుతావా?" అనిఆమె రూఫియోను అడిగింది

"నేను రోమన్ సేనానిని. రోమ్‌బలాలపై పోరాటానికి నన్ను ఆజ్ఞాపించగలిగింది ఒకే ఒక్కరు" అన్నాడురూఫియో. "అయితేఆయనఇంకామాట్లాడనేలేదా" అన్నదామె.

"నాతోమాత్రం ఆయన మాట్లాడలేదు" అన్నాడు రూఫియో ఆంటోనీని స్వేచ్ఛగా వదలివేసే సమయంలో ఈజిప్టుతో శాంతిసంధికి పరతులేమిటో ఆక్టేవియన్ మండి తెలుసుకు రావలసిందిగా తన ముంజేతి బంగారు కంకణాన్ని కానుకగా ఇచ్చి రూఫియోను క్లియోపాత్రా పంపించింది.

నాయకానికై రూఫియో బయలుదేరి వెళ్ళినవెంటనే ఆంటోనీలో చైతన్యం కల్పించేనిమిత్తం ఆయనను వెతుక్కుంటూ క్లియోపాత్రా బయలు దేరింది.

"ఆక్టేవియన్ ఈజిప్ట్‌పై అడుగు పెట్టాడు ఆంటోనీ. ఆయన త్వరలోనే ఇక్కడికి రానున్నాడు. అలెగ్జాండ్రియాలో ఇంకా కొంత సైన్యం నీకు విశ్వాస పాత్రంగానే ఉన్నది నీవు కోరితే నమ్మదగిన ఈజిప్ట్ సైనికులను పంపుతాను. మాట్లాడవేం ఆంటోనీ. నాపైపు ఎదురంతర్వేదనతో చూస్తున్నావు? నేను పారిపోయి వచ్చానా? నీవు చనిపోయానని నాకు చెప్పారు!"

"అవునునిజమే నేనుచచ్చిపోయాను" అన్నాడు ఆంటోనీ నిర్జీవంగా.

ఈజిప్ట్‌రాణి సంకేతాన్ని రూఫియో తెలియజేయగా ఆక్టేవియన్ నిరాకరించాడు.

"అయినా నేను ఉదారంగా ఆమె తన పంపదలను ఈజిప్ట్‌రాజ్యాన్ని యథేచ్ఛగా పాలించుకోనిస్తాను ఆమె విశ్వాసానికి హామీగా - జూలియస్ సీజర్ అలెగ్జాండ్రియాలో ప్రవేశించినప్పుడు ఈజిప్షియన్లు సమర్పించిన కానుకవంటిదే - వాకూళావాలని ఆమెకుచెప్పు" అన్నాడు ఆక్టేవియన్

కోపావేశుడై రూఫియో వెళ్ళిపోయిన వెంటనే ఆక్టేవియన్ ప్రధాన సేనాని యిలా అన్నాడు; "ఆంటోనీ లక్ష్యసాధనలో విఫలుడైనాడు. ఆయనతో ఆమెకిక పనిలేదు. ఆయనను నీకు అప్పగిస్తుంది"

"అప్పగించడంకాదు- విక్రయిస్తుంది" అన్నాడు ఆక్టేవియన్. తనకు, సీజర్‌కు ధ్వాజాలు చేసారు. ఆయన రణ

ఆక్టియన్‌వద్ద నౌకాయుద్ధంలో ఆక్టేవియన్ పతాకంతో ఉన్న నౌకను వెంటాడి తరుముతూ ఆంటోనీ శత్రు మధ్యంలో చిక్కుకొన్నప్పటి సన్నివేశం.

అనుసరణ

ఆర్. వి. బి. శర్మ

వాణిజ్య భూమి

కెన్నెడీ హత్యా వార్తపై వెయ్యి కోట్ల డాలర్ల మేరకు వాల్ స్ట్రీట్ లో వాటాల ధరల పతనం

న్యూయార్క్, నవంబర్ 22 (రాయిటర్)

అధ్యక్షుడు కెన్నెడీ హత్యావార్త చేరగానే వాల్ స్ట్రీట్ మార్కెట్ లో మొత్తం అన్నికంపెనీల వాటాల ధరలూ వెయ్యికోట్ల డాలర్ల మేరకు పడిపోయాయి.

కెన్నెడీమరణానికిసంతాపసూచకంగా స్టాక్ ఎక్స్ఛేంజిని నిన్న మధ్యాహ్నం మూసివేశారు.

బొంబాయి, కలకత్తా మార్కెట్ల మూసివేత

కెన్నెడీమరణానికి సంతాప సూచకంగా బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి, చమురుగింజల మార్కెట్, కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలను నేడు మూసివేశారు.

కన్నంవార్కు అనారోగ్యం

బొంబాయి, నవంబర్ 23 (పి టి ఐ)

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం యస్. కన్నంవార్ ఆరోగ్యం పరిగాలేక నేడు తమ కార్యక్రమాలవన్నింటిని రద్దు చేసుకొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వాధికారి కార్యాలయం ప్రకటించింది.

ఆర్థికం

పెట్టుబడి లేకుండా లాభాలించండి, రహస్యమైన ఉచిత సలహాకు పోస్టు బాక్స్ నెం. 2, హైదరాబాదు-26 చిరునామాతో సంప్రదించండి. (NSA)



జూపిటర్



రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

1-7-378 బాకారం, హైదరాబాద్ ఫ్యాక్టరీ, సి-28 నవతనగర్ ఫోన్ నెం, 35942 మరియు 33779

జ్యోతిష్య, హస్త సాముద్రిక శాస్త్రవేత్త యోగక్రియల అధ్యాపకులు అయిన ప్రొఫెసర్ స్వామి మకాం

హైదరాబాద్‌లో స్వామీజీ మకాం విషయం చాలా మంది దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి వారికి సమాధానం విడివిడిగా ఇవ్వడం అసాధ్యం గనుక మళ్లీ ఈ పత్రికలో ప్రకటించే వరకు వారి ప్రయాణం రద్దు చేయబడిందని ఇందు మూలంగా తెలియజేస్తున్నాము. మీ మానసిక, శారీరక బాధల విషయంలో ప్రొఫెసర్ స్వామి సి 4-491/1 అర్కతీపుర లింగంపల్లి. క్రాస్ రోడ్స్ హైదరాబాద్ (ఫోన్: 35948) చిరునామాతో సంప్రదించండి.

శ్రీ కె కె ఫిలోజిషా ఎమ్ బి. బి ఎస్. విద్యార్థి. సికాబాద్ మంజిల్, 6 గన్‌ఫౌండ్రీ ఈ విధంగా వ్రాస్తున్నారు: స్వామీజీ చెప్పిన జోస్యం. వారిచ్చిన మంత్రశక్తి ఆశ్చర్యకరమైన ఫలితాలు నిచ్చింది (వివరాలను విజిటర్స్ పుస్తకంలోగాని, త్వరలో ఈ పత్రికలోగాని చూడగలరు)

(ఆర్. 1103)

సైనికాధికారుల భౌతికకాయాలకు ఢిల్లీలో అంత్యక్రియలు

(1వ పేజీ తరువాయి)

జోహార్లు అర్పించారు.

ప్రమాద కారణాల దర్యాప్తునకు ఉత్తరువు

ఐదుగురు ఉన్నత సైనికాధికారులు దుర్మరణం పాలైన హెలికాప్టర్ విమాన ప్రమాదం కారణాల దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

వైమానిక దళం ఉప ప్రధానాధికారి ఎయిర్ వైస్ మార్షల్ రాజారామ్ ఈ దర్యాప్తు సంఘం అధ్యక్షుడుగా నియమితులైనారు.

ఎయిర్ వైస్ మార్షల్ రాజారామ్ సంఘంలోని ఇతర సభ్యులు నేడు జమ్మూకు బయలుదేరారు.

లెఫ్టినెంట్ జనరల్ దౌలత్‌సింగ్ ఎయిర్ వైస్ మార్షల్ పింటో నిన్న ఉదయం ఢిల్లీనుండి, జమ్మూ వెళ్ళి అక్కడ నుండి ఇతర అధికారులతో కలసి వెడుతుండగా విమాన ప్రమాదం సంభవించింది.

సంతాప సందేశాల

ఐదుగురు ఉన్నత సైనికాధికారుల మృతిపట్ల విచారం వెలిబుచ్చుతూ బ్రిటిష్ సాయుధదళాల ప్రధానాధికారి సర్ జనరల్ రిచర్డ్ హాల్. అమెరికా సాయుధదళాల ప్రధానాధికారి జనరల్ జి విలర్; అమెరికా సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ పాల్ డి. అడమ్స్ భారత సాయుధదళాల ప్రధానాధికారికి సంతాప సందేశాలు పంపారు.

ఢిల్లీలో సైనిక కార్యాలయాల మూసివేత

దుర్మరణం పాలైన ఐదుగురు సైనికాధికారుల పట్ల గౌరవసూచకంగా రాజధానీ నగరంలో త్రివిధ దళాలకు చెందిన సైనిక ప్రధాన కార్యాలయాలకు, ఇతర సైనిక కార్యాలయాలకు నేడు మధ్యాహ్నం 11-30 గంటల తర్వాత సెలవు ప్రకటించారు.

లెఫ్టినెంట్ జనరల్ దౌలత్‌సింగ్, మేజర్ జనరల్ యస్ కె. సావాంత్, బ్రిగేడియర్ యస్.ఆర్. ఒబెరాయ్ కుటుంబ సభ్యులను రక్షణమంత్రి శ్రీ చవాన్ కలసుకొని, వారికి సానుభూతి తెలియజేశారు.

మృతిచెందిన అధికారుల దగ్గరి బంధువులకు సానుభూతి వ్యక్తపరుస్తూ రక్షణ మంత్రి ఉత్తరాలు వ్రాసారు.

సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ జె. యన్. చౌధురీ మృతిచెందిన సైనికాధికారుల కుటుంబ సభ్యులను కలసుకొని, వారికి సానుభూతి తెలియచేసారు. జనరల్ చౌధురి సోమవారం నుండి తూర్పు మండలంలో జరపవలసిన పర్యటనను రద్దు చేసుకున్నారు.

వైమానిక దళం ప్రధానాధికారి సతీసమేతంగా శ్రీమతి పింటోను కలసుకొని ఆమెకు సానుభూతి తెలిపారు.

పశ్చిమానికి లోనైన హెలికాప్టరు పైలెట్ ఫ్లైట్ లెఫ్టినెంట్ యస్. యస్. సోధి దగ్గరి బంధువులకు వైమానిక దళం ప్రధానాధికారి సానుభూతి వ్యక్తపరుస్తూ సంతాప సందేశం పంపారు.

ఎ. ఐ. సి. సి. సంతాపం

సైనికాధికారుల మృతిపట్ల గాఢ సంతాపం వ్యక్తపరుస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య. ఎ.ఐ.సి.సి కార్యాలయ అధికారులు తీర్మానం ఆమోదించారు

పైలెట్ అంత్యక్రియలు

పైలెట్ ఫ్లైట్ లెఫ్టినెంట్ యస్. యస్. సోధి మృతదేహానికి అమృతసర్‌లో సంపూర్ణ సైనిక మర్యాదలతో నేటి మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి.

ఐదుగురు సైనికాధికారుల మృతిపట్ల విచారం వ్యక్తపరుస్తూ విదేశ ప్రముఖుల నుండి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు అనేక సంతాప సందేశాలు అందాయి.

సింహళంలో రష్యా రోదసీ యాత్రికులకు ఘనస్వాగతం

కొలంబో, నవంబర్ 23 (పి. టి. ఐ)

సింహళంలో హాలుగు రోజులపాటు పర్యటించడానికి, భారత దేశంనుంచి నేడు యిక్కడకువచ్చిన సోవియట్ రోదసీయాత్రికులు, వాలంతినా తెరిష్కోవా, ఆండ్రియన్ నికొలయేవ్ బైకోవ్‌స్కీలకు, విమానాశ్రయంలో ఘనస్వాగతం ఇచ్చారు.

నిర్దోషినని నిందితుని వాదన

(1వ పేజీ తరువాయి)

తనకేలాంటి సంబంధం లేదని నిందితుడు ఆస్వాల్డ్ నేడు కోర్టుఆవరణలో పత్రికా విలేఖరులతో అన్నాడు నిన్నరాత్రి 10 గంటలసేపు పోలీసు అధికారులు నిర్విరామంగా అయనను ప్రశ్నిస్తున్నంత సేపు కూడా తాను నిర్దోషినే నని ఆస్వాల్డ్ పదేపదే తెలిపారు.

ఆస్వాల్డ్ 1959లో రష్యాలో స్థిరపడాలనే సంకల్పంతో వెళ్ళాడు తానక్కడ వివాహమాడిన రష్యన్ వనితను తమ పుత్రికను వెంటపెట్టుకొని ఆస్వాల్డ్ అమెరికాకు తిరిగి వచ్చాడు. "క్యూబాపట్ల సముచితమైన విధిని అవలంబించాలని ప్రభుత్వం కలిగించిన ఉద్యమంతో తనకు సంబంధం ఉన్నట్టు ఆస్వాల్డ్ లోగడ చెప్పుకొంటుండేవాడు అయితే ఆ ఉద్యమ నాయకులు ఎవరితనితో పలాంటి సంబంధం లేదని ప్రకటించారు

హత్య ఉదంతం క్రమాన్ని డిటెక్టివ్ అధికారి ఎడ్వర్డ్ టామ్కిన్స్ వివరించారు

ప్రెసిడెంట్ ఆయన పరివారం ఊరేగింపు కార్లలో వెడుతున్న సమయానికి ఆస్వాల్డ్ ఆ మార్గంవైనే ఉన్న ఒక పుస్తక ప్రచురణసంస్థ గిడ్డంగి అదనపు అంతస్థులో పని చేసుకున్నాడు. తోటి ఉద్యోగి ఒకరు "ఆస్వాల్డ్ ప్రెసిడెంట్‌ను చూద్దాం" అన్నాడు

"నేను రాను నీవు వెళ్ళిచూడు క్రిందికివెళ్ళి లిఫ్ట్ పైకి వచ్చిచూడు" అన్నాడట ఆస్వాల్డ్

ఇంతలోనే తుపాకి కాల్పుల ధ్వని వినవచ్చింది. ఆ హంతకుని కోసం ఆ ప్రాంత మంతటనీగాలించారు పోలీసులు పుస్తకాల గిడ్డంగి ద్వారం వద్ద పోలీసులు వచ్చినిలబడ్డారు ఆ భవనం ద్వారంలో నుండి వెలుపలికి వస్తున్న వ్యక్తిని పోలీసులు ఆపివేశారు అవ్యక్తి ఆస్వాల్డ్ అని పోలీసులు తర్వాత గుర్తించారు అప్పుడు తాను అదేభవనంలో పనిచేస్తున్నానని గలభామిటో చూద్దామని వెడుతున్నానని చెప్పగా పోలీసులు వదలివేశారు.

45 నిముషాల అనంతరం పరిత్యక్తులా నికి వాలుచుమ్మళ్ళ దూరాన ఒకవ్యక్తి గస్తీపోలీసు అధికారి టిప్పిట్‌తో మాట్లాడుతూ ఉండగా ఆయన అక్కడ బస్సుకోసం చూచుకొనుచున్నానని ఇంతలో వారు ఇరువురు మరణించారు. గాయపడిగా చూసుకొన్నానని ఆ అనుమానితుడు పిస్తోలు తీసి పోలీసుఅధికారిని కాల్చాడని ఒక మహిళ చెప్పింది. పోలీసు అధికారి తనతో ఏదో చెప్పబోయి పిత్తిపలాడనీ మాట పెగలకుండా ముందే కన్నుమూసాడని, ఆ మహిళ చెప్పింది. ఆలోగానే వాంతకుడు అక్కడినుండి ఇంకొక ప్రదేశానికి వెళ్ళాడు ఆప్రాంతాన్నంతా పోలీసులుగాలించారు,

మరికొంత సేపటిలో అక్కడికి అరమైలు దూరంలోఉన్న ఒక సినిమా హాలులో గేటుకాపలాదారు పోలీసులను పిలిచి ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్నట్లు చెప్పాడు. పోలీసులు హాలును ముట్టడించారు. ఆస్వాల్డ్‌ను వారు సమీపించేలోపే పిస్తోలుతో కాల్చాలని అతడు యత్నించాడు. కాని అప్పుడు ప్రేలలేదు పోలీసుఅధికారులు అతనిపైపడి లోబరుచుకొని సంకెళ్ళు వేశారు, అయినా ఎంతో పెనుగులాడాడే. అతడు వారికి లొంగలేదు.

పోలీసులు సంకెళ్లువేసి తీసుకుపోతుండగా "అదంతా అయిపోయింది" అని ఆస్వాల్డ్ అన్నాడట.

తర్వాత అనుమానితుని పోలీసు కార్యాలయంలోకి తీసుకు వెడుతుండగా ప్రెసిడెంట్ కెన్నెడీని నేను చంపలేదు. మరెవరినీ చంపలేదు ఇదంతా ఏమిటో నాకు తెలియదు" అని ఆస్వాల్డ్ అక్కడి విలేఖరులకు వివరించేట్టుగా అరిచాడు.

సైనికాధికారుల మృతిపట్ల శాసనసభ సంతాపం

హైదరాబాద్, నవంబర్ 23 (పి. యస్. యస్.)

ఐదుగురు ఉన్నత సైనికాధికారులు నిన్న విమాన ప్రమాదంలో మరణించిన సంఘటనను గూర్చి రాష్ట్ర శాసనసభలో ప్రస్తావిస్తూ ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డి, "దేశానికి తీరనినష్టం వాటిల్లిందని" అన్నారు. మరణించిన సైనికాధికారుల కుటుంబాలకు ఆయన తన సానుభూతిని తెలిబుచ్చారు.

ప్రతిపక్షనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ముఖ్యమంత్రి అభిప్రాయాలతో ఏకీభవించారు.

సైనికాధికారుల మరణం వల్ల దేశంలో రక్షణ కృషికి తీరని ఆఘాతం కలిగిందని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ నాగభూషణం (యు.డి.యఫ్) శ్రీ రామచంద్రరావు దేశ్‌పాండే (స్వతంత్ర) ప్రసంగించారు. ఆతరువాత స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగించారు.

మరణించిన సైనికాధికారులపట్ల గౌరవసూచకంగా సభ్యులు రెండునిముషాలపాటు మౌనంపాటించారు. పిమ్మట సభను అరగంట సేపు వాయిదావేశారు.

వచ్చేవారం రాజ్యసభలో ప్రెస్‌కౌన్సిల్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 23 (పి.టి.ఐ)

వచ్చేవారం ప్రారంభంలో ప్రెస్ కౌన్సిల్ బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టబడగలదని తెలుస్తున్నది.

పంచాయతీ బిల్లుపై అసెంబ్లీ చర్చకు మంత్రి సమాధానం

(1వ పేజీ తరువాయి)

అన్నారు.

బిల్లు చాలా పెద్దదిగా ఉన్న మాట నిజమే మామూలు సర్పంచ్ బిల్లులోని అంశాలన్నిటినీ పరిశీలించి పాటించగలగడం దుస్సాధ్యమే అందుచేత సంక్షిప్త నిబంధనావళిని ప్రభుత్వం సిద్ధం చేయ సంకల్పించి చట్టంలోని ముఖ్యాంశాలు అందులో ఉంటాయి అని మంత్రి తెలిపారు

పంచాయతీల పునర్విభజనపై అన్ని పార్టీల నాయకులతో సమాలోచనలు

కొత్త పంచాయతీల పునర్విభజనపై సమగ్రంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్న అమరావతి గూర్చి చెబుతూ ఈ విషయంపై నిబంధనలు రూపొందించడానికి ముందువర్షాలలోని అన్ని పక్షాల నాయకులతో సమాలోచనలు జరపడానికి తన కెట్టి అభ్యంతరం లేదనికూడా మంత్రి ప్రకటించారు.

ఎవరైనా చోట్లా షెడ్యూల్డు కులాలకు షెడ్యూల్డు తెగలకుస్థానాల రిజర్వేషనుకుఅధికారంవివరణద్వారాబిల్లులో అవకాశం కల్పించ బడగలదని కూడా మంత్రి ప్రకటించారు

ప్రతిపక్ష సభ్యులు ఆరోపించినట్టు అసంఖ్యాకంగా చిన్నచిన్న పంచాయతీల నేర్పరచి గ్రామాల ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలన్న తలంపు ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టీకరించారు.

ఆతరువాతక్లాజువారీచర్చసందర్భంలో శ్రీ పి సుందరయ్య ఇంకా తదితరులు ప్రతిపాదించిన ఒక సవరణపై ప్రసంగిస్తూ "పంచాయతీ గ్రామాన్ని" ఇంకా స్పష్టంగా వివరించే అవకాశాన్ని పరిశీలించడానికి తనకు అభ్యంతరం లేదని చెబుతూ శీర్షికలను పరిశీలనను మంగళవారంనాటికి వాయిదావేయవలిసిందిగా కోరారు.

మూడవక్లాజు పరిశీలన, దానికి ఎచ్చిన సవరణల పరిశీలన మంగళవారం నాడు జరుగుతుంది

పంచాయతీల పునర్విభజన ఇంకా తదితర అంశాలను ఉన్నతాధికార కమిటీ పరిశీలిస్తున్నది. పంచాయతీరాజ్ సంస్థల నుండి సాంఘిక సంక్షేమాన్ని వేరు పరచే విషయాన్ని కూడా పరిశీలించాలని ఈ కమిటీనే కోరడం జరిగింది. ఆ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించగలదని మంత్రిప్రకటించారు.

షెడ్యూలు ఫలాలు, షెడ్యూల్డు తెగలు మెజారిటీసంఖ్యలో ఉన్నప్రాంతాలలో ఇంకా రిజర్వేషన్లు కల్పించడం అనవసరమంటూ ఏజన్సీప్రాంతాలలో ఈచర్య అవసరమేకాబట్టి గవర్నరుకుగల ప్రత్యేకాధికారాలనుపురస్కరించుకొనిఅందుకు అవకాశంకల్పిస్తూ ప్రత్యేకఉత్తర్వు జారీ చేయవచ్చునని ఆయన చెప్పారు.

ఏజన్సీప్రాంతాలలో 1969 వరకు పంచాయతీ ఎన్నికలను వాయిదావేసే విషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదనికూడా ఆయన అన్నారు.

పంచాయతీ సభ్యులను వెనక్కు రప్పించడానికి వోట్లర్లకురికాల్ హక్కు కావాలన్న అభ్యర్థనను మంత్రి తోసిపుచ్చారు.

న్యాయ పంచాయితీలలో వాదవతైన్యాయవాదులు హాజరుకావడానికి అమతి ఉండాలన్న అభ్యర్థనను కూడా ఆయనతోసిపుచ్చారు.

న్యాయ పంచాయతీల తీర్పుల అప్పీళ్ళు స్వీకరించే అధికారాలు క్రింది సివిల్, క్రిమినల్ కోర్టులకు లేవు. హైకోర్టుకు మాత్రం ఆ అధికారాలు ఉంటాయిఅని ఆయన తెలిపారు.

దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని ఆయన అన్నారు.

పంచాయతీల పరిపాలనా విధులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు, పంచాయతీరాజ్ కమిషనరుకు అప్పగించడంపై వచ్చిన విమర్శకు జవాబుచెబుతూ గ్రామాలలో ప్రస్తుతమున్న పరిస్థితుల దృష్ట్యా కొంతవరకు పరిపాలనాధికారం ప్రభుత్వాధికారులచేతుల్లో ఉండడం అవసరమని ఆయన అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై రహస్య నివేదికలుపంపే అధికారం సర్పంచులకు ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి ఈ పర్యాటు పరిపాలన సక్రమంగా సాగడానికి దోహదకారి కాగలదని ఆయన తమ అభిప్రాయం ప్రకటించారు. పంచాయతీ సమితుల అధ్యక్షులు బి డి ఓలకుమధ్య, ఎలాంటి సంబంధాలుంటాయో అలాంటి సంబంధాలే పంచాయతీల సర్పంచులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు మధ్యమంటాయని ఆయన వివరించారు.

పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక రహస్య వోటింగ్ పద్ధతి ప్రకారం జరుగుతుందని బిల్లులో సూచించినట్లు వోటర్ల పట్టికల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన వల్లనే నని, అందువల్ల అక్రమవ్యవహారాలు దురాచారాలుజరిగే అవకాశమేలేదనిమంత్రిఅన్నారుఅసెంబ్లీ నియోజకవర్గాలవోటర్లపట్టికలనే పంచాయతీల ఎన్నికల కోసం ఉపయోగించడం జరుగుతుందని జనవరి ఆఖరు వరకు సమోదయ్యే పేర్లు వోటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందని కూడా మంత్రి స్పష్టీకరించారు

అంతకుముందుప్రతిపక్షనాయకుడు శ్రీ పి సుందరయ్య చర్చనుముగిస్తూ ప్రసంగించారు. బిల్లువల్ల ఏమైనాప్రయోజనం ఉండాలనుకొంటే మొత్తం బిల్లును ఆమూలాగ్రం మార్చాలని శ్రీ సుందరయ్య అన్నారు

బిల్లుప్రకారం 500, 300 జనాభాకు కూడా పంచాయతీ ఉండడానికివీలు దని గ్రామాలను గుప్పిటలో పెట్టుకోవడానికే చిన్నచిన్న పంచాతీలను అనేక సంఖ్యలో ఏర్పాటుచేస్తున్నారని, వాటి ద్వారా పంచాయతీ సమితులను జిల్లా పరిషత్తులనుకూడా తమ స్వాధీనంలో ఉంచుకోవడానికేఅధికారపార్టీఈచర్యకు పూనుకున్నదని శ్రీ సుందరయ్య ఆరోపించారు, ఈ యత్నాన్ని కొనసాగించడంవల్ల గ్రామాలలో నేడున్న ఐక్యత దెబ్బతింటుందని అనీతికి, అన్ని రకాల అక్రమ వ్యవహారాలకు పంచాయతీలు అలవాలమైపోతాయని శ్రీ సుందరయ్య హెచ్చరించారు.

స్వలాభాపరుల, స్వార్థశక్తుల ప్రాబల్యం నుండి గ్రామాలను రక్షించాలంటే పోటీకనే పార్టీలకు దామాషా పద్ధతిపై ప్రాతినిధ్యం ఇవ్వడం మంచిదని ఆయన సూచించారు.

పంచాయితీసభ్యుల విశ్వాసంకోల్పోయిన సర్పంచును తొలగించడానికి సామాన్య మెజారిటీ చాలునని ఆయన అన్నారు.

పంచాయితీరాజ్ కమిషనర్‌కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు విపరీతమైన అధికారాలివ్వడంవల్ల ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేయడమే కాగలదు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు సర్పంచులకు లోబడి పనిచేయాలని పంచాయతీ సభ్యులను ఉపసంహరించడానికిగాను వోటర్లకు రీకాల్ హక్కు ఉండాలని కూడా ఆయన అన్నారు.

నిబంధనలను అతిక్రమించే పంచాయితీలపై 100 నుండి 1000 రూపాయిల వరకు జరిమానాలు విధించే నిబంధనను మార్చి నామమాత్రపు జరిమానాలు విధింపునకుమాత్రమే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.

నిర్బంధ సేవాంశాన్ని కాంగ్రెస్ సభ్యులు కూడా విమర్శించారని, పౌరుల ప్రాథమిక స్వతంత్రాలకది విరుద్ధమని ఆ నిబంధనను తొలగించాలని శ్రీ సుందరయ్య అన్నారు. కాన్సిలిడేషన్ బోర్డుల పర్యాటు మంచిదే కాని న్యాయపంచాయితీల స్థాపనకు కల్పించిన అవకాశాన్ని మాత్రం తొలగించాలని ఆయన అన్నారు.

ప్రజలు సాంఘికంగాను, ఆర్థికంగాను వెనుకబడిన స్థితిలో లేనప్పుడే ఇలాంటి సంస్థలను అభివృద్ధి పరచడానికి వీలుంటుంది కాని ప్రజలు బలహీనులుగా ఉన్నప్పుడు ఈ సంస్థలు ప్రజాపీడనకారి దారితీస్తాయని ఆయన అన్నారు.

"సర్పంచ్"కు బదులు "అధ్యక్ష" అనే మాటను ఉపయోగించాలని సూచిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బిల్లువారి చర్చ సందర్భంలో ఒక సవరణను ప్రతిపాదించారు.

ఈ సందర్భంలో సభ సోమవారం ఉదయం 8-30గ. ల. వరకు వాయిదా పడింది.

కైరాన్ పైదాస్ కమిషన్ విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 23 (పిటిఐ)

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ పై వచ్చిన ఆరోపణల దర్యాప్తు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నియమించిన దాస్ సంఘం నేడక్కడ తొలిసారిగా సమావేశమై ఉభయపక్షాలకు తమ వాఙ్మూలాలు సమర్పించుకోవడానికి అవకాశమిచ్చేందుకుగాను డిసెంబరు 28వ తేదీ నాడు తిరిగిసమావేశం కావడానికి నిర్ణయం కైకొన్నది.

దర్యాప్తు సంఘం లాంఛనప్రాయంగా నేడు విచారణ ప్రారంభించిన సందర్భంలో శ్రీ కైరాన్ కూడా హాజరైనారు.

మాస్టర్ తారాసింగ్, చౌధరీదేవీలాల్ అబ్దుల్‌గనీఖార్, ఇంకా జూలై 18నాటి మేమొరాండమ్‌పై సంతకాలు చేసిన తదితరులుకూడా దర్యాప్తుసంఘం తొలి సమావేశానికి హాజరైనారు

దర్యాప్తు సంఘంలో శ్రీ యస్.ఆర్. దాస్ ఏకైక సభ్యులు.

రాష్ట్రపతికిజూలై 13న మెమొరాండమ్ సమర్పించినవారిని డిసెంబరు 7న తమ వాఙ్మూలాలు అందజేయాలని శ్రీ దాస్ ఆదేశించారు. ఏ సమాధానం అందజేయడానికి శ్రీ కైరాన్‌కు అరోజునుండి 15రోజులగడువు ఇచ్చారు

వాఙ్మూలాన్ని, సమాధానాన్ని పరిశీలించి సక్రమంగా విచారణప్రారంభించడానికి ఒకవారం రోజులు పడుతుందని శ్రీ దాస్ పత్రికావిలేకరులకు చెప్పారు.

వివిధ రాజ్యాల అధినేతల సంతాపం

(1వ పేజీ తరువాయి)

నని బ్రిటిష్ ప్రధానిహ్యూమ్ తమసంతాప ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ కూడా కెన్నెడీకి జోహార్లు సమర్పించారు.

జపాన్ ప్రధాని సంతాపం

కెన్నెడీదుర్మరణంపట్ల సంతాపంవ్యక్తిస్తూ జపాన్ ప్రధాని హాయట్ ఇకేడా చక్రవర్తి హిరోహిటోలు వైట్ హౌస్‌కు సందేశాలు పంపారు.

పశ్చిమ బెర్లిన్ మేయర్ సంతాపం

కెన్నెడీ మరణంతో బెర్లిన్ ఒక మిత్రుడిని కోల్పోయినదని పేర్కొంటూ పశ్చిమ బెర్లిన్ మేయరు విల్లీ బ్రాంట్ సంతాపం ప్రకటించారు.

ఐర్లండ్ సంతాపం

కెన్నెడీ దుర్మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ ఐర్లండ్ అధ్యక్షుడు డి వెలేరా ప్రధాని సీలెయాన్ ఉభయులూ సందేశం పంపారు

టిటో సంతాపం

కెన్నెడీ హత్యపట్ల సంతాపం ప్రకటిస్తు యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు సందేశ పంపారు

స్వీడన్ ప్రధాని

అమెరికాలో నీగ్రోల స్వాతంత్ర్యానికి పోరాటం జరిపిన మహనీయుడని కెన్నెడీకి స్వీడన్ ప్రధాని ఎల్లాండర్ శ్రద్ధాంజలి ఘటించారు

గ్రీస్‌రాజు సంతాపం

కెన్నెడీ మరణం పట్ల గ్రీస్ రాజు పాల్. ప్రధాని పాపన్‌డ్రేట్ ఉభయులూ సంతాపం ప్రకటించారు

స్పెయిన్ మంత్రివర్గ సమావేశం వాయిదా

కెన్నెడి హత్యావార్తా చేరగానే స్పెయిన్ మంత్రివర్గ సమావేశాన్ని ఫ్రాంకో వాయిదా వేసారు.

బెన్ బెల్లా సంతాపం

కెన్నెడీ మరణంపట్ల అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా సంతాపం ప్రకటించారు. ఈ వార్త తమనెంతో కదలించివేసిందని అమెరికా రాయబారికి ఆయన తెలిపారు.

ఎలిజబెత్ సంతాపం

కెన్నెడీ దుర్మరణం వార్తతనకెంతో బాధకలిగించినదని పేర్కొంటూ లండన్ జాన్సెన్ నూ, శ్రీమతి జ్యాలిస్ కెన్నెడీకి బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ సంతాప సందేశం పంపారు.

అమెరికా కాంగ్రెస్ సమావేశాల వాయిదా

వచ్చే వారంలో జరపవలసిన అమెరికా కాంగ్రెస్ సమావేశాన్ని కెన్నెడీ మరణంపట్ల సంతాప సూచకంగా వాయిదా వేస్తున్నట్టు వాషింగ్టన్‌లో ప్రకటించారు.

రహస్యసమావేశం జరుపుతున్న అమెరికా సుప్రీంకోర్టు ఈ వార్తచేరగానే సమావేశాన్ని వాయిదా వేసారు.

ఉపరాష్ట్రపతి జోహార్లు

జబల్‌పూర్, నవంబర్ 23 పి.టి.ఐ

ప్రెసిడెంటు కెన్నెడీ శాంతికిమ్మాం ఉత్తమ లక్ష్యసాధనకు ప్రాణాన్ని త్యాగం చేసారని ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ అన్నారు.

మిక్కిలి విచారకరమైన యీ వార్త విని యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో మునిగిపోయిందని. ఒక రోజు పాటు పర్యటించడానికి యిక్కడికి వచ్చిన డాక్టర్ హుసేన్ అన్నారు.

అమెరికా రాష్ట్రాధ్యక్షుడుగా స్వర్గీయ కెన్నెడీ పలు ప్రపంచ పరిణామాలపై తమ ప్రభావాన్ని చూపినట్టి వ్యక్తులు ఒకరుఅయినని ఆయన యిచ్చిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల పైలట్ సస్పెన్షన్‌లో కెన్నెడీ హత్యను గూర్చి అయనకు తెలియజేసినప్పుడు" అది చాలా విస్మయంకలించే వార్త"అని డాక్టర్ హుసేన్ అన్నారు

హత్య గావింపబడిన కెన్నెడీ పట్ల విమాన ప్రమాదంలో మరణించినఉన్నత సైనికాధికారులపట్ల గౌరవసూచకంగా ఉపరాష్ట్రపతి నేడు తమ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. లాంఛనప్రాయంగా జరిగిన స్కూల్ భవనాల శంకుస్థాపనకు మాత్రం హాజరైనారు.

కెన్నెడీ సతికి నెహ్రూ సంతాప సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 23 (పి.టి.ఐ)

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శ్రీమతి కెన్నెడీకిపంపిన ఒక సంతాప సందేశంలో ప్రెసిడెంట్ కెన్నెడీ హత్యను. "విరిగాడు చేసేపనిగా" వర్ణించారు.మిక్కిలి తెలివిగల రాజకీయ వాదిని వ్రసంచంకోల్పోయిందని ఆయన అన్నారు.

భౌతిక కాయానికి అంత్యక్రియలు

వాషింగ్టన్, నవంబరు 23 (ఎ పి ఎఫ్ పి. రాయిటర్)

కెన్నెడీ భౌతిక కాయానికి వెయిటు మసు చర్చిలో వచ్చు సోమవారంనాడు అంత్యక్రియలు జరుగుతాయని వైట్ హౌస్ నేడు రాత్రి ప్రకటించింది.

ORIGINAL RaceK REGD.



లాంతరులు
350 కాండ్లు పవరు
ఈ రంగంగ
దీనికి
ఒక దానికి
IS:1384
రైజ 2
స్టాండర్డ్ మార్కు

డిస్ట్రిబ్యూటర్లు:
ఎఫ్. రాసెక్ & కంపెనీ ప్రైవేట్ లి.
బొంబాయి-2 పో.బ. నం. 2006
కలకత్తా-1 పో.బ.నం. 2121
మద్రాసు-1 పో.బ.నం. 1248

CHANDRIKA AYURVEDIC TOILET SOAP



S.V. PRODUCTS, IRINJALAKUDA
Br. BANGALORE & HYDERABAD.

బ్రాంచీలు
32, ఎమ్. ఎఫ్. నోరోన్హారోడ్, బెంగుళూరు, ఫోన్: 73206
5-8-186, నాంపల్లిర

ఉస్మానియా యూనివర్సిటీ

పి.యు.సి. పి.పి.సి. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Nov. 23.

The following is the Provisional List of successful candidates who appeared for the Pre-University Course (Science) examination of Osmania University, held in September, 1963:—

I. CLASS IN ORDER OF MERIT

217 Syed Hamid; 903 Gajanan Kale; 73 996 273 1062 1001 1270.

II CLASS IN ORDER OF ROLL NOS.

Roll Nos:— 7 8 10 11 15 17 19 29 30 34 37 41 43 44 54 57 61 62 64 68 74 75 79 85 94.
101 04 15 18 30 31 34 39 41 42 51 61 62 70 78 80 84 98.
201 11 15 16 27 32 36 42 45 69 70 72 79 80 84 89 90 91.
308 18 27 44 64 67 68 74 79 81 88 98.
401 02 09.
910 11 14 24 27 29 43 44 46 49 56 61 65 72 74 83 84 91 92 95 97
1002 03 04 05 07 08 12 21 22 26 27 30 33 34 37 44 45 47 55 67 69 99.
1103 107 108 109 110 112 118 154 162 172 187 188 189 192 193 198.
1213 214 217 219 228 229 230 234 235 237 240 243 251 275

PASS CLASS IN ORDER OF ROLL NOS.

Roll Nos.—13 14 18 20 31 36 38 45 46 47 48 50 52 69 71 76 80 98.
100 06 09 11 16 21 23 24 25 35 36 37 46 47 49 60 66 67 71 72 79 81 87 88 90 95.
200 03 07 18 28 31 38 39 43 44 47 48 51 52 53 58 59 63 66 71 74 75 76 82 86 88 97.
302 04 05 07 12 13 15 19 24 25 32 33 34 36 40 45 46 50 54 55 58 63 66 71 76 77 78 84 85 86 89 92 93 95 96 99.
400 05 10 12 15 19 25.
837.
903 21 22 23 37 39 51 54 63 88 90.
1011 14 15 40 52 53 58 61 63 65 66 70 71 74 82 85 89 94 99.
1113 116 119 122 124 152 156 176 179 183 196 197 199.
1200 209 210 211 220 232 233 236 242 244 250 256 258 265 266 268.

The following have completed the examination:—

Roll Nos.—428 33 42 43 44 45 48 49 50 51 52 54 55 60 61 62 64 65 68 70 79 81 82 85 86 89 90 92 94 95.
503 04 05 10 18 20 21 22 24 25 26 29 30 36 37 38 39 41 43 47 50 57 60 62 64 66 67 68 70 73 74 75 76 85 87 93 98.
600 03 04 05 08 09 20 21 22 23 24 30 31 32 33 34 39 42 44 45 46 47 48 53 55 56 57 58 86 87 91 92 93 95.
705 06 08 12 13 14 15 16 18 19 21 25 27 30 31 33 39 41 42 43 44 47 48 49 50 51 53 54 55 58 59 61 63 65 66 67 69 70 71 76 81 82 84 85 86 88 92 94 97 98.
803 04 05 12 14 16 17 21 25 26 28 31 32 33 35 36 37 38 40 42 43 46 49 55 58 61 63 64 65.
1278 279 290 293 294 297.
1301 302 304 305 311 312 313 316 327 324 325 326 327 328 329 331 332 333 334 349 351 354 355 358 360 363 370 371 373 374 375 376 377 378 380 385 386 389 391 392 394 395 396 399.
1400 412 415 417 418 421 422 423 431 437 441 442 444 445 446 449 451 453 455 456 457 458 460 464 465 469 470 471 472 474 476 478 479 480 481 482 490 495 496.
1500 504 506 507 513 515 516 517 527 532 533 534 535 536 537 538 543 547 551 554 555 556 557 558 562.

The following is the Provisional list of successful candidates who appeared for the Pre-University Course (Humanities) examination of Osmania University held in September, 1963:—

I CLASS

2606 Ganapathi Rao Ganti

II CLASS IN ORDER OF ROLL NOS.

1602 605 619 621 626 650 651 659 662 663 665 668.
1717 1720
2312 346 371 380.
2404 431 481 483 494.
2538 548 591.
2602 604 607 611 615 622 624.

PASS CLASS IN ORDER OF ROLL NOS

1603 064 622 628 630 634 655 660 664 679.
1705 706 715 730
2310 311 319 322 324 340 343 344 349 395.
2403 429 437 443 480 482
2534 536 543 588 594 596 599
2605 608 609 610 617 623 627.
2714.

The following have COMPLETED the examination —

1682 683 685 686 688 690 692 693 696 697 698 699.
1700 701 702 737 743 745 747 748 749 750 751 752 756 757 758 759 761 762 768 771 772 774 775 776 781 782 789 792 794 795 799
1800 803 804 806 807 810 812 813 814 817 818 819 821 822 831 832 834 835 836 837 839 850 854 855 858 859 862 863 866 882 883 884 885 886 888 890 895 896 899
1900 901 907 908 910 911 916 917 924 926 928 929 930 931 932 936 937 938 941 942 943 945 948 958 961 966 970 973 974 975 976 978 984 985 988 989 991 992 993 994 995 996.
2001 02 04 09 10 12 15 19 21 23 24 27 28 29 34 36 37 38 47 51 52 55 62 64 65 66 82 84 93 94 96 97 98.
2101 106 110 111 112 113 117 119 120 123 127 129 130 132 135 136 137 140 145 147 150 151 156 157 158 160 161 162 163 166 168 169 170 173 175 176 178 180 181 192 199.
2201 202 203 204 217 220 232 235 237 238 239 242 243 246 256 266 270 271 272 273 274 275 278 288 291 296 298 299.
2301 302 305 315 321 326 330 334 335 336 337 351 353 359 361 363 364 366 368 369 383 384 388 390 391 392 393 394.
2400 408 410 411 417 418 419 420 421 423 424 427 433 438 439 446 450 452 455 457 460 463 464 470 491.
2508 510 512 513 514 516 517 520 521 522 523 525 526 527 529 530 532 533 555 563 565 566 569 571 572 574 576 578 580 581 582 585
2638 639 640 641 643 644 646 650 655 656 658 670 674 675 676 677 678 679 686 687 690 691 692 694 695 696 697 698 699.
2702 703 705 706 707 709 710 711 716

Diploma In Medical Radiology

Result of Diploma in Medical Radiology (D.M.R) Part II Examination, held in October 1963.

The following is the Provisional Lits of successful candidates:—

Roll Nos. 1 & 2 have passed the Examination.

P. P. C. Results

Results of the pre-professional (Pre-Agriculture. Pre-Veterinary, Pre-B.D.S. and Pre-Medicine) and M.B.B.S.I. (Integrated) Examinations held in September 1963.

The following is the Provisional List of successful candidates:—

M.B.B.S. (Integrated)

PASS

3 4 8 9 11 12 15 18 19 20 33 35 39 40 41 42 44 46 56 97 99 101 103 104 105 106 110.

The following have completed the examination:— 21 22 23 24 25 26 27 29 30 64 67 68 71 73 74 75 76 77 78 79 80 81 82 83 86 87 89 90 91 92 116 118 119 122 123 124 125 126 129 130 131 132 133 136 138 140 141 142 143 144.

The following candidates who have failed in one subject only, as mentioned against their Roll Numbers, are permitted to proceed to the next higher class of the relevant course. They shall not be allowed to appear at the next higher examination unless they pass in the subject, in which they have now failed.

6 English; 7 English; 16 Chemistry; 31 English; 32 English; 36 English; 38 English; 45 English; 47 English; 48 English; 50 English; 52 English; 57 English; 93 English 94 English; 95 English; 98 English; 100 English; 107 English; 109 English; 111 English; 114 English; 115 English

Pre-Medicine

The following have completed the examination:— 147 151 and 152.

Roll No. 148 has passed the examination but has forefeited his seat in accordance with the Press Note dated 17th May. 1960

Pre-Agriculture

PASS

156 166 168 171 172 173 176 177 178 180

The following have completed the examination:— 182 183 184 and 185.

The following candidates who have failed in one subject only, as mentioned against their Roll Numbers, are permitted to proceed to the next higher class of the relevant course. They shall not be allowed to appear at the next higher examination unless they pass in the subject, in which they have now failed.

155 Physics; 157 English; 162 English.

Pre-Veterinary

PASS

187 196 197 199

The following have completed the examination:— 200 201 202 203 204 205 and 206

The following candidates who have failed in one subject only as mentioned against their Roll Numbers, are permitted to proceed to the next higher class of the relevant course They shall not be allowed to appear at the next higher examination unless they pass in the subject, in which they have now failed.

186 English; 190 English

Pre-B.D.S.

PASS

208 209 211 212 213 220

The following have completed the examination.— 215 216 217 218 222.

అమర్య ప్రధాని నెహ్రూ అమెరికా పర్యటనపై వెళ్లినప్పుడు కెన్నెడీతో

బలియైపోయిన ఆదర్శవాది

రహస్యంగా పొంచిఉండి ప్రెసిడెంట్ కెన్నెడీని హత్య చేసిన హంతకుడు అమెరికా కంటున్న సుందర స్వప్నాన్నే అంత మొందించాడు

ప్రజలువిధులలో భోరున ఏర్పాటుచేసే ఆశ్చర్య పడవలసినదేమీ లేదు.

కెన్నెడీతో అనేక మంది అమెరికన్లు ఏకీభవించలేదు. కొందరొక సమస్యపై వైతే మరికొందరు మరో సమస్యపై ఆయన విధానాలను వ్యతిరేకించారు.

కాని ఆయన విభిన్న స్వరూపాలు కలవాడు ఎదురంటే పేర్వేరు వ్యక్తులకు ఆయన పేర్వేరు స్వరూపాలు కనవస్తుండేవి.

ప్రతివ్యక్తికి ఆయనలో వదో ఒక లోపాన్ని తాను కంటున్న స్వప్నాలు, అమెరికా జీవన విధానాని మంచిదిని, లాభకరమైనదని, వాంఛనీయమైనదని తాను భావిస్తున్న వదో అంశం తప్పకుండా కానవచ్చేది.

అందుచేత మొత్తంమీద చూచినప్పుడు ఆయనలక్షలాదిప్రజలకు ఒక ఆదర్శ వ్యక్తిగాను ప్రెసిడెంట్ గాను కనిపిస్తుండేవాడు

ఆయన యువకుడు, శక్తిమంతుడు. దృఢశరీరుడు. ధనికుడు అందగాడు, చమత్కారి, మేధావి,అపార లోకజ్ఞానం కలవాడు.

మీదుమిక్కిలిఆయనకుప్రజలనుగురించి తప్ప మరోవిషయాన్నిగురించి పట్టింపు లేదు.

ఆయన ధర్మప్రవర్తనుడైన భర్తగా తండ్రిగా తన భార్యకు పిల్లలకు సుదీర్ఘమైన ఆనందకరమైన జీవనాన్ని ఇస్తాడని అంతా అనుకొన్నారు.

తను వృత్తిగా ఎన్నుకొన్న రాజకీయాలలో ఆయన చిన్నవయసులోనే అత్యున్నతస్థానాన్ని అందుకొన్నారు.

ప్రెసిడెంట్ గా ఎవరాయనతో ఏ విషయంపైన వ్యతిరేకాభిప్రాయం కలిగి ఉన్నప్పటికీ, ప్రజలు తనకప్పగించిన పనిని ఆయన పనిలాగే దీక్షతో నిర్వహిస్తూ వచ్చారు. ఇదెవ్వరూ కాదన లేరు. ఆయన రాత్రనక పగలనక పని చేశారు.

ఆయన ఆకస్మిక, హింసాయుత మరణం వార్త వినగానే అమెరికా మారుమూలలలో కూడా చెలరేగిన అత్యంత తీవ్ర సంచలనమే దేశం ఆయనకు సమర్పించిన మహత్తర జోహారు.

మానవతావాది కెన్నెడీ మరణం దేశమంతటా సంతాపాన్ని, విషాదాన్ని, దిగ్భ్రాంతిని కలుగజేసినది.

క్రోధం అనేది తొలి ఆవేశంలో కూడా ఎక్కడా అంత ఎక్కువగా కానరాలేదు అయితే ఒక రాజ్యాధినేత ఈ విధంగా దారుణంగా హత్య చేయబడ్డప్పుడు ప్రజలలో క్రోధావేశం కట్టలు తెంచుకొని ప్రవహించడమన్నది అత్యంత సహజమే. అటువంటి క్రోధం, విషాద సముద్రంలో ఎక్కడో మునిగిపోయి కానరాకుండా పోయిందంటే ప్రజలకు కెన్నెడీ మరణం ఎంత సంతాపాన్ని కలిగించినదో స్పష్టమవుతుంది.

జీవిత సంగ్రహం

ప్రెసిడెంట్ జాన్ ఫిట్ గెరాల్డ్ కెన్నెడీ ప్రస్తుత వయస్సు 46 సంవత్సరాలు 1961వ సంవత్సరం జనవరి 20వ తేదీన అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించారు.

బోస్టన్ పట్ట ప్రాంతంలో 1917 మే నెల 29వ తేదీన జన్మించారు. రొట్టీ పిట్ గెరాల్డ్ కెన్నెడీ, జోసెఫ్ పి. కెన్నెడీల క్షేమీయ సంతానంలో నాలుగవ మేయరీ జాన్ ఫ్రాన్సిస్ ఫిట్ గెరాల్డ్ కుమార్తె యీయనతల్లి ఈయనతండ్రి అమెరికా ప్రభుత్వంలో ఉన్నతపదవులను నిర్వహించారు

అమెరికా ఈశాన్య ప్రాంతంలోని న్యూ యింగ్లాండ్ రాజకీయ జీవితంలో ప్రసిడెంట్ కెన్నెడీ కుటుంబంలాంటి ప్రముఖ పాత్ర వహించింది. కెన్నెడీ రొమన్ కేథలిక్ మతస్థుడు. వారి పూర్వీకులు ఐర్లాండ్ దేశస్థులు.

లోస్టన్‌లో ఆయనప్రాథమిక విద్యాభ్యాసం జరిగింది తరువాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్సులో చదివారు హెరాల్డ్ జె. లాస్కీ వద్ద యీయన చదువుకున్నారు.

హార్వార్డ్ యూనివర్సిటీలోను మస్సాచుసెట్స్‌లోను ఆయన ఉన్నత విద్య నభ్యసించారు.

యుద్ధకాలంలో ఆయన సొంతకోర్కె మీద పసిఫిక్ సముద్రంలో కూలిపోయిన డోలాంచి కమాండరుగా పనిచేశారు.

ఆయన పౌరాధికారిగా కమాండ్ చేస్తున్నటార్పెడోలాంచిని 1943 ఆగస్టులో జపానువారు రెండుగా పగలగొట్టినప్పుడు. కెన్నెడీ ధైర్యం నాయకత్వంవల్ల చాలామంది రక్షించబడ్డారు. ఆయనకు తీవ్రగాయాలు తగిలినా ఆయన వాటిని లెక్కచేయక తన సహచరులను రక్షించడానికి కృషిచేశారు

కెన్నెడీకొంతకాలంజర్నలిస్టుగాకూడా పనిచేశారు.హార్ట్స్ న్సియోఆక్షవర్గాన్నించి 1948లో ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు 1952వ సంవత్సరంలో ఆయన సెనేటుకు ఎన్నికయ్యారు 1956వ సంవత్సరంలో డెమోక్రాటిక్ పార్టీ ఆయనను ఉపాధ్యక్షపదవికి అభ్యర్థిగా నామినేట్ చేసింది. కాని కొద్దిలో ఆ అవకాశం ఆయనకు దక్కలేదు.

అప్పటి నుంచి ఆయన చాలా పట్టుదలతో ప్రచారాన్ని ప్రారంభించారు. 1960 లో డెమోక్రాటిక్ పార్టీ లాస్ ఏంజిల్స్‌లో సమావేశమై కెన్నెడీని అధ్యక్షపదవికి అభ్యర్థిగా నియమించింది.

1960 నవంబర్ 8వ తేదీన ఎన్నికలు జరిగాయి. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి రిచెర్డ్ నిక్సన్ మీద కెన్నెడీ విజయాన్ని సాధించారు. అమెరికా ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడిన వారిలో ప్రథమ రోమన్ కేథలిక్ మతస్థుడు, ఇంతవరకు అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన వారిలో మిక్కిలి పిన్న వయస్కుడు. 1961, జనవరి 20వ తేదీన అమెరికా అధ్యక్షులుగా పదవి స్వీకారం చేశారు.

కెన్నెడీ పరిపాలించిన మూడు సంవత్సరాల కాలంలోను, చరిత్రలోమిక్కిలి సంక్షోభకరమైన పరిస్థితులలో దేశాన్ని నడిపించారు. గత సంవత్సరం క్యూబా సమస్య తీవ్రరూపం దాల్చి మూడవ ప్రపంచ సంగ్రామం చెలరేగే పరిస్థితి దారి తీసినప్పుడు. కెన్నెడీ అతి జాగ్రత్తగా ప్రవర్తించి దానిని తప్పించారు.

ఇటీవల అణ్వస్త్ర నిషేధ పాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకుదోహదం చేశారు. నీగ్రోల హోరహక్కుల బిల్లును ప్రవేశపెట్టి, అమెరికా దక్షిణ రాష్ట్రాల వారి ఆగ్రహానికి గురైవారు. నీగ్రో విద్యార్థులకు శ్వేత జాతీయుల కళాశాలలలో ప్రవేశం కల్పించారు.

రాబోయే ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీకి అధ్యక్షత వదవికి రెండవసారి తన అభ్యర్థిత్వానికి ప్రచారం చేసే నిమిత్తం మూడు రోజులపాటు టెక్సాస్‌లో పర్యటనలో వున్నారు. అయనపర్యటనయింకాపూర్తికాకముందే యీ దుస్సంఘటన జరిగింది. (ఎ. పి.)

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietor at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

క్లియోపాత్రా

(6వ పేజీ తరువాయి)

రణరంగానికివెళ్ళనిచ్చారుకదా...." అన్నాడు అపోలోడరస్.

"ఆయనను అప్పుడు నీవు చూచి ఉండవలసింది. పూర్వంమాదిరిగానే సగర్వంగా నిర్భీకుడై ఎలా ఉన్నాడని" అన్నదామె. "నా పరిచారకులందరినీ సురక్షిత ప్రాంతాలకు పంపించివేయి నా అంగరక్షక దళం ప్రధానాధికారి ముగ్గురు వీరులు వర్తకుల వేషాలలో సీజరియన్‌ను ప్రస్తుతానికి ఈజిప్ట్ నుండి ఎక్కడికైనా తీసుకు వెళ్ళమనిచెప్పు నేనెక్కడికీ పారిపోను. నేను పోవడానికి ఇక సీజర్లు ఎవరూలేరు నేను ఉంటానని ఎవరూ ఊహించని చోటనే ఉంటాను. ఇంకేమైనా నీవు చెప్పవలసింది ఉందా?"

"నేను ఎల్లప్పుడూ మిమ్ములను ప్రేమిస్తూనే వచ్చానని మీరు తెలుసుకోవాలనే నా కోరిక" అన్నాడు అపోలోడరస్ వినయంగా.

"ఆసంగతినాకు మొదటినుంచితెలుసు. అపోలోడరస్. నేనునీకు అందుకు కృతజ్ఞురాలిని" అన్నదామె

వర్తకుల వేషాలలో అంగరక్షకులు సీజరియన్‌ను వెంటబెట్టుకొని వెళ్ళిన వెంటనే ఆమె తన పరిచారికలలో ముఖ్యులిద్దరిని వెంటబెట్టుకొని తన సమాధిమందిరానికి బయలు దేరింది ఇక్కడకి యోపాత్రా దేనినీ ఊహించి ఆందోళన చెందుతున్నదో సరిగా అదే ఆంటోనీ అనుభవంలో తెలిసివచ్చింది. ఆయన బలాలు ఆక్టేవియన్‌తో కలిసిపోయాయి నామమాత్రపు ఈజిప్టియన్ సైన్యం పూర్తిగా చెదిరిపోయింది

మిగిలినవారిలో తుదిక్షణాలలో తన యజమానిని విడనాడి శత్రుపక్షంలో చేరలేక రోమన్ బలాలు పైన విరుచుకుపడుతున్న సమయంలో రూఫియో తన కత్తితో పొడుచుకొని ప్రాణాలు వదిలాడు ఆంటోనీ ఏకాకిగా రణరంగంలో నిలిచాడు.

ఆంటోనీ మరోసారి రణరంగంనుండి పలాయనమై హుటాహుటిగా ఆలెగ్జాండ్రియాలో రాణిసౌధానికిచేరుకొన్నారు. చేతిలో విషపాత్రతో ప్రశాంతంగా కూర్చున్న అపోలోడరస్ మినహా అక్కడెవరూ లేరు. తన స్వప్నాల సర్వస్వం తన ప్రేయసి సమాధి మందిరానికి వెళ్ళినదని ఆసిరియన్ చెప్పగావిని ఆమె ప్రాణాలు విడిచిందని ఆంటోనీఊహించుకొన్నాడు రణరంగంలో రూఫియో చేసినట్లే అయనకూడా కత్తిదూసాడు.

"ఆమె కనిపెట్టుకొని ఉండవలసింది నేనుకూడా తనవెంట వస్తానని ఆమెకు తెలుసు" అన్నాడు ఆంటోనీ.

ఆరోమన్ వీరుడు వేలకూలడంచూడటంతో తానేదో తప్పుచేసినట్టు అనిపించి "ఆమె చనిపోయిందనే అభిప్రాయం మీకు కల్పించాను నిజానికి ఆమెనమాధి మందిరంలో సజీవంగానే ఉన్నది మీ కోసం ఎదురుచూస్తూ."

"క్లియోపాత్రా కనిపెట్టుకొని ఉన్నదని" అన్నాడు ఆంటోనీ స్పృహతప్పుతుండగా "జీవితముడియలింకామిగిలే ఉండవచ్చు. నీవుసాయంచేస్తే మనం అక్కడికి వెడదాం" అన్నాడాయన అపోలోడరస్‌తో.

* * *

ప్రాణాలు కడబట్టిన ఆరోమన్ వీరుని సమాధిమందిరానికి తీసుకువెళ్ళడమే అపోలోడరస్ తమ రాణికి చేసిన కడవటిసేవ. వారిరువురిని ఆ సమాధి మందిరంలో ఏకాంతంగా వదలి అపోలోడరస్ వెనుదిరిగాడు.

ఆంటోనికి ఊపిరి సలపడమే కష్టంగా ఉన్నది ఆమె కళ్ళలోకి చూస్తున్నాడు. సుఖశాంతులతో నేను నిదురించేందుకు, శాశ్వతంగా నిదురించేందుకై ఈ రాత్రికి నీవు వస్తావా? "ఆ ప్రేమికులిద్దరూ తిరిగి కలుసుకొన్నారా? నాకోసం ఎదురుగాఉండు."

"అదికూడా ఇంకెంతోకాలంలేదు" అన్నదామె.

"సైనికుడుగావీరమరణం పొందిస్తుందనుకొంటుండేవాడినిఎప్పుడూ."

"చిట్టచివరదశలో చనిపోయేది మానవులేకాని సైనికులుకాదు. స్త్రీలే కాని రాజులు కారు."

ఆయన కళ్ళలో వెలుగు ఇనుమడించింది. "మృత్యుముఖంలో కడసారిగా కావలించుకో నన్ను. నా శ్వాస నిలిచిపోయే క్షణాలలో కడపడి ముద్దు".

ఆయన ప్రాణాలు వదలిన క్షణంలో వారిరువురి పెదవులూ కలుసుకొనే ఉన్నాయి. "ఇంతటి నిస్తబ్ధత ఎన్నడూ లేదు".

చివరకు రోమన్ సైనికులు సమాధి మందిరం దగ్గరకు వచ్చారు. దళపతి కటాలస్ పై వారెంతగా తన్నినా, సీజరియన్‌ను రాజుగా చేస్తామని ఎంతగా వాగ్దానాలు చేసినా, క్లియోపాత్రాను మాత్రం వెలికి రప్పించలేక పోయారు సీజరియన్ పేరు వారెప్పుడు ప్రస్తావించారో అప్పుడే వారా బాలుని హత మార్చి ఉంటారని ఆమెకు తోచింది. ఆ బాలుడు, అంగరక్షకులు ఆక్టేవియన్ బలాలకు చిక్కి ఉండవచ్చు. సమాధి మందిరం తలుపులు వగిలి పోయాయి. వారు లోపలికి ప్రవేశించే సరికి ఆంటోనీ మృత దేహంపక్క చేకూర్చోనిఉన్నదామె

ఆక్టేవియన్ స్వయంగా ఆమె దగ్గరకు వచ్చాడు

"క్లియోపాత్రా,యుద్ధం ముగిసింది. విజేతగా వారు నీరాజ్యంపై హక్కు సంక్రమించింది. అయినా రోమ్‌సామ్రాజ్యంలో రాష్ట్రంగా ఈజిప్టును నీవే పరిపాలించడానికి అంగీకరిస్తాను అయితే ఒక షరతు నీవు నాతోటి ముందుగా రోమ్‌కు రావాలి".

"పూర్వం మాదిరిగానే ఈవర్యాయం కూడా వేలాదిప్రజలు బారులు దీర్చి మండుటెండలో నా రాకకోసం, అయితే నిన్ను కట్టివేసి నీ రథం గొలుసులతో ఈడ్చుకు వస్తూండగా చూడడానికి కనిపెట్టుకొనే ఉంటారనుకుంటాను" అన్నదామె

నిన్ను సురక్షితంగా ఇక్కడికి తిరిగి పంపుతానని రోమన్‌గా వేసుకున్నాడం చేస్తున్నాను పొంపే ఉంగరం ఆక్టేవియన్ చెతిచేలిన కనిపించడంతో సీజరియన్‌కు పట్టనదుర్గతి విషయంలో తన ఊహలు సరియైనవే అని ఆమె తెలుసుకొన్నది. అయినా ఆమె చిరునవ్వు చెదరలేదు. ఆక్టేవియన్ వెళ్ళిపోయే వరకు ఆమె అలాగే సుందరహాస వదనంతో ఉన్నది.

ఆమె పరిచారకులలో ముఖ్యుడు పండ్లబుట్టను ఆమెకు తెచ్చి ఇచ్చాడు.

"ఈ సుదీర్ఘ యాత్రకు తగిన దుస్తులు తెచ్చి ఇవ్వండి. ఎంత దూరం నుండి చూడ నా నేవేలని ఆయన గుర్తించేట్టుగా బంగారం దుస్తులు తీసుకురండి. బుట్టలో పండ్లు సక్రమంగా ఉన్నాయా" అన్నదామె

ఆమె బుట్ట తెరిచి చేయిలోపల పెట్టించి అందులోనే ఉన్న మిన్నాగు కాటువేస్తున్నదు కూడా ఆమె మందహాసం చెదరలేదు

ఆమె కళ్ళు మూతలుపడి పోతుండగా "అంటోనీ నేనుకూడా వస్తున్నా" అంటూ నెమ్మదిగా అన్నదామె.

(సమాప్తం)

(ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్ సౌజన్యంతో)

నగరంలో సినీమాలు

తెలుగు

రీగల్	—	లవకుశ
అంజలి	—	నర్తనశాల
జనత్	—	నర్తనశాల
అశోక్	—	గురువును మించిన శిష్యుడు
రాజేశ్వర్	—	గురువును మించిన శిష్యుడు
ప్రభాత్	—	మంచిచెడూ
మనోహర్	—	మంచిచెడూ
సాగర్	—	తోబుట్టువులు
ప్యారడైజ్	—	తోబుట్టువులు

హిందీ

రాయల్	—	కణ్‌కణ్‌మే భగవాన్
అరింకార్	—	కణ్‌కణ్‌మే భగవాన్
లిబర్టీ	—	ఘర్ బసాకెదేఖో
ప్రకాష్	—	ఘర్ బసాకెదేఖో
అజంతా	—	దిల్ తేరాదీవానా
దిల్ షాద్	—	మేరే మహబూబ్
మినర్వా	—	మేరే మహబూబ్
నవరంగ్	—	ప్యార్ కియాతో డర్నాక్యా
జమరుద్	—	దిల్ హీతోహై
ప్యాలెస్	—	ఉస్తాదోంకా ఉస్తాద్
కృష్ణా	—	ఏక్ థా అలీబాబా
నటరాజ్	—	ఏక్ థా అలీబాబా

ఇంగ్లీషు

ప్లాజా	—	గాన్ విత్ ది విండ్
డ్రీమ్‌ల్యాండ్	—	ది మేగ్నిఫిషెంట్ సెవెన్
టివోలి	—	పోవియన్నా
దీపక్	—	ది గన్స్‌ఆఫ్ నెవరోన్
ఎంబసీ	—	ది కోలోనస్ ఆఫ్ రోడెస్
లైట్‌హౌస్	—	ట్విలైట్‌ఫర్ ది గాడ్స్

టెలిగ్రాఫ్ సర్వీసును అభివృద్ధి పరచటానికి తపాలశాఖ కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 22 పి.టి.ఐ

దేశంలో టెలిగ్రాఫ్ సర్వీసును అభివృద్ధి పరచటానికి, తంతి, తపాలా శాఖ అనేక చర్యలను పరిశీలిస్తోందని, తంతి తపాలు, న్యాయశాఖల మంత్రి శ్రీ అశోక్‌సేన్ నేడు తెలియచేశారు.

కేంద్ర తంతి, తపాలాశాఖ సహాయమంత్రి రెండురోజులపాటు జరిపే సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రతి టెలిగ్రామ్‌కూడా గమ్యస్థానానికి 8 గంటల లోపుగానే చేరేటట్టు చూడాలనేది ఆశయమని ఆయన అన్నారు

టెలిగ్రాఫ్ కార్యాలయాలు పనిచేసే కాలాన్ని హెచ్చించడానికి చర్యలు తీసుకోవాలని కూడా తపాలాశాఖ ప్రతిపాదించిందని కూడా ఆయన తెలియచేశారు.

రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు పార్లమెంటు సభ్యులు, వినియోగదార్లు, వాణిజ్య మండలి ప్రతినిధులు అనేక మంత్రిత్వశాఖలకు సంబంధించిన అధికారులు యీ సమావేశానికి హాజరైనారు.

జైళ్ల ఏకీకృత నిబంధనలు

ముఖ్యమైన ప్రచురణతో అమలుకు రాగలవని మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 23 పి.టి.ఐ

జైళ్ళ ఏకీకృత నిబంధనల ప్రచురణ పూర్తిగానే రాష్ట్రమంతటా అమలు పరచడం జరుగుతుందని న్యాయ సమాచారశాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబుచెబుతూ ప్రకటించారు

ఒక్క ఆవారానికి సంబంధించిన భాగం తప్ప నిబంధనావళిలోని అన్ని భాగాలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదని ఆయన తెలిపారు.

నిబంధనల ఏకీకరణసందర్భంలో ఖైదీలకు అధిక ప్రయోజన కరమైన నిబంధనలను నూతన నిబంధనావళిలో పొందుపరచే యత్నం జరిందని మంత్రి అన్నారు.

ఏకీకృత నిబంధనల ముద్రణ జరిగే లోపల కొన్ని నూతన నిబంధనలను ప్రభుత్వం అమలు పరచినదని కూడా మంత్రి తెలిపారు.

మీ అభిమానానికి పి. పరోజాదేవి ఈ తెలుగు చిత్రంలో నటించినంత అద్భుతంగా మరెందులోనూ నటించలేదు. తప్పక చూడండి.

శ్రీ పద్మాలయా వారి

మూఢ నమ్మకాలు

దర్శకత్వం : వి. శ్రీనివాస్

జంటనగరాలలో మీ అభిమాన థియేటర్లలో త్వరలోవిడుదల!

— ఎస్. ఎస్. వి. పి. రిలీజ్ —

50వ సంయుక్త రోజు!

విజల్ ప్రొడక్షన్స్ వారి

గురువునుమించిన శిష్యుడు

తా॥ కృష్ణకుమారి, శాంతారావు, రాజనాల, రాజశ్రీ

అశోక్ — హైదరాబాద్ | రాజేశ్వర్ — సికిందరాబాద్ | లక్ష్మి — వరంగల్

రోజు 3 ఆటలు ; 2-30, 6-00, 9-30

—పూర్ణా రిలీజ్—

సికిందరాబాద్ జంఖానా '63

నేడు ఆఖరి రోజు : మొదటి సందె 2-15కు

5 కప్ ఇవెంట్స్

ది ప్లాంటర్స్ కప్

ది ఛాంపియన్ కప్

సాకమ్మా మెమోరియల్ కప్

కూర్గ్, మైసూర్ కప్

టర్ఫ్ ఎకౌంటెంట్స్ కప్స్

(7 ఇవెంట్ల కార్డు)

నేడే చూడండి! నేడే చూడండి!!

సాధనా వారి

తోబుట్టువులు

దర్శకత్వం: సి. వి. రంగనాథదాస్ | సంగీతం: పి. మోహన్‌దాస్

తా॥ సావిత్రి, జమున, అక్కినేని, శారద, శాంతారావు, ఎస్. వి. రంగారావు, చలం,

సాగర్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికిందరాబాద్

నేడు 4 ఆటలు: 11-00, 2-15, 6-00, 9-30

శ్రీనివాస్ పిక్చర్‌ప్యాలెస్-వరంగల్ పిక్చర్‌ప్యాలెస్-నిజామాబాద్ సుందర్-ఖమ్మం

నేడే చూడండి! నేడే చూడండి!!

భావగర్భితమైన ఇతివృత్తంతో, అత్యంత వినోదానిచ్చే మనోజ్వల సాంఘిక చిత్రం—

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి

మంచీ-చెడూ

నటీనటులు : ఎస్.టి. రామారావు, బి. సరోజాదేవి, నాగభూషణం, టి. ఆర్. రాజకుమారి. పద్మనాభం. పుష్పవల్లి, రమణమూర్తి, ఛాయాదేవి.

దర్శకత్వం : రామన్న | సంగీతం : విశ్వనాథం-రామమూర్తి

ప్రభాత్ - హైదరాబాద్ మనోహర్ - సికిందరాబాద్

నేడు. 4 ఆటలు : 12-00 3-00. 6-15 9-30

మూర్కుంటేయ-వరంగల్ మోహన్ - నిజామాబాద్ — విజయ రిలీజ్ —

నేడే చూడండి!

తమల్ - హైదరాబాద్

సెలెక్ట్ - లోలారం

రోజు 3 ఆటలు : 2-30. 6-00, 9-30

35 వ..... వారం!

రీగల్ లో

9-00 12-00 3-45

లవకుశ

(సంపూర్ణ సినిమాస్కోప్ చిత్రం)

3వ వారం : రాజేశ్వర్ - కొత్తగూడెం

4వ వారం : భారత్ - కరీంనగర్

5వ వారం : శ్రీకృష్ణ - మార్కాపురం

6వ వారం : విటీటాకీస్ రాయచూర్

త్రిమూర్తి రిలీజ్

అంజలి = సికిందరాబాద్

జగంతి = హైదరాబాద్

రోజు 3 ఆటలు :

2-30, 6-15, 9-30